ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY



శుక్రవారం, 20 నవంబర్ 2026 | Friday 20 November 2026 | హైదరాబాద్ | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి: 28 సంచిక: 209 | Vol.No 28 Issue No .209 | Hyderabad | www.visionandhra.in



సిద్దిపేట గడ్డపై
రేవంత్ రెడ్డి సునామీ

- కేసీఆర్ కుటుంబానికి ఇక భవిష్యత్ లేదు!
- మదన్ మోహన్ చరిత్రను మళ్లీ నిలబెట్టిన సీఎం
- సిద్దిపేట మెడికల్ కాలేజీకి ఆ మహనీయుడి పేరే శాశ్వతం
- సిద్దిపేట గెలిస్తే మంత్రి పదవి పక్కా
- మామ-అల్లుళ్ల వేల కోట్ల దోపిడీపై అసెంబ్లీ సాక్షిగా సవాల్
- 2029లో మళ్లీ ఇందిరమ్మ రాజ్యం
- 2034 వరకు కాంగ్రెస్ పాలనే
- రూ.544.11 కోట్ల అభివృద్ధితో సిద్దిపేటకు కొత్త వెలుగు!





తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,
నవంబర్ 19, విజన్ ఆంధ్ర:
సిద్దిపేట గడ్డ దద్దరిల్లింది. వేలాది మంది ప్రజలు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, రైతులు, విద్యార్థుల కేరింతల మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట బహిరంగ సభలో చేసిన ప్రసంగం రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీసింది. దాదాపు గంటకు పైగా సాగిన ఆయన ప్రసంగంలో తెలంగాణ ఉద్యమ చరిత్ర, సిద్దిపేట గత వైభవం, కేసీఆర్ కుటుంబంపై తీవ్ర విమర్శలు, ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సుదీర్ఘ వివరణ అన్నీ ఉన్నాయి. సభకు వచ్చిన ప్రజలు ఆయన మాట్లాడిన ప్రతి మాటకు చప్పట్లు కొడుతూ, నినాదాలతో హోరెత్తించారు. సిద్దిపేటలో ఇంత పెద్ద సభ ఇటీవలి కాలంలో జరగలేదని స్థానికులు చెబుతున్నారు. 08

సిద్దిపేట గత వైభవం
- మదన్ మోహన్‌ను ఎందుకు మరచిపోయాం?

జీతాలు లేని బోధన
ఎన్నాళ్లు?

గురువులే ఆకలితో ఉంటే చదువు ఎలా?
5 నెలలుగా ఒక్క రూపాయి జీతం లేదు

- 1,032 ప్రీ ప్రైమరీ బడుల్లో 2,064 మంది ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల ఆకలి కేకలు
- 55 వేల మంది చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకం
- ప్రభుత్వ నిర్లక్ష్యంపై రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహం!





తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 18,విజన్ ఆంధ్ర :
ప్రభుత్వ బడి అంటేనే పేదవాడి బడి. ఆ బడిలో చదువుకునే చిన్నారులకు అక్షరాలు నేర్పే గురువు దేవుడితో సమానం. కానీ తెలంగాణలో ఇప్పుడు ఆ గురువులే ఆకలితో అలమటిస్తున్నారు. పొద్దున లేచి బడికి వెళ్లి, 40 మంది చిన్నారులకు పాఠాలు చెప్పి, వారి ఆలనా పాలనా చూసుకుని, సాయంత్రం ఇంటికి వచ్చేసరికి చేతిలో చిల్లిగవ్వ లేదు. ఇంట్లో పాయ్యి వెలగడం లేదు. పిల్లలకు పాలు కొనడానికి కూడా డబ్బులు లేవు. ఇది ఏదో కథ కాదు, రాష్ట్రంలోని 1,032 ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో పనిచేస్తున్న 2,064 మంది ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల నిజ జీవిత కథ. 07

సాగు బాగుంటేనే
సుభిక్షమైన తెలంగాణ!

- ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే మా ప్రభుత్వ ధ్యేయం
- ప్రాజెక్టులు పూర్తి చేసి రైతు కళ్లలో ఆనందం చూస్తాం: సీఎం రేవంత్ రెడ్డి
- ఇందిరా గాంధీ కృషి రత్న పురస్కారాల ప్రదానం

07





- వ్యవసాయాభివృద్ధిపై పుస్తకావిష్కరణతో సీఎం నివాసంలో సందడి!

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 19, విజన్ ఆంధ్ర :
సాగు బాగుంటేనే రైతు బాగుంటాడు. రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది. గ్రామం

రేవంత్ రెడ్డి రూ.10 లక్షల కోట్ల భూములు
దోచుకున్నాడు
- కోమటిరెడ్డి బాంబు!

హైదరాబాద్ చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములను లిటిగేషన్ నుంచి తొలగించి, ప్రైవేట్ వ్యక్తుల సహకారంతో బ్రదర్స్ దోపిడీ చేస్తున్నారని సంచలన ఆరోపణ

- చీకటి భూ వ్యవహారాల వల్ల కాంగ్రెస్‌కు అంతులేని నష్టం
- పార్టీలోనే కలకలం!



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,
నవంబర్ 19, విజన్ ఆంధ్ర :
తెలంగాణ రాజకీయాల్లో మరోసారి పెద్ద బాంబు పేలింది. సీఎం రేవంత్ రెడ్డిపై సొంత పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ పరిధిలో ఉన్న రూ.10 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూముల వ్యవహారంలో ఆయన చేసిన ఆరోపణలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. 07

నా పేరు వాడితే
మైలేజ్..

అందుకే కొందరు నాపై విమర్శలు చేస్తున్నారు: సజ్జనార్

తెలంగాణ అగ్నిమాపక శాఖ, ఎస్‌పీఎఫ్ డీజీగా బాధ్యతలు చేపట్టిన వీసీ సజ్జనార్

హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలోని ప్రధాన కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ


ఆధారాలు లేకుండా మాట్లాడేవారు చట్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిక

హైదరాబాద్ నవంబర్ 19, :
సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ గురువారం తెలంగాణ అగ్నిమాపక, విపత్తు స్పందన, అత్యవసర సేవల విభాగం డైరెక్టర్ జనరల్ (డీజీ)గా 02

అభివృద్ధి విషయంలో
రాజకీయాలకు తావు లేదు..!

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల తెలంగాణే లక్ష్యం - సీఎం రేవంత్ రెడ్డి

- మంచి రహదారులు లేని దేశం అభివృద్ధి చెందదు
- ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ 85వ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రసంగం
- తెలంగాణ రైజింగ్ విజన్‌తో దూసుకుపోతున్న తెలంగాణ - గడ్కరీకి కీలక విజ్ఞప్తి!





తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,
నవంబర్ 19, విజన్ ఆంధ్ర:
2047 మన దేశానికి ఎంతో ప్రాధాన్యం ఉన్న సంవత్సరం. మనం స్వాతంత్ర్యం సాధించి నాటికి వందేళ్లు అవుతుంది. జాతీయ ప్రయోజనాలు, దేశ భద్రత, మౌలిక సదుపాయాలు, ప్రజా సంక్షేమం విషయంలో రాజకీయాలకు తావులేదు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు, మిగిలిన సమయంలో దేశాభివృద్ధిపైనే దృష్టి సారిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో గురువారం ప్రారంభమైన ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (ఐఆర్‌సీ) 85వ వార్షిక సదస్సుకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఇంజనీర్లు, 02

కిలో చెత్తకు రూ.3 ఫీజు..!

ఫంక్షన్ చేసుకుంటే ఇక అనుమతి తప్పనిసరి!

సైబరాబాద్ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం సంచలన నిర్ణయం

100 మంది దాటితేనే అనుమతి, భారీ వేడుకలకు పొల్యూషన్ బోర్డు అనుమతి తప్పనిసరి

తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపాలిటీకి అప్పగించాల్సిందే

హైదరాబాద్‌లోని మరో రెండు కార్పొరేషన్లలోనూ అమలుకు ప్రణాళిక!

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 19, విజన్ ఆంధ్ర,



ఇకపై హైదరాబాద్‌లో ఫంక్షన్ చేసుకోవాలంటే ముందు అనుమతి, తర్వాత వేడుక, చివరగా చెత్తకు ఫీజు. ఇదే కొత్త నియమం. సైబరాబాద్ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రూల్స్ ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. పెళ్లి చేసుకున్నా, బర్త్ డే చేసుకున్నా, దావత్ పెట్టినా, కార్పొరేట్ పార్టీ చేసినా ఇక అనుమతులు తప్పనిసరి. అంతేకాదు, వేడుకలో వచ్చే చెత్తకు కిలోకు రూ.3 చొప్పున ఫీజు చెల్లించాల్సిందే. 02



కేసీఆర్ మంచిగా పని చేశారు..!

రేవంత్ ప్రభుత్వంపై రాజాసింగ్ సంచలన ఫైర్!

- రాజగోపాల్ రెడ్డికి మద్దతుగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్ట్రాంగ్ కౌంటర్...
- తెలంగాణలో గుండాల, అవినీతి రాజ్యం నడుస్తుందన్నది నిజమే...
- కేసీఆర్ హయాంలో పార్టీలకతీతంగా నిధులు....
- రేవంత్ మాత్రం తన వాళ్లకే నిధులిస్తున్నారని తీవ్ర ఆరోపణలు!

02

రేవంత్‌పై నోరు జారిన రాజగోపాల్ రెడ్డి

- ఢిల్లీకి చేరిన పీసీసీ ఫిర్యాదు - కాంగ్రెస్‌లో పెద్ద యుద్ధమే!

- మునుగోడు ఎమ్మెల్యే వ్యాఖ్యలపై అధిష్ఠానం సీరియస్
- వీడియోలతో సహా పూర్తి రిపోర్ట్ పంపిన మహేష్ కుమార్ గౌడ్
- క్రమశిక్షణ ముందు ఎవరైనా ఒక్కటే
- అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యలపైనా ఆరా
- వేటు పడుతుందా?



హెచ్చరికతో సరిపెడతారా?

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,
నవంబర్ 19,విజన్ ఆంధ్ర :
తెలంగాణ కాంగ్రెస్‌లో ఇప్పుడు అందరి నోటా ఒకటే మాట. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం. ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఢిల్లీ వరకు వెళ్లాయి. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్వయంగా అధిష్ఠానానికి ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌లో అత్యంత హాట్ టాపిక్‌గా మారింది. 02

టాక్స్ తగ్గించాం.. మరి జీతాలు పెంచారా?

భారత పారిశ్రామికవేత్తలకు ప్రధాని మోదీ సూటి ప్రశ్న!

ఫిక్కీ సదస్సులో పారిశ్రామిక దిగ్గజాలను ప్రశ్నించిన ప్రధాని మోదీ

సంస్కరణల ద్వారా ఎన్ని ఉద్యోగాలు సృష్టించారో చూపాలని సూచన

02

హరీశ్ రావు అవినీతిపై చర్యలేవి?

సీఎంఓకు పంపిన లేఖలు 'ఎక్స్'లో పంచుకున్న కవిత

సిద్దిపేటలో సీఎం పర్యటన వేళ కల్వకుంట్ల కవిత ట్వీట్

హరీశ్ అవినీతిపై ఆధారాలు ఉన్నాయి చర్యలు ఎప్పుడు తీసుకుంటారని కవిత ప్రశ్న

హరీశ్ రావును టార్గెట్ చేసిన తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత



హైదరాబాద్ నవంబర్ 19, : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటన వేళ, తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుపై సంచలన ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో హరీశ్ రావు భారీగా అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారంటూ ముఖ్యమంత్రి కార్యాలయానికి (సీఎంఓ) తాను అందజేసిన ఫిర్యాదు పత్రాలను ఈరోజు ఆమె సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. 02

మూడు ప్రాంతాల ప్రణాళికలే రాష్ట్రాభివృద్ధికి బ్లూప్రింట్

- విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లపై సీఎం చంద్రబాబు సమీక్ష
- సైబరాబాద్ తరహాలో విశాఖ బే-టెక్ సిటీ అభివృద్ధి
- గ్లోబల్ సెమీకండక్టర్ డిజైన్ క్యాపిటల్‌గా తిరుపతి
- క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా అమరావతి రాజధాని
- సూర్యలంక, గండికోట ప్రాంతాలకు టూరిజం మాస్టర్ ప్లాన్



అమరావతి, నవంబర్ 19: ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం రూపొందించిన విశాఖపట్నం, అమరావతి, తిరుపతి ఆర్థిక ప్రాంతాల (ఎకనామిక్ రీజియన్స్) ప్రణాళికలే రాష్ట్రాభివృద్ధికి అసలైన బ్లూప్రింట్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. క్యాంప్ 02

టాక్స్ తగ్గించాం.. మరి జీతాలు పెంచారా?

ఉద్యోగుల వేతనాలను ఎంత పెంచారో పరిశ్రమలు నిరూపించుకోవాలని వెల్లడి

దేశీయ వినియోగదారులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యత ఇవ్వాలని ఆదేశం

ఫార్మా ఏపీఐలు, స్టీల్ దిగుమతులపై ఆధారపడటం తగ్గించాలని పిలుపు

కార్పొరేట్ పన్నుల తగ్గింపు, పలు ఆర్థిక సంస్కరణలతో ప్రభుత్వం ఇచ్చిన రాయితీలతో పరిశ్రమలు ఎంతమందికి కొత్తగా ఉపాధి కల్పించాయి? ఉద్యోగుల వేతనాలను ఎంతమేర పెంచాయి? అంటూ భారత పారిశ్రామిక రంగాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సూటిగా ప్రశ్నించారు. న్యూఢిల్లీలో గురువారం జరిగిన ఫిక్కీ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యాపారాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పన్నుల తగ్గింపు, నిబంధనల సరళీకరణ, అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల వంటి ఎన్నో చర్యలు తీసుకుందని ప్రధాని గుర్తుచేశారు. ఆ ఫలాలను ఉద్యోగాల సృష్టి, మెరుగైన వేతనాల రూపంలో ప్రజలకు అందించాల్సిన బాధ్యత పరిశ్రమలపైనే ఉందని స్పష్టం చేశారు. దేశ సర్వతోముఖాభివృద్ధి కేవలం ప్రభుత్వంతోనే సాధ్యం కాదని, పారిశ్రామికవేత్తలు సైతం ఈ ప్రగతి ప్రయాణంలో సమాన భాగస్వాములు కావాలని మోదీ పిలుపునిచ్చారు. భారత్ కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ప్రయోజనాలను అందిపుచ్చుకోవడానికి సంస్థలే సొంతంగా నిర్దిష్ట వ్యూహాలను రూపొందించుకోవాలని సూచించారు. ప్రతిదానికీ ప్రభుత్వంపైనే ఆధారపడవద్దని హితవు పలికారు. విదేశాలకు ఎగుమతి చేసే ఉత్పత్తులకే అత్యున్నత నాణ్యతను కేటాయిస్తూ 'ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ' పేరిట ప్రచారం చేయడంపై మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విదేశీ వినియోగదారులకు అందించే నాణ్యమైన వస్తువులనే భారతీయ పౌరులు కూడా పొందే హక్కు కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. దేశీయ మార్కెట్‌ను తేలిగ్గా తీసుకోవద్దని హితవు పలికారు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి దేశీయ తయారీ రంగాన్ని బలోపేతం చేయాలని ప్రధాని కోరారు. ప్రపంచానికే ఫార్మసీ హబ్ గా పేరుగాంచిన భారత్.. కీలకమైన యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రీడియంట్స్ (ఏపీఐ), ముడి పదార్థాల కోసం ఇతర దేశాలపై బిలియన్ల డాలర్లు వెచ్చించాల్సి రావడంపై ఆందోళన వ్యక్తం చేశారు. సమృద్ధిగా ముడి వనరులు ఉన్నప్పటికీ అల్యూమినియం, స్టీల్ రంగాల్లో ప్రత్యేక ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడం తగదన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల్లో అగ్రగామిగా ఉన్నప్పటికీ అంతర్జాతీయ మార్కెట్లో భారత ఎగుమతుల వాటా కేవలం 2 నుంచి 2.5 శాతానికే పరిమితం కావడంపై దృష్టి సారించాలని, గ్లోబల్ డిమాండ్‌కు అనుగుణంగా ఫుడ్ ప్రాసెసింగ్, విలువ ఆధారిత రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వర్గాలకు సూచించారు.

హరీశ్ రావు అవినీతిపై చర్యలేవి?

"అవినీతికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయి. మరి చర్యలు ఎప్పుడు తీసుకుంటారు సీఎం గారూ?" అంటూ కవిత నేరుగా రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఈ నెల 14న సీఎంఓకు సమర్పించిన ఈ లేఖలను అధికారులు నవంబర్ 18న స్వీకరించారు. కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ నిర్మాణం, డిజైన్ మార్పులు, పంప్ హౌస్ పనుల్లో తీవ్ర నాణ్యతా లోపాలు జరిగాయని ఆమె ఆరోపించారు. "సిద్ధిపేట జిల్లాలోని కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ నిర్మాణంలో జరిగిన అవినీతి, డిజైన్ మార్పు, నాణ్యతా లోపాలు జరిగినట్లుగా మా దృష్టికి వచ్చిన అంశాలపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుంచి కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ వరకు నీటిని తరలించే కాలువ డిజైన్‌లో మార్పులు, పంప్ హౌస్ నిర్మాణంలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చేపట్టిన విచారణకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నాం" అని కవిత తన ఫిర్యాదులో స్పష్టం చేశారు.

రేవంత్‌పై నోరు జారిన రాజగోపాల్ రెడ్డి

అసలు ఏం జరిగింది?

గత కొంతకాలంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు పార్టీలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన చేసిన వ్యాఖ్యలు పార్టీ శ్రేణుల్లో కలకలం రేపాయి. ఒక ఎమ్మెల్యే, సీనియర్ నాయకుడు బహిరంగంగా సొంత పార్టీ ముఖ్యమంత్రిపైనే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం పార్టీకి నష్టం చేస్తుందని పీసీసీ నాయకత్వం భావించింది.

ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ అధిష్ఠానం స్వయంగా రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై రిపోర్ట్ అడిగింది. అధిష్ఠానం అడిగిన వెంటనే పీసీసీ అప్రమత్తమైంది. రాజగోపాల్ రెడ్డి మాట్లాడిన అన్ని వీడియోలను సేకరించి, ఆయన ఏ సందర్భంలో, ఎక్కడ, ఏ విధంగా మాట్లాడారు అనే పూర్తి వివరాలతో కూడిన నివేదికను ఢిల్లీకి పంపింది.

పీసీసీ రిపోర్ట్‌లో ఏముంది?

పీసీసీ పంపిన రిపోర్ట్‌లో కేవలం వ్యాఖ్యలు మాత్రమే కాదు, ఆ వ్యాఖ్యల వెనుక ఉన్న సందర్భం, ఆ వ్యాఖ్యల వల్ల పార్టీకి జరుగుతున్న నష్టం, కార్యకర్తల్లో వస్తున్న గందరగోళం వంటి అంశాలన్నీ ఉన్నట్లు సమాచారం. వీడియో సాక్ష్యాలతో సహా పంపడం వల్ల అధిష్ఠానం స్వయంగా ఆ వ్యాఖ్యలను చూసి అంచనా వేసే అవకాశం ఉంటుంది. ఒక విధంగా చెప్పాలంటే, ఈ రిపోర్ట్ అధిష్ఠానం ముందు రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని పూర్తి స్థాయిలో ఉంచింది. ఇక నిర్ణయం అధిష్ఠానానిదే.

మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ వార్నింగ్!

ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చాలా స్పష్టంగా, గట్టిగా మాట్లాడారు. "రాజగోపాల్ రెడ్డి విషయం పరిశీలిస్తున్నాము. క్రమశిక్షణ ముందు అందరూ సమానమే. రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి మాట్లాడిన అన్ని మాటలను పరిశీలిస్తాము" అని ఆయన చెప్పారు. ఆయన మాటల్లో ఒక స్పష్టమైన సంకేతం ఉంది. పార్టీలో ఎవరైనా సరే – ఎమ్మెల్యే అయినా, ఎంపీ అయినా, సీనియర్ నాయకుడైనా క్రమశిక్షణ తప్పితే చర్య తప్పదు. వ్యక్తిగత అభిప్రాయాలు ఉంటే పార్టీ వేదికపై చెప్పాలి తప్ప, బహిరంగంగా పార్టీని, నాయకత్వాన్ని విమర్శించకూడదు అనేది పీసీసీ చెబుతున్న మాట. అంతేకాదు, ఈ పరిశీలన కేవలం రాజగోపాల్ రెడ్డికే పరిమితం కాదని, అనిరుధ్ రెడ్డి మాట్లాడిన మాటలను కూడా పరిశీలిస్తామని చెప్పడం ద్వారా పార్టీలో క్రమశిక్షణ విషయంలో ఎవరినీ వదిలేది లేదనే సంకేతాన్ని మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చారు.

ఇక అధిష్ఠానం ఏం చేస్తుంది?

పీసీసీ నుంచి రిపోర్ట్ అందిన తర్వాత ఇప్పుడు అందరి చూపు ఢిల్లీ వైపే ఉంది. అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకుంటుంది అనేదానిపై తెలంగాణ కాంగ్రెస్‌లో ఉత్కంఠ నెలకొంది. రాజగోపాల్ రెడ్డిని పిలిచి వివరణ అడుగుతారా? హెచ్చరికతో వదిలేస్తారా? లేక క్రమశిక్షణ చర్యలకు దిగుతారా? అనే ప్రశ్నలకు ఇంకా సమాధానం రాలేదు. అధిష్ఠానం సాధారణంగా ఇలాంటి వ్యవహారాల్లో ముందు నాయకుడి వివరణ తీసుకుని, ఆ తర్వాతే నిర్ణయం తీసుకుంటుంది. ఈ సారి కూడా అదే జరగవచ్చని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

పార్టీలో రెండు వర్గాల చర్చ!

ఈ వ్యవహారంపై పార్టీలో రెండు రకాల చర్చ జరుగుతోంది. ఒక వర్గం – నాయకులు బహిరంగంగా మాట్లాడటం వల్ల పార్టీకి నష్టం జరుగుతోంది, క్రమశిక్షణ చర్యలు తప్పనిసరి అని అంటుంటే, మరో వర్గం – అంతర్గత విషయాలను పార్టీలోనే చర్చించి పరిష్కరించుకోవాలని అంటోంది. ఏది ఏమైనా, ఈ ఫిర్యాదు తర్వాత తెలంగాణ కాంగ్రెస్‌లో నాయకులు బహిరంగ వ్యాఖ్యలు చేసే విషయంలో మరింత జాగ్రత్తగా ఉంటారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

తదుపరి పరిణామాలపై ఉత్కంఠ!

రాజగోపాల్ రెడ్డి ఈ ఫిర్యాదుపై ఎలా స్పందిస్తారు? అధిష్ఠానం పిలిస్తే వెళ్లి వివరణ ఇస్తారా? లేక తన వైఖరిని కొనసాగిస్తారా? అనేది చూడాలి. ఈ వ్యవహారం తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో మరో మలుపు తిరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

నా పేరు వాడితే మైలేజ్..

బాధ్యతలు స్వీకరించారు. దీనితో పాటు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) డీజీగా కూడా ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలోని శాఖ ప్రధాన కార్యాలయంలో ఆయన లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సజ్జనార్, తనపై వస్తున్న ఆరోపణలపై ఘాటుగా స్పందించారు. కొంత మంది తమ ఉనికి కోసమే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. తన పేరు వాడితే మైలేజ్ వస్తుందనే ఉద్దేశంతోనే కొందరు చూస్తున్నారని, ఎలాంటి ఆధారాలు లేకుండా తనపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అలాంటి వారు కచ్చితంగా చట్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. వీటన్నింటికీ సమయమే సమాధానం చెబుతుందని, దీనికోసం తాను రోడ్డెక్కి మాట్లాడాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు. తన కెరీర్ గురించి ప్రస్తావిస్తూ... 26 ఏళ్ల సర్వీసులో తనకు ఇప్పటికే 20 సార్లు బదిలీలు అయ్యాయని సజ్జనార్ గుర్తుచేశారు. ప్రభుత్వం ఏ పోస్టింగ్ ఇచ్చినా తన వంతుగా బాధ్యతాయుతంగా, అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన శాఖాపరమైన అంశాలపై సమీక్షించారు. అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర సహాయక చర్యలు, భద్రతా నిబంధనల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

మూడు ప్రాంతాల ప్రణాళికలే రాష్ట్రాభివృద్ధికి బ్లూప్రింట్

కార్యాలయంలో ఈ మూడు ఆర్థిక ప్రాంతాల అభివృద్ధి బ్లూప్రింట్లపై సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు గుర్తించిన పెట్టుబడులను క్షేత్రస్థాయిలో వాస్తవరూపంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కేవలం పరిశ్రమల రాక, పెట్టుబడుల ఆకర్షణ మాత్రమే అభివృద్ధి కాదని, వాటి ద్వారా ప్రజల ఆదాయాలు పెరిగి జీవన ప్రమాణాలు మెరుగుపడటమే అసలైన పురోగతి అని ఆయన పేర్కొన్నారు. తలసరి ఆదాయాన్ని పెంచేలా అధికార యంత్రాంగం పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.

సైబరాబాద్ తరహాలో విశాఖ బే-టెక్ సిటీ

విశాఖ ఎకనమిక్ రీజియన్ పరిధిలో యాంకర్ ప్రాజెక్టుగా చేపడుతున్న ప్రాంతానికి 'విశాఖ బే-టెక్ సిటీ'గా నామకరణం చేశారు. గతంలో హైదరాబాద్‌లో సైబరాబాద్‌ను నిర్మించిన విధంగానే, విశాఖకు అనుబంధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో బే-టెక్ సిటీని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నగర మేయర్‌కు వీఈఆర్ స్టీరింగ్ కమిటీలో ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. ఈ రీజియన్‌లో 167 ప్రాజెక్టులకు గానూ ఇప్పటికే 64 ప్రాజెక్టులు అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు. విజయనగరం, అనకాపల్లి వైపు వేగంగా విస్తరిస్తున్న దృష్ట్యా ముందస్తుగానే ల్యాండ్ బ్యాంక్ సిద్ధం చేయాలని చెప్పారు. భూ లభ్యత తక్కువగా ఉన్న ఉమ్మడి గోదావరి, కృష్ణా జిల్లాల్లో పారిశ్రామిక అవసరాల కోసం ఏపీఐఐసీ సమన్వయంతో ప్రత్యేక ల్యాండ్ పాలసీ తీసుకురావాలని ఆదేశించారు. ఏడాదిలోగా విశాఖలో కన్వెన్షన్ సెంటర్ పూర్తి చేసి, తదుపరి సీఐఐ భాగస్వామ్య సదస్సును అక్కడే నిర్వహించాలని నిర్దేశించారు.

సెమీకండక్టర్ల డిజైన్ క్యాపిటల్‌గా తిరుపతి

తిరుపతి ఆర్థిక ప్రాంతాన్ని గ్లోబల్ సెమీకండక్టర్ డిజైన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎలక్ట్రానిక్స్, స్పేస్, రోబోటిక్స్, డ్రోన్ల రంగాలకు అవసరమైన ఆర్ అండ్ డీ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. కొప్పర్తి, తిరుపతి, లేపాక్షి క్లస్టర్లను బలోపేతం చేయడంతో పాటు ఈ రీజియన్‌లోని 16 పట్టణాలను పారిశ్రామిక నగరాలుగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. తిరుపతి ప్రాంతానికి ఇప్పటికే రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, అందులో రూ.5.70 లక్షల కోట్లు కేవలం గ్రీన్ ఎనర్జీ రంగంలోనే నమోదయ్యాయని వివరించారు. రేర్ ఎర్త్ మినరల్స్ వినియోగానికి సంబంధించి ప్రత్యేక మాగ్నెటిక్ క్లస్టర్, మూడేళ్ల లక్ష్యంతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

క్వాంటం హబ్‌గా అమరావతి

అమరావతి ప్రాంతంలో ఆక్వా, కోకో, పామాయిల్ రంగాలు ప్రధాన ఆర్థిక చోదక శక్తులుగా ఉన్నాయని, ప్రస్తుతం రూ.4.65 లక్షల కోట్ల విలువైన 48 ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. అమరావతిని భవిష్యత్ 'క్వాంటం కారిడార్'గా, క్వాంటం వ్యాలీ, క్వాంటం మాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. మచిలీపట్నం, రామాయపట్నం పోర్టుల అనుసంధానంతో పాటు అమరావతి ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్ల నిర్మాణం ఈ ప్రాంత పురోగతికి కీలకంగా మారుతాయని పేర్కొన్నారు.

ఎంఎస్ఎంఈల అనుసంధానం – నాలెడ్జ్ పార్టనర్లు

భారీ పరిశ్రమలకు అవసరమైన విడిభాగాలు, సేవలు అందించేలా ఎంఎస్ఎంఈలను పెద్ద పరిశ్రమలతో అనుసంధానించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతి పారిశ్రామిక క్లస్టర్ వద్ద విద్య, వైద్యం, నివాస సదుపాయాలతో కూడిన పూర్తి ఎకోసిస్టమ్‌ను నిర్మించాలని సూచించారు. పరిశ్రమల వ్యర్థాల నుంచి విలువైన పదార్థాలను రీసైక్లింగ్ చేసే నూతన సాంకేతికతలపై దృష్టి పెట్టాలన్నారు. మూడు ఆర్థిక ప్రాంతాలకు ఐఐటీ తిరుపతి, బిట్స్ పిలానీ వంటి ప్రముఖ విద్యాసంస్థలను నాలెడ్జ్ పార్టనర్లుగా నియమించుకోవాలని, పాన్-ఐఐటీ నిపుణుల సేవలను అందిపుచ్చుకోవాలని చెప్పారు.

పర్యాటకానికి మాస్టర్ ప్లాన్

రాష్ట్రంలో పర్యాటకాన్ని లాభదాయక ఆర్థిక వనరుగా మార్చాలని సీఎం పిలుపునిచ్చారు. అరకు, లంబసింగి ప్రాంతాలకు రహదారులు, మౌలిక వసతులు మెరుగుపరచాలని, సీఐఐ సదస్సు ప్రతినిధులను అక్కడికి తీసుకెళ్లేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సూర్యలంక, గండికోట పర్యాటక ప్రాంతాలకు సమగ్ర మాస్టర్ ప్లాన్లు రూపొందించాలని, సూర్యలంకను వెంటనే నోటిఫై చేయాలని ఆదేశించారు. ఓడరేవు, చినగంజాం, నిజాంపట్నం, దిండి తీర ప్రాంతాలను పర్యావరణహిత బీచ్ రిసార్టులుగా తీర్చిదిద్దాలన్నారు. అమరావతి-నాగార్జునకొండలను అనుసంధానిస్తూ బౌద్ధ సర్క్యూట్, శ్రీశైలం తదితర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలని నిర్దేశించారు. కేంద్ర ప్రభుత్వ సిటీ ఎకనమిక్ రీజియన్ స్కీం కింద ప్రతిపాదించిన రూ.9,180 కోట్ల విలువైన 60 ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక డ్యాష్‌బోర్డులు ఏర్పాటు చేయాలని, అభివృద్ధి ప్రణాళికల్లో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలను భాగస్వాములను చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో విశాఖ, తిరుపతి, అమరావతి ఎకనమిక్ రీజియన్ల సీఈఓలు యువరాజ్, ముఖేష్ కుమార్ మీనా, సురేష్ కుమార్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కిలో చెత్తకు రూ.3 ఫీజు..!

100 మంది దాటితే అనుమతి తప్పనిసరి!

సైబరాబాద్ పరిధిలో 100 కంటే ఎక్కువ మంది దావత్ చేసుకుంటే అనుమతులు తప్పనిసరి అని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇంట్లో చిన్నగా 20 మంది, 30 మందితో చేసుకునే ఫంక్షన్‌కు ఇబ్బంది లేదు. కానీ ఫంక్షన్ హాల్‌లో, కన్వెన్షన్‌లో, ఓపెన్ ప్లాట్‌లో, ఫామ్ హౌస్‌లో, హోటల్‌లో 100 మందికి పైగా హాజరయ్యే ఏ కార్యక్రమానికైనా ముందుగా మున్సిపాలిటీ లేదా కార్పొరేషన్ అనుమతి తీసుకోవాల్సిందే.

ఈవెంట్ మేనేజ్‌మెంట్, కన్వెన్షన్, ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులు ఈ విషయంలో పూర్తి సమాచారం ఇవ్వాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఎవరు ఫంక్షన్ చేసుకుంటున్నారు, ఎంత మంది వస్తారు, ఎన్ని గంటలు జరుగుతుంది, ఏం వంటకాలు వండుతారు, డీజే ఉంటుందా, పార్కింగ్ ఏర్పాటు ఏమిటి, చెత్త ఎంత వస్తుంది – అన్ని వివరాలు ముందే అధికారులకు తెలియజేయాలి. సమాచారం ఇవ్వకుండా ఫంక్షన్ చేస్తే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు.

భారీ వేడుకలకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతి!

భారీ వేడుకలు చేసుకుంటే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతి తీసుకోవాలని కూడా ఆదేశాలు జారీ అయ్యాయి. పెద్ద పెళ్లిళ్లు, భారీ సంగీత్, రిసెప్షన్, కార్పొరేట్ ఈవెంట్‌లు, రాజకీయ సభలు, బహిరంగ సభలు వంటి వాటికి ఇక పొల్యూషన్ బోర్డు అనుమతి లేకుండా నిర్వహించడానికి వీలు లేదు.

శబ్ద కాలుష్యం, గాలి కాలుష్యం, చెత్త, ప్లాస్టిక్ వాడకం, నీటి వాడకం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని పొల్యూషన్ బోర్డు అనుమతి ఇస్తుంది. రాత్రి 10 గంటల తర్వాత లౌడ్ స్పీకర్లు, డీజే, బాణాసంచా వాడకంపై కూడా కఠిన నిబంధనలు ఉంటాయి. నిబంధనలు పాటించకపోతే జరిమానా, ఫంక్షన్ రద్దు, నిర్వాహకులపై కేసు వంటి చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు.

తడి, పొడి వేరు చేసి కిలోకి రూ.3 ఫీజు!

ఇక అసలు కీలక నిబంధన చెత్తపై ఫీజు. వేడుకల ద్వారా వస్తున్న భారీ చెత్తను నియంత్రించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి కిలోకి రూ.3 చెల్లించి మున్సిపాలిటీ వాహనానికి అప్పగించాలని నిబంధన పెట్టారు.

అంటే ఫంక్షన్‌లో 100 కిలోల చెత్త వస్తే రూ.300, 500 కిలోల చెత్త వస్తే రూ.1500, 1000 కిలోల చెత్త వస్తే రూ.3000 చెల్లించాల్సి ఉంటుంది. పెద్ద పెళ్లిళ్లలో 1 టన్నుకు పైగా చెత్త వస్తుందని అంచనా. అంటే ఒక్క ఫంక్షన్‌కే చెత్త ఫీజు కింద వేల రూపాయలు చెల్లించాల్సి వస్తుంది.

చెత్తను వేరు చేయకుండా కలిపి ఇస్తే ఫీజుతో పాటు జరిమానా కూడా విధిస్తారు. చెత్తను రోడ్డుపై పడేస్తే, కాలువలో వేస్తే, ఖాళీ స్థలంలో పడేస్తే భారీ జరిమానా విధిస్తామని అధికారులు చెబుతున్నారు. ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ కవర్లు వాడకుండా పర్యావరణ హితమైన వస్తువులు వాడాలని కూడా సూచిస్తున్నారు.

ఎందుకు ఈ కొత్త రూల్స్? ప్రభుత్వం ఏమంటోంది?

సైబరాబాద్ పరిధిలో ప్రతి రోజూ వందల కొద్దీ ఫంక్షన్లు, వేడుకలు జరుగుతున్నాయి. పెళ్లిళ్లు, బర్త్ డేలు, ఎంగేజ్‌మెంట్‌లు, కార్పొరేట్ పార్టీలు, దావత్‌లు, రాజకీయ సమావేశాలు – వీటి వల్ల టన్నుల కొద్దీ చెత్త వస్తోంది. ఆ చెత్తను సేకరించడం, తరలించడం, శుద్ధి చేయడం మున్సిపాలిటీకి పెద్ద భారంగా మారింది. ఫంక్షన్ హాళ్ల ముందు చెత్త గుట్టలు, రోడ్లపై ఆహార వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు, పూల దండలు, డెకరేషన్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల్లో దుర్వాసన, దోమలు, రోగాలు వ్యాపిస్తున్నాయి. ఈ సమస్యను నియంత్రించడానికే ఈ కొత్త నిబంధనలు తెచ్చామని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

అందుకే సైబరాబాద్ కార్పొరేషన్‌కు ఆదాయం పెంచడానికి, చెత్త నిర్వహణను మెరుగుపరచడానికి చెత్తపై ఫీజు నిబంధన తెచ్చినట్టు తెలుస్తోంది. ఇప్పటికే చెత్త సేకరణకు ఒక్కో ఇంటి నుంచి నెలకు రూ.150 వసూలు చేస్తున్న కార్పొరేషన్, ఇప్పుడు వేడుకల ద్వారా వస్తున్న భారీ చెత్తపై కూడా ఫీజులు వసూలు చేయడానికే కొత్త నిబంధనలు తెచ్చింది.

హైదరాబాద్‌లోని మరో రెండు కార్పొరేషన్లలోనూ అమలు!

ఈ నిబంధనను ప్రస్తుతం సైబరాబాద్ పరిధిలో మాత్రమే అమలు చేస్తున్నా, త్వరలో హైదరాబాద్‌లోని మరో రెండు కార్పొరేషన్లలో అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. అంటే త్వరలో హైదరాబాద్ మొత్తం ఈ రూల్స్ అమల్లోకి వస్తాయి. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ మూడు ప్రాంతాల్లోనూ ఒకే నిబంధన ఉంటుంది.

ప్రజల్లో భిన్న స్పందన – ఫంక్షన్ హాల్ నిర్వాహకుల ఆవేదన!

ఈ కొత్త రూల్స్‌పై ప్రజల్లో భిన్న స్పందన వ్యక్తమవుతోంది. పరిశుభ్రత కోసం మంచి నిర్ణయమని కొందరు అంటుంటే, ఫంక్షన్ చేసుకోవడం ఇక భారంగా మారుతుందని మరికొందరు అంటున్నారు. ఫంక్షన్ హాల్ అద్దె, భోజనం, డెకరేషన్, ఫోటోగ్రఫీతోనే లక్షలు ఖర్చవుతుంటే, ఇప్పుడు అనుమతులు, చెత్త ఫీజు, పొల్యూషన్ బోర్డు అనుమతి అంటూ మరో భారం వేస్తున్నారని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు పర్యావరణ వేత్తలు మాత్రం ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు. చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ తగ్గించడం, కాలుష్యం నియంత్రించడం వల్ల నగరం పరిశుభ్రంగా ఉంటుందని, భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం అందుతుందని వారు అంటున్నారు. ఏదేమైనా, ఇకపై ఫంక్షన్ అంటే ముందు అనుమతి, తర్వాత వేడుక, చివరగా చెత్తకు ఫీజు – ఇదే కొత్త నియమం కానుంది.

కేసీఆర్ మంచిగా పని చేశారు..!

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 19,విజన్ ఆంధ్ర :

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ప్రకంపనలు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మద్దతిస్తూ, ఆయన చెప్పింది నిజమే అంటూ రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీశాయి. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేనే ప్రభుత్వంపై ఇలా విమర్శలు చేయడం, ఇప్పుడు ప్రతిపక్ష ఎమ్మెల్యే కూడా అదే మాట అనడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

రాజగోపాల్ రెడ్డి చెప్పింది నిజమే – గుండాల, అవినీతి రాజ్యం!

రాజగోపాల్ రెడ్డి చెప్పింది నిజమే, తెలంగాణలో గుండాల, అవినీతి రాజ్యం నడుస్తుందని రాజాసింగ్ స్పష్టంగా అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారిపోయాయని, ప్రతి చోట అవినీతి రాజ్యమేలుతోందని ఆయన ఆరోపించారు. ప్రజలు భయంతో బతుకుతున్నారని, అధికార పార్టీ నేతల అండతో గుండాలు రెచ్చిపోతున్నారని రాజాసింగ్ తీవ్ర విమర్శలు చేశారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో పని కావాలంటే డబ్బు ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందని, కాంట్రాక్టులు, టెండర్లు, నియామకాలు అన్నింటిలో అవినీతి చోటు చేసుకుందని ఆయన అన్నారు. సామాన్య ప్రజలు తమ చిన్న పనుల కోసం కూడా అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తోందని, ఎవరూ పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కేసీఆర్ మంచిగా పని చేశారు – ప్రతి నియోజకవర్గానికి నిధులు!

కేసీఆర్ ప్రతి నియోజకవర్గం అభివృద్ధి చెందాలని పని చేశారని రాజాసింగ్ ప్రశంసించారు. నిధులు అడిగితే ఇచ్చారు. ఏ పార్టీ ఎమ్మెల్యే అయినా, ఏ నియోజకవర్గం అయినా పట్టించుకోకుండా అభివృద్ధికి నిధులు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి నిధులిచ్చారని రాజాసింగ్ అన్నారు. అప్పుడు బీజేపీ ఎమ్మెల్యే అయిన తనకు కూడా నిధులు వచ్చాయని, నియోజకవర్గ అభివృద్ధికి ఎటువంటి అడ్డంకులు లేవని ఆయన చెప్పారు. కేసీఆర్ హయాంలో ఎమ్మెల్యే అంటే గౌరవం ఉండేదని, అధికారులు ఫోన్ చేస్తే స్పందించేవారని, పనులు త్వరగా అయ్యేవని ఆయన అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గోషామహల్‌లో రోడ్లు, డ్రైనేజీ, నీటి సరఫరా, దేవాలయాల అభివృద్ధి, బస్తీల్లో మౌలిక వసతుల కోసం నిధులు అడిగిన వెంటనే మంజూరు అయ్యాయని రాజాసింగ్ గుర్తు చేశారు. అది కేసీఆర్ గొప్పతనమని ఆయన అన్నారు.

***రేవంత్ మాత్రం తన వాళ్లకే ని

సంపాదకీయం

కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్

అమెరికాలో ఉన్నత విద్య , ఆపై మంచి ఉద్యోగం.. ఇది ప్రపంచంలోని చాలా మంది డ్రీమ్. దశాబ్దాలుగా భారతీయులకు కూడా అమెరికా ఫస్ట్ చాయిస్. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి మారుతున్నట్లు కనిపిస్తోంది. వీసా అనిశ్చితులు, క్లిష్టమైన ఉద్యోగ మార్కెట్, మారుతున్న వలస విధానాల కారణంగా అమెరికాలో చదువుకోవాలనే విద్యార్థుల నిర్ణయాలు సంక్లిష్టంగా మారాయి. ఫలితంగా 2025-26 విద్యా సంవత్సరంలో అమెరికా విశ్వవిద్యాలయాల్లో భారతీయ విద్యార్థుల సంఖ్య 6 శాతం తగ్గి 3,39,435కు చేరుకుంది. ఇదే సమయంలో చైనా విద్యార్థుల సంఖ్య 4 శాతం తగ్గి 2,54,458కి పరిమితమైంది.అన్నింటికంటే ముఖ్యంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే.. అమెరికా విద్యాసంస్థల్లో కొత్తగా చేరుతున్న విద్యార్థుల సంఖ్య. 2025-26లో అంతర్జాతీయ విద్యార్థుల ప్రవేశాలు 18 శాతం పడిపోయి 2,28,123కు చేరాయి. గతంలో చేరిన మొత్తం విద్యార్థుల సంఖ్యతో పోలిస్తే, ఈ గణాంకాలు విద్యార్థులు ఇప్పటికీ అమెరికాను ఎంచుకుంటున్నారా? లేదా? అనేదానికి స్పష్టమైన నిదర్శనంగా నిలుస్తాయి.'ఫాల్ 2026 స్నాప్‌షాట్' నివేదిక ప్రకారం.. ఈ తగ్గుదల మరింత కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. సర్వేలో పాల్గొన్న విద్యాసంస్థల వివరాల ప్రకారం.. గ్రాడ్యుయేట్ విద్యార్థుల సంఖ్య 15 శాతం, అండర్ గ్రాడ్యుయేట్ల సంఖ్య 3 శాతం, ఓపీటీ విద్యార్థుల సంఖ్య 6 శాతం తగ్గింది. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే కొత్త అంతర్జాతీయ విద్యార్థుల ప్రవేశాలు 15 శాతం తగ్గాయి.ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ నవంబర్ 16న విడుదల చేసిన 'ఓపెన్ డోర్స్ 2026' నివేదిక ప్రకారం.. 2025-26లో అమెరికా ఉన్నత విద్యాసంస్థల్లో మొత్తం అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య 3 శాతం తగ్గి 11,46,163కు చేరుకుంది. 800కు పైగా విద్యాసంస్థలపై నిర్వహించిన ప్రత్యేక 'ఫాల్ 2026 స్నాప్‌షాట్' సర్వేలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య 9 శాతం తగ్గగా, కొత్త ప్రవేశాలు 15 శాతం పడిపోయినట్లు నమోదైంది.భారత్ విషయానికొస్తే ఈ మార్పు చాలా స్పష్టంగా కనిపిస్తోంది. కేవలం ఏడాది క్రితం అంటే 2024-25లో అంతకుముందు ఏడాది కంటే 10 శాతం వృద్ధితో భారత్ నుంచి రికార్డు స్థాయిలో 3,63,019 మంది విద్యార్థులు అమెరికాకు వెళ్లారు. వరుసగా మూడో ఏడాది కూడా చైనాను వెనక్కి నెట్టి అమెరికాకు అత్యధిక మంది విద్యార్థులను పంపే దేశంగా భారత్ అగ్రస్థానంలోనే కొనసాగుతున్నప్పటికీ, ఆ వేగం మాత్రం మందగించింది. అమెరికాలోని మొత్తం అంతర్జాతీయ విద్యార్థుల్లో దాదాపు 52 శాతం మంది భారత్, చైనాకు చెందినవారే.భారతీయ విద్యార్థులు అత్యధికంగా ఇష్టపడే ఇంజనీరింగ్, టెక్నాలజీ, మేనేజ్‌మెంట్ కోర్సులు ఉండే 'గ్రాడ్యుయేట్' (మాస్టర్స్) స్థాయిలోనే ఈ తగ్గుదల ఎక్కువగా ఉంది. భారతీయ గ్రాడ్యుయేట్ విద్యార్థుల సంఖ్య ఏకంగా 34 శాతం పడిపోయి 1,16,609కు చేరగా, అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశాలు కేవలం 1 శాతం తగ్గి 39,711 వద్ద నిలిచాయి.ఈ వ్యత్యాసం చాలా విషయాలను స్పష్టం చేస్తోంది. చాలా భారతీయ కుటుంబాలకు అమెరికాలో మాస్టర్స్ డిగ్రీ అంటే కేవలం చదువుకు సంబంధించిన పెట్టుబడి మాత్రమే కాదు.. అది వృత్తిపరమైన అనుభవం, మెరుగైన సంపాదన, దీర్ఘకాలిక విదేశీ కెరీర్‌కు ఒక మార్గం. అమెరికాలో చదువు ఖర్చు భారీగా పెరుగుతున్న తరుణంలో, చదువు పూర్తయ్యాక ఉద్యోగం దొరుకుతుందన్న నమ్మకం సన్నగిల్లడం విద్యార్థులను ఆలోచనలో పడేస్తోంది.ఇప్పటికే అమెరికాలో చదువు పూర్తి చేసి ఉద్యోగం చేస్తున్నవారు లేకపోయి ఉంటే, భారతీయ విద్యార్థుల సంఖ్యలో ఈ తగ్గుదల మరింత తీవ్రంగా ఉండేదని నిపుణులు చెబుతున్నారు. చదువు తర్వాత తాత్కాలికంగా పనిచేసేందుకు వీలుకల్పించే ఓపీటీ కింద ఉన్న భారతీయుల సంఖ్య 27 శాతం పెరిగి 1,82,201కు చేరుకుంది. నివేదికలోని మొత్తం భారతీయ విద్యార్థుల్లో వీరే సగానికి పైగా ఉన్నారు.మరోవైపు, చైనా విద్యార్థుల సంఖ్యలో తగ్గుదల కొంత తక్కువగానే ఉంది. చైనా గ్రాడ్యుయేట్ విద్యార్థులు 5 శాతం తగ్గి 1,14,043కు, అండర్ గ్రాడ్యుయేట్లు 5 శాతం తగ్గి 74,594కు, ఓపీటీలో ఉన్నవారు 1 శాతం తగ్గి 61,545కు పరిమితమయ్యారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల విద్యార్థులను కలిపి చూస్తే, మాస్టర్స్ విద్యార్థులు 22 శాతం తగ్గడంతో మొత్తం గ్రాడ్యుయేట్ ప్రవేశాలు 13 శాతం పడిపోయి 4,23,078కు చేరాయి. అయితే డాక్టోరల్ (పీహెచ్‌డీ) విద్యార్థుల సంఖ్య 3 శాతం పెరగగా, అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశాల్లో పెద్దగా మార్పు లేకుండా 3,56,165 వద్ద స్థిరంగా ఉన్నాయి.ఓపీటీ గణాంకాలు ప్రత్యేకంగా గమనించాల్సినవి. ఎందుకంటే గత కొన్నేళ్లుగా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అంతర్జాతీయ విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉండటంతో 2025-26లో ఓపీటీలో ఉన్నవారి సంఖ్య 14 శాతం పెరిగి 3,35,785కు చేరుకుంది. అయితే, ఈ విభాగం కూడా ఇప్పుడు తగ్గుముఖం పట్టడం ప్రారంభమైందని తాజా సర్వే సూచిస్తోంది.అమెరికా విశ్వవిద్యాలయాలకు ఈ పరిణామాలు కేవలం అడ్మిషన్లకే పరిమితం కావు. అంతర్జాతీయ విద్యార్థులు వాటికి గణనీయంగా ఆదాయం, పరిశోధన ప్రతిభ, నైపుణ్యం కలిగిన గ్రాడ్యుయేట్లను అందించే ప్రధాన వనరులు. అమెరికా వాణిజ్య శాఖ ప్రకారం.. 2025లో అంతర్జాతీయ విద్యార్థులు అమెరికా ఆర్థిక వ్యవస్థకు దాదాపు 56 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని సమకూర్చారు.అందుకే అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షించాలనే ఆసక్తి అమెరికా విశ్వవిద్యాలయాల్లో ఇంకా బలంగానే ఉంది. 'ఫాల్ స్నాప్‌షాట్' సర్వేలో 75 శాతం విద్యాసంస్థలు క్యాంపస్‌లో అంతర్జాతీయ దృక్పథం అవసరమని పేర్కొనగా, 60 శాతం సంస్థలు విదేశీ విద్యార్థుల ఆర్థిక సహకారాన్ని అంగీకరించాయి.

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చిన్నారి బాలికపై కుక్కల దాడి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (విజన్ ఆంధ్ర): మహబూబాబాద్ మున్సిపాలిటీ వరిధిలోని ఇంటి నుండి నందమూరి నగర్ లో ఉన్న ట్యూషన్ కు వెళుతున్న క్రమంలో కుక్కలు దాడి చేయగా బాలిక తీవ్రంగా గాయపడింది. కృష్ణవేణి న్మాల్లో రెండవ తరగతి చదువుతున్న బాలిక చిత్రలహరి , తల్లి ఉపేంద్ర రెయిన్బో రెస్టారెంట్లో వంట పనికి వెళ్ళగా, తండ్రి యాకన్న పెయింటింగ్ పనికి వెళ్లాడు. వీరు కేంద్రీయ విద్యాలయం పక్కన నివాసం ఉంటారు. నందమూరి నగర్ లో కుక్కలు హల్చల్ చేస్తున్నాయి. ఈ విషయం గురించి 24వ వార్డ్ కౌన్సిలర్ కు విన్నవించినా పట్టించుకోలేదు. నందమూరి నగర్ కాలనీవాసులకు శునకాల బెడద రోజురోజుకు పెరిగిపోతుంది. ముఖ్యంగా చిన్నపిల్లలు స్కూల్ కి, ట్యూషన్ కి వెళ్ళాలన్నా ఆరుబయట ఆడుకోవాలన్నా గజగజ వనికిపోతున్నారు. శునకాల బెడద నుండి నందమూరి నగర్ కాలనీ వాసులను మున్సిపాలిటీ వారైనా రక్షించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించాలని ఆ ప్రాంత ప్రజలు విద్యార్థులు విద్యార్థినిలు అందరూ డిమాండ్ చేస్తున్నారు.

కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూముల అమ్మకాన్ని ఆపే వరకు పోరాటం ఆగదు: మాజీ మంత్రి హరీష్ రావు,

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 19 (విజన్ ఆంధ్ర బ్యూరో): సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మాజీ మంత్రివర్యులు హరీష్ రావు , ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు , ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు మరియు సిపిఐ, సిపిఎం సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి పి. సత్యం అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోవర్ధన్, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సదానందం, సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం, రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు శంకర్ సంతోష్ లింగస్వామి, విజయ, సిపిఐ నాయకులు కృష్ణ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో తమ గళం వినిపించారు.ప్రజల భవిష్యత్తు కోసం ఈ నెల 22, 23 తేదీల్లో శాంతియుత నిరాహార దీక్షకు సిద్ధమైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. సి పి యం, సి పి ఐ, సి పి ఐ యం ఎల్ , సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ , సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా, ప్రధాన పార్టీ లు పాల్గొంటాయి.కూకట్‌పల్లిలో ప్రజల భవిష్యత్తు అవసరాల కోసం కేటాయించిన ట్రక్ పార్క్ భూములను కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేయడానికి సిద్ధమవడంపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ భూములను అమ్మవద్దంటూ పలుమార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, ప్రజల అవసరాలకు ఉపయోగపడాల్సిన భూములను కాపాడాలని



ప్రభుత్వాన్ని కోరుతున్నారు.గతంలో రైతుల నుంచి భూములు సేకరించి, ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూములను ఇప్పుడు వేలం వేయడం సరైన నిర్ణయం కాదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూకట్‌పల్లి ప్రాంతంలో రోజురోజుకూ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తు తరాలకు అవసరమైన పార్కులు, మౌలిక సదుపాయాలు, ఇతర ప్రజా అవసరాల కోసం ఈ భూములు ఎంతో కీలకమని పేర్కొంటున్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని ట్రక్ పార్క్ భూములను ప్రజల అవసరాలకే వినియోగించాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 22, 23 తేదీల్లో శాంతియుత నిరాహార దీక్ష చేపట్టేందుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సిద్ధమయ్యారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని భూముల అమ్మకాన్ని నిలిపివేయాలని ఆయన కోరుతున్నారు.భవిష్యత్తు తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ భూములను కాపాడుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేస్తున్నారు.

ఏనుగల్లు గ్రామంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్19(విజన్ ఆంధ్ర) ;-వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు గ్రామంలో మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జన్ను దిలీప్ చౌటపల్లి పీఏసీఎస్ చైర్మన్ అత్తి కుమారస్వామి,డైరెక్టర్ మాసాని యాకూబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి,కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం గ్రామస్తులందరికీ అరటి పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జన్ను దిలీప్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని పేద కుటుంబాలకు అండగా నిలిచే లిఇందిరా బీమా పథకంలి దరఖాస్తు ప్రక్రియ శుక్రవారం నుండి ప్రారంభమైనదని గ్రామ ప్రజలందరికీ తెలియజేశారు.అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మాసాని సుధాకర్ , తురకల సోమారం గ్రామ పార్టీ అధ్యక్షులు సుధాకర్,ఒగ్గుమల్ల ప్రశాంత్, మాసాని సమ్మయ్య ,బిక్షపతి, యాకూబ్, నలమాస శ్రీనివాస్ ,అక్కల అనిల్,తొర్రి వెంకన్న, అక్కల సునీల్ గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలి

జిల్లా విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం
జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల నవంబర్ 19 (విజన్ ఆంధ్ర బ్యూరో)పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో జోగులాంబ గద్వాల జిల్లా ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచేలా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సమిష్టి బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్పష్టం చేశారు. కేవలం పరీక్షల సమయంలోనే కాకుండా ఇప్పటి నుంచే ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని నిరంతరం పర్యవేక్షిస్తూ, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు.గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఎస్ఏ-1 పరీక్షల ఫలితాలు, 'స్మార్ట్' పేరుతో రూపొందించిన ఎస్ఎస్‌సీ యాక్షన్ ప్లాన్ అమలుపై విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పాఠశాలల వారీగా, సబ్జెక్టుల వారీగా విద్యార్థుల ఫలితాలు, హాజరు శాతం, అభ్యసన సామర్థ్యాలు, వెనుకబడిన విద్యార్థుల వివరాలను క్షుణ్ణంగా సమీక్షించారు.వివిధ సబ్జెక్టుల్లో విద్యార్థుల సామర్థ్యాలను విశ్లేషించి ఏ, బి, సి, డి కేటగిరీలుగా విభజించాలని, ప్రతి విద్యార్థి ప్రస్తుత అభ్యసన స్థాయిని గుర్తించి వారి సామర్థ్యాలకు అనుగుణంగా ప్రత్యేక బోధన అందించాలని ఆదేశించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగా వెనుకబడకూడదని స్పష్టం చేశారు. డిసెంబర్ 20 తేదీ వరకు సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు.పదవ తరగతి విద్యార్థుల ఫలితాలు, అభ్యసన స్థాయిలు, సబ్జెక్టుల వారీగా పనితీరు తదితర కీలక అంశాలకు సంబంధించిన సమాచారాన్ని కొందరు ప్రధానోపాధ్యాయులు నక్రమంగా రూపొందించకపోవడంపై జిల్లా కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లోనే నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ఉపాధ్యాయులుగా తమ బాధ్యతలను ఎలా నిర్వర్తిస్తున్నారని ప్రశ్నించారు.ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, విధుల నిర్వహణలో నిర్లిప్తత, నిర్లక్ష్యం, సాకులు చెప్పే ధోరణిని ఎంతమాత్రం సహించేది లేదని హెచ్చరించారు.ప్రతి విద్యార్థికి ప్రత్యేక కార్యాచరణ, ఫలితాలే ప్రామాణికం అని అన్నారు.పాత పబ్లిక్ పరీక్షల ప్రశ్నపత్రాల ద్వారా నిరంతరం సాధన చేయించాలని, తరచూ స్లిప్ టెస్టులు నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయుడి పనితీరును ప్రధానోపాధ్యాయుడు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా నాణ్యమైన బోధన అందించి మెరుగైన ఫలితాలు సాధించినప్పుడే ఉపాధ్యాయుల కృషికి నిజమైన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.విద్యార్థుల గైర్హాజరుపై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించుకుంటే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థులకు ఇచ్చిన హోంవర్క్ పూర్తి చేస్తున్నారా అనే అంశాలను ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో మాట్లాడి తెలుసుకోవాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో జోగులాంబ గద్వాల జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి పాఠశాల స్థాయిలో రూపొందించిన యాక్షన్ ప్లాన్ అమలును నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు.ఇకపై పదవ తరగతి విద్యార్థుల అభ్యసన పురోగతి, హాజరు శాతం, సబ్జెక్టుల వారీగా ఫలితాలు, ప్రత్యేక తరగతుల నిర్వహణ తదితర అంశాలపై ప్రతి నెలా సమీక్ష నిర్వహిస్తామని వెల్లడించారు. సమీక్షల్లో నిర్దేశించిన లక్ష్యాల సాధనలో వెనుకబడిన పాఠశాలల పనితీరును ప్రత్యేకంగా పరిశీలిస్తామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం, ఉత్తమ ఫలితాలు సాధించడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీఈఓ విజయలక్ష్మి, వివిధ మండలాల విద్యాధికారులు, సెక్టోరియల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (విజన్ ఆంధ్ర) : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించామని వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం సర్పంచులు లక్ష్మారెడ్డి రాందాస్ నాయక్ నాయకులు శివయ్య మహేందర్ రెడ్డి మోహన్ తుకారం నాయక్ మనోహర్ గౌడ్ నర్సింలు గౌడ్ అయుబ్ జంగయ్య బసవరాజ్ ప్రవీణ్ కుమార్ కరుణాకర్ రెడ్డి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ బీమా పథకంపై అవగాహన కార్యక్రమం



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (విజన్ ఆంధ్ర): భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గారి 109వ జయంతి వేడుకలను వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 7వ డివిజన్, బ్రాహ్మణవాడలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి విచ్చేసి, ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు పోలు లక్ష్మీనారాయణ, గోదాసి శ్రీనివాస్, కానుగంటి స్వరూప, భాగ్యలక్ష్మి, దొమ్మటి రవి కుమార్, శ్రీరాముల రాజు, ఎ. మల్లికార్జున్, ఫయాజ్ తదితరులు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అనంతరం కాలనీలోని దుకాణాల్లో తిరుగుతూ 'ఇందిరమ్మ బీమా పథకం'పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. దేశ సమగ్రతకు, పేదల సంక్షేమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ ని కొనియాడారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ బీమా పథకం' పేద కుటుంబాలకు ఎంతో భరోసా కల్పిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి రూ5 లక్షలు భరోసా,



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 19 (విజన్ ఆంధ్ర బ్యూరో): ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పథకం కింద అర్హులైన కుటుంబాలకు రక్షణ కల్పించే దిశగా అలియాబాద్ మున్సిపాలిటీ నందు ఈరోజు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ శిరీష కృష్ణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ పథకం కింద బీమా చేయబడిన కుటుంబ యజమాని మరణించినచో నామిని లకు 5 లక్షల రూపాయల బీమా అందించడం జరుగుతుందని, ప్రతి కుటుంబం నుండి ఒక సభ్యుడికి అనగా సంపాదించే సభ్యుడుకి ఒక వ్యక్తికి మాత్రము బీమా చేయడం జరుగుతుంది అని తెలిపారు. అతని వయసు 18 నుండి 59 సంవత్సరాల వయస్సున్న వారికి అనగా నవంబర్ 19 1967 మరియు నవంబర్ 18 2008 మధ్య జన్మించిన వారికి భీమా వర్తిస్తుంది. ఆధార కార్డులోని పుట్టిన తేదీ ఆధారంగా, మరియు వయసు ధ్రువీకరణ పత్రం ఆధారంగా ఈ పథకం కింద నమోదు చేయబడుతుంది. అలియాబాద్ మున్సిపాలిటీ లో గల అన్ని వార్డులలో సహాయక నమోదు శిబిరాలను ఏర్పాటు చేయుటకు సూచించడం జరిగింది. వృద్ధులు దివ్యాంగులు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయవలసినదిగా తెలపడం జరిగింది .బీమా పొందిన వ్యక్తి మరియు నామినీల యొక్క వివరాలను స్పష్టంగా నమోదు చేయవలసిందిగా తెలపడం జరిగింది. ప్రతి నమోదు కేంద్రం వద్ద ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ను మరియు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయవలసిందిగా సూచించడం జరిగింది. ప్రతి ఒక క్యాంపు వద్ద ఇన్చార్జి ను ఏర్పాటు చేయడం జరగాలి. ప్రతి ఐదు కేంద్రాలకు ఒక సూపర్వైజర్ ను నియమించవలసినదిగా తెలుపనైనది. దీనికిగాను గత కొద్ది రోజులుగా విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. అయినప్పటికీ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రజాప్రతినిధులు కమ్యూనిటీ స్థాయి సిబ్బంది ద్వారా విస్తృతంగా ప్రచారం గావించవలసిందిగా తెలపడం జరిగింది. అలియాబాద్ లో గల 20 వార్డులో ,ప్రచార వాహనాలు మరియు ప్రచార సాధనాలు ద్వారా విస్తృతంగా ప్రచారం చేయవలసినదిగా తెలుపనైనది .నమోదు ప్రక్రియ అత్యంత ఖచ్చితముగా ప్రామాణికంగా ఉండాలని సూచించడం జరిగింది. బీమా పొందే వ్యక్తి ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలను నామినేట్ చేయవచ్చు ఒకరి కంటే ఎక్కువ నామినేలను ప్రతిపాదిస్తే ఆ క్లెయిమ్ లను ఏ నిష్పత్తిలో పంచాలి అనే విషయాన్నిపారాలను నింపే విధానము ఆన్లైన్ లేదా మొబైల్ యాప్ ద్వారా ఫారం లోని వివరాలను పూర్తి చేయు విధానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ సాంబశివరావు మున్సిపల్ కమిషనర్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ప్రాంగణంలో చెత్తాచెదారం పట్టించుకోని అధికారులు విద్యాలయం దేవాలయంతో సమానం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

దహేగాం నవంబర్ 19 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగం మండలంలోని పాఠశాల ప్రాంగణం, పరిసరాల్లో చెత్తాచెదారం వేస్తూ అపరిశుభ్రంగా మారుస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించే పాఠశాల దేవాలయంతో సమానమని, అలాంటి పాఠశాల ఎదుట చెత్తను పారవేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తుచేస్తున్నారు. కొందరు వ్యక్తులు విచ్చలవిడిగా చెత్తను తీసుకువచ్చి పాఠశాల ఎదుట పడవేయడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంటోంది. చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా

జనగామను కరువు జిల్లగా ప్రకటించాలి


–సిహెచ్. రాజారెడ్డి,మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి



జనగామ. నవంబర్ 19(విజన్ ఆంధ్ర): కరువు కాటకాలకు నిలయమైన జనగామ లోని 12 మండలాలను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి, ప్రజలను అన్ని విధాల ఆదుకోవాలని, జనగామ మాజీ శాసనసభ్యులు, సిపిఐ జిల్లా కార్యదర్శి, సిహెచ్. రాజారెడ్డి కోరారు.గురువారం సిపిఐ జనగామ పట్టణ విస్తృత స్థాయి సమావేశము పట్టణ సహాయ కార్యదర్శి మోటే శ్రీశైలం అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజారెడ్డి పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలో నీటిమట్టం వడిపోవడం రిజర్వాయర్లలో15బి20శాత ము వరకు నీరు తగ్గాయని, జిల్లాలో ఉన్న 985 చెరువు, కుంటల్లో నీటిమట్టం కూడా చాలా తక్కువ స్థాయికి పడిపోవడం, బచ్చన్నపేట పెద్ద చెరువు వంటివి ఎండిపోవడం, చూస్తే రాబోయే రోజులలో నీటి సమస్య తీవ్రంగా ఉండొచ్చు అనే ఆందోళన కలిగిస్తున్నది.వచ్చే ఫిబ్రవరి నుండి జూన్ వరకు మంచినీటి సమస్య, పశువుల మేత సమస్య, కరెంటు కోత వంటివి దృష్టిలో పెట్టుకొని రైతులు పంటలు వేసే సమస్యను ఆలోచించి వేయాలని, ఆరుతడి పంటలకు ఉపయోగ కరంగా ఉంటుందేమో ఆలోచించాలని రైతులకు రాజారెడ్డి సూచించారు.ప్రభుత్వము జిల్లా అధికారులు కరువు సమస్యను ఎదుర్కోవడానికి అన్ని విధాల ఏర్పాట్లు చేయాలని రాజారెడ్డి కోరారు.ఇటువంటి కరువు కాటకాల పరిస్థితుల్లో సిపిఐ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలకు అండగా ఉంటూ, సమస్యల సాధన కోసం ఉద్యమించడానికి పార్టీని విస్తృతపరచాలని, పార్టీ ప్రజా సంఘాలలో సభ్యులను విరివిగా చేర్పించాలని, రాజారెడ్డి పార్టీ కార్యకర్తలను కోరారు. ప్రపంచంలో కమ్యూనిస్టుల గాలివీస్తున్నట్టుగానే మనదేశంలో కూడా మోడీ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా నేడు రైతులు కార్మికులు యువజన విద్యార్థులు జరుపుతున్న ప్రతిఘటన పోరాటాలే ఈ దేశంలో మార్పుకు దారి తీస్తాయని అన్నారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శులు ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి సోప్పరి సోమయ్య, చామకూర యాకూబ్, గూగులోత్ సఖీ, యాదలక్ష్మి, పుప్పాల ఐలయ్య, సుదర్శనం, దాయ నగేష్ భూమల్ల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా చేయూత పింఛన్ లబ్ధిదారులను కలిసిన డాక్టర్ నరేష్ జాదవ్

ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి... ఏ ఎం సి చైర్మన్ బోరంచు



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 19(విజన్ ఆంధ్ర)భారతరత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారు ఆదిలాబాద్ రూరల్ మండలంలోని తంతోలి గ్రామంలో పర్యటించి చేయూత పింఛన్ లబ్ధిదారులను కలుసుకున్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం నేపథ్యంలో ఒంటరి మహిళలు, వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులైన లబ్ధిదారులతో ఆయన మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక మంది అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు ఒక్కరికి కూడా మంజూరు చేయలేదని నిర్లక్ష్యం పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 4.5 లక్షల పింఛన్లను మంజూరు చేయడం ద్వారా ఒంటరి మహిళలు, వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా ముందడుగు వేసిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం అధికారానికే పరిమితం కాకుండా ప్రజల సంక్షేమం, పేదల అభ్యున్నతి, సామాజిక భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తోందని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడం ఆమె ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవ కొనసాగించడమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య, టీపీసీసీ మాజీ జనరల్ సెక్రటరీ గంద్రత్ సుజాత ,అదిలాబాద్ మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి , మాజీ డిసిసి సాజిద్ ఖాన్ , మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్,జిల్లా కాంగ్రెస్ ఆఫీస్ ఇంచార్జ్ గౌలి సంజీవ్ కుమార. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ ఇంచార్జ్ బెజ్జంకి అనిల్ కుమార్,జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దేవిదాస్ చారి, రూరల్ మండల అధ్యక్షులు వెంకట యాదవ్,జిల్లా కాంగ్రెస్ సెక్రటరీలు అక్తర్ అలీ ,సేవాదళ్ ఆఫ్సర్ ,పట్టణ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల బాధ్యులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఆర్చరీ, అథ్లెటిక్స్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభం

క్రీడాకారులను ప్రోత్సహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 19 (విజన్ ఆంధ్ర)అదిలాబాద్ పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో వనవాసి కళ్యాణ పరిషత్, అదిలాబాద్ జిల్లా ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా 151వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన జిల్లా స్థాయి ఆర్చరీ, అథ్లెటిక్స్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించి, క్రీడాకారులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ మాట్లాడుతూ.. భగవాన్ బిర్సా ముండా గారు గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని కొనియాడారు. ఆయన త్యాగం, ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఎప్పటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, ఐకమత్యం వంటి లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి జిల్లా స్థాయి పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. క్రీడాకారులు కష్టపడి సాధన చేసి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తూ అదిలాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న యువ క్రీడాకారులను అభినందిస్తూ, ఇలాంటి క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తున్న వనవాసి కళ్యాణ పరిషత్ నిర్వాహకులను ప్రత్యేకంగా ప్రశంసించారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించడం ద్వారా వారి ప్రతిభను మరింత అభివృద్ధి చేయవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ దయానంద్ , జిల్లా ట్రైబల్ స్పోర్ట్స్ ఆఫీసర్ పార్థసారథి, ఆర్చరీ కోచ్ కాథలే మారుతి పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి యువతీ యువకులు, ఆదివాసీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. వనవాసి కళ్యాణ పరిషత్ కార్యకర్తలు, క్రీడాభిమానులు, యువత తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

ఉక్కు మహిళగా పేద ప్రజల గుండెల్లో నిలిచిన నేత ఇందిర గాంధీ... డి సి సి అధ్యక్షుడు నరేశ్ జాదవ్
రోటీ, కపడ, ఔర్ మకాన్ నినాదంతో ప్రజల మనసు దోచిన నేత.. ఇందిర గాంధీ ఏ ఎం సి చైర్మన్ బోరంచు



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 19(విజన్ ఆంధ్ర)భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారి జయంతి వేడుకలను ఈరోజు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గంద్రత్ సుజాత,అదిలాబాద్ మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి , మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు “ఇందిరా గాంధీ అమర్ రహే” అంటూ నినాదాలు చేయడంతో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం మారుమోగింది.అనంతరం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఇందిరమ్మ బీమా పథకం ప్రచార పాంప్లెట్లను డాక్టర్ నరేష్ జాదవ్ విడుదల చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూభారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ దేశ చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. దేశ సమగ్రత, అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారతకు, దేశ రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యానికి ఆమె నాయకత్వం స్ఫూర్తిదాయకంగా నిలిచిందని గుర్తుచేశారు.
పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు భారత రాజకీయ చరిత్రలో ప్రత్యేక గుర్తింపు పొందాయని తెలిపారు. ఇందిరా గాంధీ గారి ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, రైతులు, మహిళలు, అణగారిన వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.ఆదివాసీ గిరిజనులకు భూములు పంచిన చరిత్ర ఇందిరా గాంధీ గారి ది అని అయన అన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, అందులో భాగంగా ప్రారంభిస్తున్న ఇందిరమ్మ బీమా పథకం ద్వారా ప్రజలకు సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ పథకం గురించి ప్రజలకు వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజర్ పాషా ,ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు అన్నపూర్ణ, జిల్లా కాంగ్రెస్ ఆఫీస్ ఇంచార్జ్ గౌలి సంజీవ్ కుమార . జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ మీర్జా ఇమ్రాన్ బేగ్ , జిల్లా కాంగ్రెస్ ఎస్సి విభాగం అధ్యక్షులు పరమేశ్వర్, లీగల్ సెల్ అధ్యక్షులు మంగేష్ దేవతడే, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దేవిదాస్ చారి,మావాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ ,జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ లు అక్తర్ అలీ, ,, సేవాదళ్ ఆఫ్సర్ ,పట్టణ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, వార్డ్ ప్రెసిడెంట్ లు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల బాధ్యులు, పార్టీ శ్రేణులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు జైదుపల్లి విద్యార్థి శివానంద్ ఎంపిక



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 18 (విజన్ ఆంధ్ర) : గ్రామీణ ప్రాంత విద్యార్థులను సానబెడితే ఆణిముత్యాలుగా విరాజి ల్లుతారనే నానుడిని నిజం చేసిన విద్యార్థి. ఉపాధ్యా యులు మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి క్రమశిక్షణతో శిక్షణ ఇస్తే ఆణిముత్యాల్లా ప్రకాశిస్తారు. చదివిన పాఠశాలకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి, జిల్లాకు, కనిపెంచిన తల్లిదుద్రులకు కీర్తిప్రతిష్టలు తెస్తారనడులో ఎలాంటి సందేహం ఉండదు. వికారాబాద్ మండల పరిధిలోగల జైదుపల్లి గ్రామానికి చెందిన తాళ్ళపల్లి గోపాల్ కుమారుడు తాళ్ళపల్లి శివానంద్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు (అండర్-17) ఎంపికయ్యాడు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి శివానంద్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు శివానంద్‌ను అభినందించారు.రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. శివానంద్ ఎంపిక పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ప్రకృతి సాగుతోనే రైతులకు భరోసా: కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 19 (విజన్ ఆంధ్ర)ప్రకృతి వ్యవసాయంతో పెట్టుబడి ఖర్చులు గణనీయంగా తగ్గి, వాతావరణ మార్పులను తట్టుకుని మెరుగైన దిగుబడులు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం బేలా మండలం చాంద్‌పల్లి గ్రామంలో సీపీఎఫ్ సంస్థ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై సూచనలు, సలహాలు అందజేశారు.ముందుగా సిపిఎఫ్ సహకారంతో దర్గాజీ అనే రైతు సాగు చేస్తున్న పంటలను, ఎరువు తయారీ, పంట నమోదును క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వ్యవసాయ విధానాల గురించి అధికారులను, రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యానవన పంటలతో పాటు పత్తిలోనూ జీవామృతం, నీమాస్త్రం వినియోగిస్తూ ప్రకృతి సాగు చేస్తున్న స్థానిక రైతులను అభినందించారు. జిల్లాలోని 30 క్లస్టర్లలో బయో రిసోర్స్ కేంద్రాలను ఏర్పాటు చేసి, ఒక్కో కేంద్రానికి రూ.లక్ష విలువైన పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి సాగు చేసే రైతులకు, వరద బాధితులకు ఉద్యానవన శాఖ ద్వారా పనస, మునగ, వెదురు మొక్కలను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో 35 నుంచి 36 శాతం వర్షపాతం లోటు నమోదైన నేపథ్యంలో, పంట నష్టంపై వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేస్తున్నారని వివరించారు. జిల్లాలోని 101 క్లస్టర్లలో సాగుతున్న ఈ ప్రక్రియకు రైతులు సహకరించి ఏఈఓల వద్ద వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నందున పత్తి తొలగించిన తర్వాత జొన్న, మొక్కజొన్నకు బదులుగా తక్కువ నీటితో త్వరగా పండే శనగ, పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఉద్యానవన పంటలను సాగు చేయాలని కోరారు. పంటల అనంతరం ఖాళీగా ఉన్న పొలాల్లో వీబీజీ రాంజీ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 125 రోజుల పని కల్పిస్తామని, దీనివల్ల ఏడాదికి రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఈ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి పంట కుంటలు, ఊటకుంటలు, పొలం బాటలు, ఇంకుడు గుంతలు, పశువుల తొట్టెలు, చెక్‌డ్యామ్‌లు నిర్మించుకోవాలని సూచించారు. బేలా మండలంలో త్వరలోనే కస్టమ్ హైరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. పత్తి ఏరివేత తర్వాత కట్టెలను కాల్చడం వల్ల భూసారం దెబ్బతింటుందని, వాటిని కాల్చకుండా పొలంలోనే కలియదున్నాలని రైతులకు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం రేపటి నుంచి ప్రారంభిస్తున్న 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం'లో 18 నుంచి 59 ఏళ్ల వయసు గల వారందరూ పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో నిర్వహించే శిబిరాలకు రేషన్ కార్డు, ఆధార్, మొబైల్ నంబర్‌తో హాజరై వివరాలు నమోదు చేయిస్తే రూ.5 లక్షల బీమా రక్షణ లభిస్తుందని చెప్పారు.అనంతరం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఏర్పాటు చేసిన స్టాల్ ను పరిశీలించి, ఫుడ్ సెక్యూరిటీ, కన్సర్వేషన్ ప్రాజెక్ట్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆ తదుపరి రైతును కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, డీహెచ్ఎస్ఓ దిలీప్ కుమార్, ఇంచార్జి డిఏఓ శ్రీధర్, ఎంపీడీఓ మహేష్ కుమార్, ఎంఆర్ఓ ప్రవీణ్ కుమార్, ఎంఏఓ సాయి తేజ రెడ్డి, శాస్త్రవేత్తలు, సర్పంచ్ కోరంగే మంగళ, సీపీఎస్ సంస్థ డైరెక్టర్ గిరిజా, సంస్థ ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, రైతులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో బీజేపి నాయకులపైనా అనుచిత వ్యాఖ్యలు చేసిన సిద్దు పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

ఖబర్దార్ సిద్దు అనుచిత వ్యాఖ్యలు చేసిన అతనిపై చర్యలు తీసుకోవాలి
ఎల్ది మల్లయ్య గౌడ్ పట్టణ బీజేపీ ఇంచార్జ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (విజన్ ఆంధ్ర):మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్దు అనే వ్యక్తిసోషల్ మీడియా వేదికగా బీజేపీ పార్టీ పైన నాయకులపైనా అనుచిత వ్యాఖ్యలు చేసిన సిద్దు అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ పట్టణ పార్టీ ఇంచార్జ్ ఎల్ది మల్లయ్య గౌడ్,పార్టీ నాయకులు బాలునాయక్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక టౌన్ సిఐ రఘుపతి రెడ్డి కి పిర్యాదు చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలని ఆసరాగా చేసుకుని సిద్దు అనే వ్యక్తి బీజేపీ పార్టీ హిందువుల పార్టీ అని ,మిగతా కులాలపై కక్ష సాధింపు విధానాన్ని అమలు చేస్తున్నారని మాట్లాడాన్ని ఖండించారు.ఆ వ్యక్తి వ్యాఖ్యల వల్ల సమాజంలో కులమతాల మధ్య ఘర్షణ జరిగేల ఉన్నాయని అతనిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిర్యాదులో పేర్కొన్నారు.నిరంతరం గిరిజన సామాజికవర్గాలతో పాటు బడుగు బలహీనవర్గాల కోసం పనిచేస్తున్న నేషనల్ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ని సైతం తమ ఉనికి కోసం విమర్శించడం సిగ్గుచేటని అన్నారు.బీజేపీ జిల్లా కార్యదర్శి దార ఇందుభారతిపై కూడ నీకు బుద్ధి ఉందా అని మాట్లాడడం దుర్మార్గం మన్నారు.వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఇందు భారతీ,మైనారిటీ మోర్చా రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు రేష్మా,ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సురేష్,సీనియర్ నాయకులు వలప దాస్ భద్రయ్య,26 వార్డు కౌన్సిలర్ శ్రీదేవి బాలునాయక్ పట్టణ ఉపాధ్యక్షుడు పెద్దబోయిన రవి యాదవ్ ,ప్రధాన కార్యదర్శి రవినాయక్ చుక్కల నరేష్

జనసురక్ష క్యాంపులో ఇద్దరు బాధిత కుటుంబాలకు 4 లక్షల బీమా పరిహారం అందజేత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19:(విజన్ ఆంధ్ర)కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని ఎ+దీ చిర్రకుంట బ్రాంచ్ మరియు =దీ× ఆర్థిక అక్షరాస్యత కేంద్రం (జఖీూ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జనసురక్ష క్యాంపులో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (ూవీజీజీడీ) ద్వారా ఇద్దరు బాధిత కుటుంబాలకు మొత్తం ?4 లక్షల బీమా పరిహారం అందజేశారు. ఒక్కొక్క నామినీకి ?2 లక్షల చొప్పున జిల్లా ాణవీ శ్రీ దీూ జనార్ధన్ గారి చేతుల మీదుగా బీమా చెక్కులను పంపిణీ చేశారు.వైరాగడే సుమిత్ర గారి నామినీ ఆమె సోదరి దుర్గే భూజకు, జాడే ముకాబాయి గారి నామినీ ఆమె భర్త జాడే హేమంత్‌కు బీమా పరిహారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోయాం పార్వతీబాయి, ఎ+దీ చిర్రకుంట బ్రాంచ్ మేనేజర్ జష్ణ. ప్రశాంత్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ సాయి పవన్, జఖీూ కౌన్సిలర్లు సంజీవ్, ప్రశాంత్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్కర్ూవీజీజీడీ, ూమీడీ బీమా పథకాలపై అవగాహన పెంచుకొని నమోదు చేసుకోవాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు

ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా లిమ్స్ ఆసుపత్రిలో చిన్నారులకు పండ్ల పంపిణీ చేసిన డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 19 (విజన్ ఆంధ్ర)భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ జాదవ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ వారికి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ దేశ ప్రజల సంక్షేమం, పేదల అభ్యున్నతి కోసం విశేష కృషి చేశారని గుర్తుచేశారు. ఆమె జయంతిని పురస్కరించుకుని పేదలకు, రోగులకు, చిన్నారులకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆమె ఆశయాలను స్మరించుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు.సమాజంలో పేదలు, నిరుపేదలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులకు మెరుగైన వైద్యం, పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు తోడ్పడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజాసేవకు, పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య , టీపీసీసీ మాజీ జనరల్ సెక్రెటరీ గంద్రత్ సుజాత, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి , మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ , జిల్లా కాంగ్రె

జాతీయస్థాయిలో సత్తా చాటాలి

ఖేలో ఇండియా గేమ్స్ వాల్పోస్టర్ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దీపక్ తివారి , అధికారులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (విజన్ ఆంధ్ర) : డిసెంబర్ 11 నుంచి 22 వరకు రాష్ట్రంలో నిర్వహించే ఖేలో ఇండియా జాతీయ క్రీడ ల్లో జిల్లాలోని యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. గురువారం కలెక్టరేట్లో ఖేలో ఇడియా జాతీయ స్థాయి క్రీడలకు సంబంధించిన లోగో, వాల్పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, ఖమ్మం, మహబూబ్నగర్, కరీంనగర్ పట్టణాల్లో జాతీయ యువజన క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, స్పో ర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జాతీయ క్రీడలపై విస్తృత ప్రచారం చేయాలని క్రీడల శాఖఅధికారికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా, జిల్లా యువజన క్రీడల అధికారి, ఎస్సీ,ఎస్టీ, బీసీ శాఖల అధికారులు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

గూడెంలో నూతన 33/11 కేవీ సబ్స్టేషన్ టెక్నికల్ ఛార్జ్

విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం

వినియోగదారులకు మెరుగైన సేవలు.



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19;(విజన్ ఆంధ్ర)విద్యుత్ మౌలిక సదుపాయాలను విస్తరిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా టీజీ ఎన్పీడీసీఎల్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ సబ్స్టేషన్ను గురువారం డైరెక్టర్ (ప్రాజెక్ట్స్)వి. మోహన్ రావు డైరెక్టర్ (ఆపరేషన్స్) టి .మధుసూధన్ టెక్నికల్గా ఛార్జ్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ 132 కేవీ కౌటాల సబ్స్టేషన్ నుంచి వచ్చే 33 కేవీ బెజ్జూర్ ఫీడర్కు అనుసంధానిస్తూ నిర్మించిన ఈ నూతన సబ్స్టేషన్ అందుబాటులోకి రావడం ద్వారా గూడెం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ పంపిణీ వ్యవస్థ మరింత పటిష్టం కానుందని పేర్కొన్నారు. స్థానికంగా పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సరఫరా సామర్థ్యం మెరుగుపడటంతో పాటు, లోడ్ను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలవుతుందని చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గృహ, వ్యవసాయ, వాణిజ్య విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు ఈ సబ్స్టేషన్ దోహదపడనుందని వివరించారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో మౌలిక సదుపాయాల విస్తరణ, నూతన సబ్స్టేషన్ల నిర్మాణం ద్వారా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్కు అనుగుణంగా సరఫరా వ్యవస్థను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్ వినియోగం పెరిగినా సమర్థవంతంగా ఎదుర్కొనేలా నెట్వర్క్ను బలోపేతం చేయడంపై సంస్థ ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్ఈ ఆపరేషన్స్ కుమురం భీం ఆసిఫాబాద్ జాడే ఉత్తమ్ , డీఈలు, ఏడీఈలు, ఏఈలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖేలో ఇండియా 8వ ఎడిషన్‌పై జిల్లావ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాలి-జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 19 (విజన్ ఆంధ్ర)ఖేలో ఇండియా 8వ ఎడిషన్ క్రీడా పోటీలపై జిల్లావ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించి, ప్రజల్లో ముఖ్యంగా యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ గోడం నాగేశ్‌తో కలిసి ఖేలో ఇండియా 8వ ఎడిషన్‌కు సంబంధించిన ప్రచార పోస్టర్లు, లోగోలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖేలో ఇండియా 8వ ఎడిషన్ నిర్వహణలో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం లభించడం గర్వకారణమన్నారు. ఈ నెల 15న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఖేలో ఇండియా ప్రచారానికి సంబంధించిన 'పాలోపిట్ట' లోగో, మస్కట్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు.జిల్లాలోని ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రచార పోస్టర్లు, బ్యానర్లు, కటౌట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. యువత, విద్యార్థులకు క్రీడల ప్రాధాన్యతను తెలియజేస్తూ వివిధ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.ఖేలో ఇండియా కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ప్రతిభను వెలికితీసి, యువ క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందించేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బి. అనూష, ప్రజాప్రతినిధులు, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారులు దయానంద్, పార్థసారథి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు, యువత లో ఫలాన శక్తిని పెంపొందించడం లో గ్రంథాలయాలు ఏర్వాటు

మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 19 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 51వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు, యువతలో పఠనాసక్తిని పెంపొందించడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానం, ఆలోచనా శక్తి, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని తెలిపారు. నేటి ఆధునిక డిజిటల్ యుగంలో కూడా పుస్తక పఠనానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, విద్యార్థులు ప్రతిరోజూ కొంత సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించాలని సూచించారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులతో గ్రంథాలయ ప్రాంగణంలో నిర్వహించిన రంగుల పోటీ (ముగ్గుల) పోటీలను ఆమె అభినందించారు. ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు కళాత్మక ఆలోచనలు, సృజనాత్మకతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. చదువుతో పాటు సాంస్కృతిక, కళా రంగాల్లోనూ విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంచేందుకు, వారి ప్రతిభను ప్రోత్సహించేందుకు గ్రంథాలయ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య , సుజాత మేడం, అన్నపూర్ణ , గ్రంథాలయ కార్యదర్శి సురేష్ బాబు గ్రంథాలయ అధికారులు, సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలకు యువత క్యూ

సాయి వైకుంఠ ట్రస్ట్ జాబ్ మేళాకు విశేష స్పందన

15 కంపెనీలు.. 1500 ఖాళీలు..

300 మంది నిరుద్యోగుల హాజరు



ఆదిలాబాద్: బ్యూరో నవంబర్ 19 (విజన్ ఆంధ్ర) ఉద్యోగ వేటలో ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సాయి వైకుంఠ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. వివిధ రంగాలకు చెందిన 15 కంపెనీలు పాల్గొని 1500 ఉద్యోగ ఖాళీలను అందుబాటులో ఉంచగా, ఉద్యోగాల కోసం సుమారు 300 మంది నిరుద్యోగ యువత హాజరై తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు, 150 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా పాల్గొన్న డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ కలిమ్ అహ్మద్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో సాయి వైకుంఠ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రవికిరణ్‌యాదవ్ నిరుద్యోగ యువతి యువకులకొరకు మల్టి నేషనల్ కంపెనీల తో జాబ్ మేళ నిర్వయించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తునందుకు డాక్టర్ రవికిరణ్ యాదవ్ ను అభినందించారు , యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.జాబ్ మేళాలో సెల్ ఫోన్ తయారీ ఫ్యాక్ట్రాన్ , ఓరియంట్ ఎలక్ట్రికల్ , రుచిత , ప్రీమియర్ ఇంజనీరింగ్ కంపెనీల ప్రతినిధులు ,అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలు, అనుభవాన్ని పరిశీలించి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఉద్యోగాల కోసం వచ్చిన యువత తమకు నచ్చిన కంపెనీల వద్ద వివరాలు నమోదు చేసుకుని ఎంపిక ప్రక్రియలో పాల్గొన్నారు. ఉద్యోగ అవకాశాల కోసం ఒకే వేదికపై పలు కంపెనీలు అందుబాటులోకి రావడంతో యువతకు ఎంతో సౌలభ్యం కలిగింది.నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలు చూపుతూ, కంపెనీలకు అవసరమైన మానవ వనరులను అందించే వారధిగా సాయి వైకుంఠ ట్రస్ట్ చేపట్టిన జాబ్ మేళా నిలిచిందికార్యక్రమం లోడిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ ఖలీమ్ అహ్మద్ ,సుపరడెంట్ రోహిల్ , మాస్టర్ హోమియోపతి స్టాఫ్ ,ట్రస్ట్ టీచర్స్ ,ట్రస్ట్ ప్రతినిధులు సళ్ళ విజయబాబు , నర్రా నవీన్ , డా.కావటి రమేష్, కాల్వ మహేందర్ , మట్టా శ్రీనివాస్ , డా.వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు..

ఇందిరమ్మ ప్రభుత్వంలో అర్హులైన పేదలకు పెన్షన్ల పంపిణీ



వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్19(విజన్ ఆంధ్ర) ;–వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలోని గోరుగుట్ట తండా గ్రామంలో ఇందిరమ్మ ప్రభుత్వంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ పథకాలను అందజేశారు. ఈ సందర్భంగా లిగోరు గుట్ట తండా గ్రామ సర్పంచ్ బానోతు విజయలక్ష్మి భాస్కర్ నాయక్ మాట్లాడుతూలి.. ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన పేద కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని తెలిపారు. పెన్షన్ డబ్బులు వారి రోజువారీ అవసరాలకు, మందులు మరియు ఇతర ఖర్చులకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, గ్రామ ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, గ్రామ పార్టీ అధ్యక్షులు ముఖ్య వినోద్ కుమార్, యువ నాయకులు, అంగన్వాడి టీచర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

ఎల్నినో పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్19(విజన్ ఆంధ్ర) ;–వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పర్వతగిరి పాఠశాల విద్యార్థినీ ,విద్యార్థులచే ఉపాధ్యాయ బృందం ఎల్ నినో కారణంగా విద్యార్థులు అలవర్చుకోవలసిన నీటి పొదుపు మరియు నీటి సంరక్షణ కొరకు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిరోజు ప్రార్థన సమయంలో విద్యార్థులు నీటి వృధాను ఏ విధంగా అరికట్టాలో మరియు ఏ విధంగా నీటిని సంరక్షించుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు లలితా దేవి, సుభాషిని, రామస్వామి, నవీన్ కుమార్, ప్రసాద్, కిషన్ మరియు ప్రీ ప్రైమరీ మౌనిక, మాధవి, ఆఫీస్ సబార్డినేట్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలలో 100 శాతం మౌలిక సదుపాయాల కల్పన దిశగా చర్యలు

–జిల్లా కలెక్టర్ కె. హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19:(విజన్ ఆంధ్ర)ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు 100 శాతం మౌలిక సదుపాయాల కల్పన దిశగా ప్రధానోపాధ్యాయులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ తో కలిసి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సర్వ శిక్ష ఎం ఐ ఎస్, సి ఆర్ పి, సి సి ఓ లకు ఏర్పాటు చేసిన యు డైస్ అవగాహన/శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ, గురుకుల పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు 100 చేత మౌలిక సదుపాయాల కల్పన దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, మరుగుదొడ్లు, కనీస మౌలిక వసతుల కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. యు డైస్ పోర్టల్ లో పాఠశాల భవనము, గదులు, విద్యార్థుల వివరాలు, ప్రవేశాల నమోదు, వయసు, తరగతి, ఆధార్, ఆపార్ వివరాలు, ఉపాధ్యాయుల వివరాలు, సర్వీసు, అర్హత, పోస్టింగ్ ప్రదేశాల వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన అందించాలని తెలిపారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధన, మౌలిక సదుపాయాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి శ్రీ పాఠశాలలు, సర్వ శిక్ష అభియాన్ లో భాగంగా వచ్చిన నిధులను కనీస వసతుల కల్పనకు ఖర్చు చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తప్పులకు తావివ్వకుండా 'ఇందిరమ్మ బీమా' నమోదు

ఎడిట్ ఆప్షన్ లేనందున అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 19 (విజన్ ఆంధ్ర)ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల నమోదు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం అమలుపై గురువారం బేలా మండల ఎంపిడిఓ కార్యాలయం నుండి జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ భీమా పథకం ఆన్‌లైన్‌లో వివరాలు సమర్పించిన తర్వాత 'ఎడిట్' (సవరణ) ఆప్షన్ ఉండదని, డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఏమాత్రం తప్పులు జరగకుండా వివరాలు నమోదు చేయాలని స్పష్టం చేశారు. పొరపాట్లు జరిగితే భవిష్యత్తులో లబ్ధిదారులకు బీమా క్లెయిమ్ అందడంలో ఇబ్బందులు తలెత్తుతాయని హెచ్చరించారు.శిబిరాలు ప్రారంభించే ముందే లాగిన్లతో తప్పనిసరిగా టెస్ట్ రన్ నిర్వహించి, గ్రామ పంచాయతీలు, మండలాల పేర్లు సరిగ్గా కనిపిస్తున్నాయో లేదో సరిచూసుకోవాలని సూచించారు. ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే తక్షణమే తెలియజేయాలనీ, నెట్‌వర్క్ సమస్య ఉన్న గ్రామాల్లో కాకుండా, తొలుత నెట్‌వర్క్ అందుబాటులో ఉన్న పంచాయతీల్లో శిబిరాలు ప్రారంభించి, సోమవారం నాటికి పూర్తిస్థాయిలో నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. పెద్ద పంచాయతీలు, పట్టణ వార్డుల్లో రద్దీని నివారించేందుకు రెండు, మూడు చోట్ల శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల ప్రింట్ అవుట్లు, స్కానింగ్ అవసరం లేదని, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్ లేదా మొబైల్ యాప్ ద్వారా వివరాలు నమోదు చేసి పీడీఎఫ్ రూపంలో భద్రపరుచుకోవచ్చని వివరించారు. అయితే ప్రతి శిబిరంలో 'క్యాంప్ లెవల్ రిజిస్టర్'ను పక్కాగా నిర్వహించి, ట్రాన్సాక్షన్ ఐడీ, ఎఫ్ఎస్సీ నంబర్, లబ్ధిదారు, నామినీ వివరాలతో పాటు లబ్ధిదారు, క్యాంప్ అధికారి, సూపర్‌వైజర్ సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. కుటుంబానికి ఆధారమైన 18 నుంచి 59 ఏళ్ల వయసు గల వ్యక్తిని అర్హుడిగా గుర్తించాలని, వారికి ఇప్పటికే రైతు బీమా లేదా ఇతర ప్రభుత్వ బీమా పథకాలు ఉన్నాయో లేదో పక్కాగా నిర్ధారించుకుని నమోదు చేయాలన్నారు. మీసేవ కేంద్రాలను సైతం వినియోగించుకోవచ్చని, ఈ సేవలకు లబ్ధిదారుల నుంచి ఎలాంటి రుసుము వసూలు చేయకూడదని తేల్చిచెప్పారు. అర్హులై ఉండి పెండింగ్ రేషన్ కార్డు కుటుంబాల దరఖాస్తులను పరిష్కరించి అందజేయాలని, కార్డులు మంజూరు చేయాలని ఆదేశించారు. పీవీటీజీ ఆవాసాల్లో బీమా శిబిరాలతో పాటే ఆధార్, నివాస ధ్రువీకరణ పత్రాల జారీని అనుసంధానం చేయాలని సూచించారు. డేటా ఎంట్రీ కోసం శిక్షణ పొందిన ఆపరేటర్లతో పాటు డిజిటల్ క్రాప్ సర్వే వాలంటీర్ల సేవలను వినియోగించుకోవాలని, ప్రభుత్వం పంపిన నమూనా బ్యానర్లు, పోస్టర్లను మాత్రమే ఎలాంటి మార్పులు చేయకుండా ప్రదర్శించాలని పేర్కొన్నారు. జడ్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కౌంటర్, కాల్ సెంటర్ నంబర్లపై విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రు, ఎస్.రాజేశ్వర్, ఐటీడీఏ పీవో మంద మకరందు, సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, బేలా మండల ప్రత్యేక అధికారి మనోహర్, ఎంపిడిఓ మహేష్ కుమార్, ఏంఆర్ఓ ప్రవీణ్ కుమార్ లతో పాటు అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఏంపిఓలు, మండల స్థాయి సూపర్ వైజర్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ వార్డు అధికారులు, సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు పేదల ఆత్మ బంధువు ఇందిరా

వర్ధన్నపేట మాజీ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19(విజన్ ఆంధ్ర) ;–భారతదేశ తొలి మహిళ ప్రధాన మంత్రి ఉక్కు మహిళగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన దివంగత శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో వారి స్వహ గృహం నందు కేకు కట్ చేసి వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా లివర్దన్నపేట మాజీ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్యలి మాట్లాడుతూ ఇందిరా గాంధీ 1917 నవంబర్ 19న జన్మించడం జరిగింది భారతదేశ రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన ఇందిరా గాంధీ దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం విశేష కృషి చేశారు ధైర్యసాహసలకు దృడమైన నాయకత్వనికి ప్రతిగా నిలిచి ప్రపంచ వ్యాప్తంగా ఐరన్ లేడీ ఆఫ్ ఇండియా గా ఖ్యాతి పొందారు.దేశం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పని చేసిన ధైర్యాశాలి ఇందిరా గాంధీ, ఆమె చూపిన మార్గం అమలు చేసిన సంక్షేమ విధానాలు నేటికీ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి దేశం ఎన్నో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్న సమయములోను ధైర్యంగా నిర్ణయాలు తీసుకున్న నాయకురాలు.బ్యాంకుల జాతీయకరణ, రాజబరణాల రద్దు 20 సూత్రాల కార్యక్రమం కీలక నిర్ణయాలతో దేశ ఆర్థిక, సామజిక రంగాల్లో ఆమె అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు పేదలు బడుగు, బలహీన వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందించాలన్న లక్ష్యంతో ఆమె అమలు చేసిన పథకాలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు ఆమె ఆశయాలు సంక్షేమ విధానాల స్ఫూర్తితోనే తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం పాలన కోన సాగుతుంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొండేటి మధుకర్లి, కాట్రియాల వార్డు మెంబర్ ఏలికట్టే రాజుకాట్రియాల ఇందిరమ్మ కమిటీ మెంబర్ తాటికాయల కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు దుప్పెల్లి రాజు, ఇటికలా రాజు బొమ్మగాని సంపత్ గౌడ్, గండు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

టీ ఆర్ ఎస్ పార్టీ లో పలువురు మహిళా నాయకుల చేరిక



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19:(విజన్ ఆంధ్ర) టీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కిర్మీళ్ళ వినోద్ చారి అధ్యర్యంలో గురువారం పలువురు మహిళా నాయకులు నాయకురాలు టీ ఆర్ ఎస్ పార్టీ లో చేరారు.వారికి పార్టీ ఖండవ కప్పి ఆహ్వానించారు. పార్టీ లో చేరిన వారిలో కాగాజ్ కు దుర్గం రేవతి,కెరమెరికి చెందిన రాంటెంకి అక్షర తోపాటు పలువురు మహిళా నాయకులు చేరారు,రెబ్బెన మండలంలో గురువారం పలు గ్రామాల్లో కలవకుంట్ల కవితమ్మ పెట్టిన నూతన పార్టీ తెలంగాణ రక్షణ సేన గురించి రెబ్బెన మండలంలోని రాజారాం,చిలుక మారిగూడ తోపాటూ పలు గ్రామాల్లో పార్టీ ప్రచారం పరిచయం చేయడం జరిగింది.జిల్లా అధ్యక్షులు కిర్మిల్లా వినోద్ చారి , రాష్ట్ర నాయకులు కావేటిఅనోహర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశోక్,రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఉప్పరి నగేష్, ఆదివాసి జిల్లా అధ్యక్షులు కొట్నాకా కిషన్,టైగర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెందోర ధర్ము, గిరిజన సంఘం నాయకుడు వినోద్,తిరుపతి, మహిళా సంఘం నాయకులు రంటేంకి అక్షర,దుర్గం రేవతి తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎం ఆసుపత్రిలోని వివిధ వైద్య విభాగాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారదరోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్19(విజన్ ఆంధ్ర) ;–వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద గురువారం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించి, వివిధ వైద్య విభాగాల్లో అందిస్తున్న సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా నవజాత శిశు సంరక్షణ విభాగం , అసంక్రమిత వ్యాధుల చికిత్స వార్డు వృద్ధుల సంరక్షణ విభాగం పోషకాహార పునరావాస కేంద్రం జిల్లా ప్రారంభ జోక్య కేంద్రం లను సందర్శించారు.ఆయా విభాగాల్లో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, చికిత్సా విధానాలు, నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి, సంబంధిత వైద్యులు, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్లను సైతం తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని అన్ని వైద్య విభాగాల సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని, పేషెంట్ బెడ్ షీట్లు ఎప్పటికప్పుడు శుభ్రమైన బెడ్ షీట్లు మార్చాలని కలెక్టర్ సూచించారు.ఎంజీఎం లో అందుతున్న వైద్యం గురించి లపేషెట్లను అడిగి తెలుసుకున్నారు ప్రతి ఆరోగ్య సూచికలో బోర్డులలో మెరుగైన ప్రగతి సాధించేలా అధికారులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఆసుపత్రి పరిసరాలు, వార్డులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు.భద్రత సిబ్బంది నిర్లక్ష్యం పై అసహనం వ్యక్తం చేశారు.. భద్రతా సిబ్బంది విధి నిర్వహణలో నిబద్ధత కలిగి ఉండాలని అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజారెడ్డి, ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్షిక తనిఖీలో భాగంగా కల్వకుర్తి డీఎస్పీ ఆఫీస్ మరియు ఉర్కొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్,



నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో (విజన్ ఆంధ్ర): నవంబర్ 19 ,ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ (ఐపీఎస్) కల్వకుర్తి సబ్ డివిజన్ ఆఫీస్ ను మరియు ఉర్కొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరిసరాలను పరిశీలించి, ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను సూచించారు. స్టేషన్‌కు వచ్చే బాధితులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని, వారు ఇచ్చే ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి,పారదర్శక విచారణ ద్వారా సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. డయల్ 112 ద్వారా వచ్చే కాల్స్ పై త్వరితగతిన స్పందిస్తూ, బాధితులకు సకాలంలో సహాయం అందించాలని బ్లూ కోర్ట్ సిబ్బందికి సూచించారు.అలాగే స్థానిక రౌడీషీటర్ల వివరాలను అడిగి తెలుసుకొని వారి కదలికలపై నిరంతర నిఘా మరియు పర్యవేక్షణ ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో విధులు నిర్వర్తించే విలేజ్ పోలీస్ ఆఫీసర్లు తమ పరిధిలోని గ్రామాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనిపిలుపునిచ్చారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్, సైబర్ క్రైమ్ వారియర్, సీసీటీవీ ఇంచార్జ్ మరియు ఇతర సిబ్బంది పనితీరును సమీక్షించి వారి విధులకు సంబంధించిన పలు సూచనలు చేశారు. స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకుంటూ, ఎలాంటి కేసులు పెండింగ్‌లో ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీలో పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల భద్రత, సిబ్బంది కనబరిచిన క్రమశిక్షణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ సిబ్బందిని ప్రత్యేకంగాఅభినందించారు. ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసు వ్యవస్థ మరింత బలోపేతంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా డా. సంగ్రామ్ సింగ్జిపాటిల్ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి డిఎస్పి సాయి వెంకట్ రెడ్డి, కల్వకుర్తి సీఐ భీమ్ కుమార్ ఉరుకొండ ఎస్సై రమాదేవి తో పాటు కల్వకుర్తి సబ్ డివిజన్ కింద ఉన్న ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది...

పర్వతగిరిలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



వరంగల్ :–వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మండల కేంద్రంలో భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి, పీఏసీఎస్ చైర్మన్లు పిన్నింటి అనిల్ రావు, అత్తి కుమారస్వామి, పర్వతగిరి సర్పంచ్ చిదురు శంకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి, మహిళా సాధికారతకు ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని, ప్రతి ఒక్కరూ ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారుఇందిరమ్మ ఆశయాల బాటలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం!.ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మరో చారిత్రాత్మక సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టిందని నాయకులు పేర్కొన్నారు. సిద్దిపేట వేదికగా ప్రారంభిస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు భరోసా కల్పించే గొప్ప కార్యక్రమమని అన్నారు. ఈ పథకాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రివర్గానికి, స్థానిక ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతకుంట్ల అనిత, రమేష్, ఏబీ తండా సర్పంచ్ కిషన్ నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నరెడ్ల సంతోష్, సోమారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చౌద సుధాకర్, వార్డు సభ్యులు, ఏఎంసీ డైరెక్టర్ గొడుగు భిక్షపతి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, పీఏసీఎస్ డైరెక్టర్లు నరెడ్ల సూరయ్య, బోట్ల మహేంద్ర, మాజీ జెడ్పీ కో–ఆప్షన్ సభ్యులు మహమ్మద్ సర్వర్, మాజీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగులు, వయోవృద్ధుల సంఘాలు శాఖలో నమోదు చేసుకోవాలి

ఈ నెల 23వ తేదీలోపు వివరాలు సమర్పించాలి --జిల్లా సంక్షేమ అధికారి డి. సునంద

గద్వాల నవంబర్ 19 గద్వాల జిల్లాలోని దివ్యాంగులు, వయోవృద్ధుల సంఘాలు తమ సంస్థలను సంబంధిత సంక్షేమ శాఖలో అధికారికంగా నమోదు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి డి. సునంద సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ చేపట్టినట్లు గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. సంఘాల రిజిస్ట్రేషన్ ధ్రువీకరణ పత్రాల ప్రతులు, సంఘ కార్యవర్గ సభ్యులు, ఇతర సభ్యుల జాబితాతో పాటు అవసరమైన వివరాలను గద్వాలలోని జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి కార్యాలయంలోని గది నంబర్ +–33లో ఈ నెల 23వ తేదీలోపు సమర్పించాలని కోరారు. శాఖలో అధికారికంగా నమోదు చేసుకున్న సంఘాలకు ప్రభుత్వం నిర్వహించే సమన్వయ సమావేశాలు, వివిధ సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించనున్నట్లు తెలిపారు. కావున జిల్లాలోని దివ్యాంగులు, వయోవృద్ధుల సంఘాల ప్రతినిధులు నిర్ణీత గడువులోగా తమ వివరాలను సమర్పించి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆమె సూచించారు. మరిన్ని వివరాల కోసం సంబంధిత జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవోపేతంగా ప్రారంభమైన "శ్రీమద్ భాగవత కథా ప్రవచనం"

భాగవత శ్రవణం, భక్తికి మార్గం, మానవ జీవితానికి పరమార్థం : స్వామి గోవింద్ దేవ్ గిరి జీ మహారాజ్



హైదరాబాద్ నవంబర్ 2026, : భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని, ధార్మిక విలువలను ప్రజలలో పెంపొందించే మహోన్నత సంకల్పంతో శ్రీమద్ భాగవత కథా ప్రవచన సప్తాహ మహోత్సవం పరమపూజ్య స్వామి గోవింద్ దేవ్ గిరి జీ మహారాజ్ దివ్య ప్రవచనామృతం, మంత్రాలయం కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన "మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి" పవిత్ర సన్నిధిలోని మంత్రాలయం దేవస్థానం ప్రాంగణం (వేదవ్యాస ధామ్) వేదికగా ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవోపేతంగా ప్రారంభమైంది. 2026 నవంబర్ 18వ తేదీ నుంచి నవంబర్ 24వ తేదీ వరకు ఏడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించబడుతోన్న ఈ పవిత్ర భాగవత జ్ఞానయజ్ఞానికి పరమపూజ్యుడు, ప్రఖ్యాత ఆధ్యాత్మిక ప్రవచనకర్తలు స్వామి గోవింద్ దేవ్ గిరి జీ మహారాజ్ హాజరై ప్రారంభించారు. స్వామి గోవింద్ దేవ్ గిరి జీ మహారాజ్ తన అమృతవాణితో భక్తులకు శ్రీమద్ భాగవత మహాపురాణంలోని ఆధ్యాత్మిక తత్వాలను, భగవంతుని లీలావిశేషాలను, భక్తి మార్గంలోని విశిష్టతను భక్తులకు తన ప్రవచనాల ద్వారా జ్ఞానాన్ని, వెలుగును అందిస్తునన్నారు. శ్రీమద్ భాగవతం భారతీయ సనాతన ధర్మ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మహాపురాణం అని, భగవంతునిపై అచంచలమైన భక్తి, ధర్మబద్ధమైన జీవనం, నిస్వార్థ సేవ, మానవతా విలువలు, ఆత్మజ్ఞానం వంటి ఉన్నతమైన జీవన సూత్రాలను భాగవతం అందరికీ బోధిస్తుందన్నారు. భగవాన్ శ్రీకృష్ణుని దివ్య చరిత్ర, భక్త ప్రహ్లాదుడు, ధ్రువుడు వంటి మహాభక్తుల ఆదర్శ జీవితం, భగవంతునిపై సంపూర్ణ శరణాగతి, భక్తి యొక్క మహిమ వంటి అంశాలు మానవ జీవితానికి ఆధ్యాత్మిక మార్గదర్శకత్వాన్ని అందిస్తాయని భక్తులకు స్వామి గోవింద్ దేవ్ గిరి జీ మహారాజ్ తెలియజేశారు. నేటి ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళనలు, కుటుంబ, సామాజిక సమస్యల మధ్య మానవుడు ప్రశాంతతను, మనోనిగ్రహాన్ని, జీవితానికి సరైన దిశను పొందడానికి ఆధ్యాత్మిక జ్ఞానం ఎంతో అవసరం అని తెలిపారు. ఈ నేపథ్యంలో శ్రీమద్ భాగవత ప్రవచనాలు వ్యక్తిగత జీవితంలో సద్గుణాలను పెంపొందించడంతో పాటు కుటుంబ వ్యవస్థలో ప్రేమ, ఐక్యత, పెద్దల పట్ల గౌరవం, సమాజంలో ధర్మబద్ధమైన ఆలోచనలను పెంపొందించడానికి దోహదపడతాయని స్వామి గోవింద్ దేవ్ గిరి జీ మహారాజ్ భక్తులకు తెలియజేశారు. కార్యక్రమ నిర్వాహకుడు హరినారాయణ వ్యాస్ జీ ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, ఏడు రోజుల భాగవత జ్ఞానయజ్ఞం ద్వారా భక్తులలో భగవద్భక్తి, సనాతన ధర్మంపై అవగాహన, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవభావం మరింత పెంపొందించాలనే ప్రధాన ఉద్దేశ్యంతో ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు, ఆధ్యాత్మిక సాధకులు, యువత, మహిళలు, కుటుంబ సభ్యులు, సనాతన ధర్మాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరమపూజ్య స్వామీజీ వారి దివ్య ప్రవచనామృతాన్ని ఆలకించి, శ్రీమద్ భాగవత జ్ఞానామృతాన్ని ఆస్వాదించి భగవంతుని కృపకు పాత్రులు కావాలని తెలియజేసారు.

రైతులకు సబ్సిడీ పథకాలపై అవగాహన కార్యక్రమం ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ దొంగ్రి రాధాబాబు



కాగజ్‌నగర్, నవంబర్ 19విజన్ ఆధ) జగన్నాథపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రైతులకు ఆరుతడి పంటలు, కూరగాయల సాగుపై ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ రంగంలో రైతులు మరింత అభివృద్ధి సాధించడంతో పాటు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందేలా ప్రభుత్వం అందిస్తున్న వివిధ రాయితీ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా రైతులకు ఆరుతడి పంటల సాగు విధానాలు, కూరగాయల సాగులో పాటించాల్సిన మెళకువలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. పంటల సాగులో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఆరుతడి పంటలు, కూరగాయల సాగుపై కూడా దృష్టి సారించాలని తెలిపారు. తద్వారా వ్యవసాయంలో ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలు ఉంటాయని వివరించారు. రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాల వివరాలను తెలుసుకొని అర్హులైన ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొంగ్రి రాధాబాబు, ఉపసర్పంచ్ మహేందర్, ఏఈఓ, సృజనతో పాటు గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని వార్డు పేర్కొన్నారు.

చింత నెక్కొండలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు మరియు చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

వరంగల్ జిల్లా ;విజన్ ఆధ)–వరంగల్ జిల్లా కేంద్రంలో పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ గ్రామంలో దివంగతమాజీ ప్రధాని,ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ గాడుదుల రమేష్ యాదవ్ ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని లివర్దన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజ్ ఆదేశాల మేరకు అర్హులైన చేయూత పెన్షన్ దార్లకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గాడుదుల రమేష్ యాదవ్ మాట్లాడుతూ మన భారతదేశ తొలి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అని,తన జీవితాన్ని దేశ సేవకై అంకితం చేశారని,ఆమె ఆశయ సాధనలో మనమంతా నడవాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చాడు.ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ పేరు మీదుగా ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు రూ. 5 లక్షల ఇందిరమ్మ బీమా పథకంలి తీసుకువచ్చారని అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ రమేష్, ఉప సర్పంచ్ పేరాల కవిత దేవేందర్ రావు, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు దబ్బేట నర్సయ్య, పీఏసిఎస్ డైరెక్టర్ ఓరుగంటి శ్రీనివాస్, వార్డు మెంబర్లు ఎద్దు గణేష్,తూర్పాటి గణేష్,లాకర్ రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెవులపల్లి చలపతిరావు, కాంగ్రెస్ సోషల్ మీడియా దబ్బేట కరుణాకర్,పార్టీ కార్యకర్తలు,చేయూత పెన్షన్ దారులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

కూకట్‌పల్లిలో వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్,



మేడ్చల్ మల్కాజ్గిరి విజన్ ఆధ):అయ్యప్ప స్వామి నామస్మరణతో కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. స్థానిక శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం రాత్రి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనయుడు సందీప్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన 18 కలశాల మహా పడిపూజ కనుల పండువగా, భక్తిపారవశ్యంతో సాగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ముఖ్య అతిథులుగా హాజరై అయ్యప్ప స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాన్యశ్రీ అరుణ్ గురు స్వామి దివ్య ఆశీస్సులతో, మాన్యశ్రీ తుమ్మలగుంట రామచంద్ర ప్రసాద్ గురు స్వామి మంగళ శాసనాలతో, అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు యోగేశ్వర శర్మ వేద మంత్రోచ్ఛారణల నడుమ సంప్రదాయబద్ధంగా మహా పడిపూజ నిర్వహించారు. ప్రత్యేక పూజలు, భక్తి గీతాలు, దీపాలంకరణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అయ్యప్ప దీక్షలో ఉన్న స్వాములు ఇరుముడులతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. 'స్వామియే శరణం అయ్యప్ప' అనే శరణుఘోషతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.కూకట్‌పల్లి నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది అయ్యప్ప భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు భక్తజన సంద్రంగా మారాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా ముగిసింది. పడిపూజ అనంత అయ్యప్ప స్వాములకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జర్నలిస్టు తోట సుధాకర్ కు ఉత్తమ ప్రతిభా పురస్కారం

హనుమకొండ, : (విజన్ ఆధ)హనుమకొండకు చెందిన సీనియర్ జర్నలిస్టు, ప్రజాపక్షం జిల్లా ప్రతినిధి తోట సుధాకర్ కు మరోసారి ఉత్తమ ప్రతిభా పురస్కారం లభించింది. ప్రజాపక్షం దినపత్రిక 8వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్ లోని బంజ్లగూడలో గల ప్రజాపక్షం పత్రిక కార్యాలయంలో జరిగిన వార్షికోత్సవ సభలో జర్నలిస్టుగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను నగదు రివార్డుతో పాటు మెమెంటో, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి తోట సుధాకర్ ను సన్మానించి అభినందనలు తెలిపారు. నవచేతన విజ్ఞాన సమితి చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాపక్షం సంపాదకులు మక్కెన సుబ్బారావు, సిఐఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, నవచేతన విజ్ఞాన సమితి కార్యదర్శి బిఎస్ఆర్ మోహన్ రెడ్డి, కోశాధికారి ఉజ్జిని రత్నాకర్ రావు, నవచేతన గవర్నింగ్ బాడీ సభ్యులు కలవేన శంకర్,బొమ్మగాని ప్రభాకర్, నేదునూరి జ్యోతి, వివిఎస్ బోస్, ప్రజాపక్షం జనరల్ మేనేజర్ (యాడ్స్) వి. మదన్, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ బి. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డబ్బాలో నూతన చేయూత పెన్షన్ల ప్రొసీడింగ్స్ పత్రాల పంపిణీ అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందేలా కృషి: సర్పంచ్ సంతోష్



చింతలమానేపల్లి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామంలో నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ల ప్రొసీడింగ్స్ పత్రాలను స్థానిక సర్పంచ్ సంతోష్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా, బాలల పరిరక్షణ సమితి చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సంతోష్ ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆసరా చేయూత పెన్షన్లు నిరుపేదలకు ఎంతో భరోసానిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన నిరుపేదలకు పెన్షన్లు ఆర్థికంగా ఎంతో తోడ్పాటునందిస్తాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ అర్హుల సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటానని తెలిపారు. నూతనంగా పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, సర్పంచ్ సంతోష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు అంగోలా చిలుకయ్య, సుక్దేవ్, శ్రీనివాస్, గ్రామ పెద్దలు, యువ నాయకులు దుర్గం విజయ్, సంతోష్, రవి, నాయకులు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ యాదవ్, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి ప్రభుత్వ అండ రాజకీయాలకు అతీతంగా పథకాల అమలు సాగాలి మహేందర్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి లో 72,333 కొత్త పింఛన్లు,



మేడ్చల్ మల్కాజిగిరిరాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి ప్రభుత్వ అండగా నిలుస్తుందని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వివాదాలు, విమర్శలకు తావు లేకుండా సాగాలని మహేందర్ రెడ్డి తెలిపారు. మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి నియోజకవర్గంలో మహేందర్ రెడ్డి పర్యటించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, , డిప్యూటీ కమిషనర్ సఖియా సుల్తానా తదితరులతో కలిసి కొత్తగా మంజూరైన 2,075 మంది లబ్ధిదారులకు వివిధ పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి లో 72,333 కొత్త పింఛన్లు కొత్తగా ప్రభుత్వం మంజూరు చేసిందని మహేందర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో అల్వాల్ 821మందికి, మౌలాలిలో 1,0 48 మందికి, మల్కాజిగిరిలో 8,48 మందికి కొత్త పెన్షన్లు మంజూరైనాయని వివరించారు. మేడ్చల్ జిల్లాలో 25వేల 552 మందికి, రంగారెడ్డి జిల్లాలో 32, 065 మందికి, వికారాబాద్ జిల్లాలో 14,716 మందికి కొత్త చేయూత పెన్షన్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రతీ కుటుంబానికి ఎదో ఒక పథకం అందేలా కృషి చేస్తున్నారని తెలిపారు. ఇంకను పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు ,కొత్త రేషన్ కార్డులు మంజూరు కానీ వారు ఆందోళన చ

ఎయిడ్స్ నియంత్రణలో జిల్లా సాధించిన ప్రగతి అభినందనీయం

- సురక్షిత్ కేటగిరీలో రాష్ట్రంలోని 20 జిల్లాల్లో గద్వాలకు స్థానం

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల నవంబర్ 19 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లాలో హెచ్ఐవీ/ఎయిడ్స్ నియంత్రణ, నివారణ కార్యక్రమాల అమలులో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది కనబరిచిన పనితీరు అభినందనీయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రశంసించారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (ఎన్ఏసిఓ) నిర్దేశించిన 95-95-95 లక్ష్యాల సాధనలో గణనీయమైన ప్రగతి కనబరిచి, జోగులాంబ గద్వాల జిల్లా సురక్షిత్ కేటగిరీలో గుర్తింపు పొందిన నేపథ్యంలో, నాకో డిప్యూటీ డైరెక్టర్ మేఖల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గురువారం ఐడీఓసీలో జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాకో ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మాన్ సమరోహ్ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సురక్షిత్ కేటగిరీకి ఎంపికైన 20 జిల్లాల్లో జోగులాంబ గద్వాల జిల్లా చోటు సంపాదించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ గుర్తింపు జిల్లా యంత్రాంగం, వైద్య ఆరోగ్యశాఖ, ఎయిడ్స్ నియంత్రణ విభాగం అధికారులు, ఐసీటీసీ, ఏఆర్టీ, సీఎస్‌సీ కేంద్రాలు, స్వచ్ఛంద సంస్థలు, సంబంధిత సిబ్బంది సమష్టి కృషి, సమన్వయంతో సాధ్యమైందని తెలిపారు. సాధించిన విజయంతో సంతృప్తి చెందకుండా ఇదే స్ఫూర్తితో హెచ్ఐవీ వ్యాప్తి నివారణ, విస్తృత స్థాయిలో పరీక్షలు, సకాలంలో చికిత్స అందించడం, హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి నిరంతర వైద్య సేవలు కల్పించడం వంటి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా కొనసాగించాలని అధికారులకు సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ ఎయిడ్స్ నియంత్రణ లక్ష్యాల సాధనకు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాకో డిప్యూటీ డైరెక్టర్ మేఖల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సంధ్య కిరణ్మయి, ప్రోగ్రాం అధికారి రాజు, ఇతర అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూ రికార్డుల్లో అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి

-రైతులకు అండగా ఉంటాం -ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ :19(విజన్ ఆంధ్ర) : సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండాపూర్ మండలం మునిదేవునిపల్లి గ్రామానికి చెందిన రైతులు గురువారం నాడు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను కలిసి తమ భూ సమస్యలను వివరించి, పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని సర్వే నంబర్ 92కు సంబంధించిన భూముల విషయంలో భూ రికార్డుల్లో నెలకొన్న సమస్యలు, భూముల విస్తీర్ణంలో తేడాలు, పంట రుణాలు, చెల్లింపుల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా తమకు రెండు ఎకరాల భూమి ఉన్నప్పటికీ రికార్డుల్లో ఒక ఎకరం 20 గుంటలుగా చూపిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి, వాస్తవాలను వెలికితీసి, బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులతో సమావేశమైన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారి సమస్యలను సానుకూలంగా విని, ప్రతి అంశాన్ని పరిశీలించారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, రైతులకు తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి భూ రికార్డుల్లో ఉన్న సమస్యలు, భూముల విస్తీర్ణంలో తేడాలపై సమగ్ర విచారణ జరిపించి, న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా పారదర్శకంగా విచారణ చేపట్టి అర్హులైన రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి , మునిదేవునిపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

కన్నెస్వామి పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి:





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 19 (విజన్ ఆంధ్ర బ్యూరో): ఖైతాలపూర్ డివిజన్ పరిధిలోని శ్రీహరి నగర్‌లో యేరపత్ని ధనరాజు, మోహన్ రావు స్వాముల ఆధ్వర్యంలో కన్నెస్వామి పడిపూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.గురుస్వామి హరిణాథ్ రెడ్డి, కరకమలములచే నిర్వహించిన ఈ పవిత్ర పడిపూజ మహోత్సవానికి నిర్వాహకుల ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, (గురుస్వామి) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి దివ్యదర్శనం చేసుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందారు.అనంతరం పడిపూజ నిర్వాహకులు ధనరాజు, మోహన్ రావు స్వాములు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖైతాలపూర్ డివిజన్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, జిల్లా ఒబిసి మోర్చా అధికార ప్రతినిధి కోడిచెర్ల వినోద్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీపై గీతంలో ఐదు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ :19(విజన్ ఆంధ్ర)ద: భారత ప్రభుత్వ నిధులు, ఐఐటీ రూర్కీ సహకారంతో నిర్వహణ సైబర్ సెక్యూరిటీ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అధ్యాపకులు, పరిశోధకులకు అవగాహన కల్పించేందుకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఐదు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్‌డీపీ) నిర్వహించనుంది. భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ నిధులు, ఐఐటీ రూర్కీ సహకారంతో నవంబరు 23 నుంచి 27 వరకు 'సైబర్ సెక్యూరిటీ కోసం పోస్ట్-క్వాంటం క్రిప్టోగ్రఫీ, ప్రామాణీకరణ, కృత్రిమ మేధస్సు' అంశంపై ఈ కార్యక్రమం జరగనుంది. 5జీ/6జీ నెట్‌వర్క్‌లు, క్లౌడ్ కంప్యూటింగ్, క్వాంటం కంప్యూటింగ్ నేపథ్యంలో ఎదురవుతున్న సైబర్ ముప్పులను ఎదుర్కొనే సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇవ్వనున్నారు. పోస్ట్-క్వాంటం క్రిప్టోగ్రఫీ, సురక్షిత కమ్యూనికేషన్, వైర్‌లెస్ ప్రామాణీకరణ, ఏఐ ఆధారిత ముప్పుల గుర్తింపు వంటి అంశాలపై నిపుణుల ఉపన్యాసాలు, సాంకేతిక చర్చలు, ప్రయోగాత్మక శిక్షణ నిర్వహించనున్నారు. ఐఐటీ రూర్కీ, ఐఐటీ జమ్మూ, ఐఐటీ వారణాసికి చెందిన ప్రముఖ నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. కంప్యూటర్ సైన్స్, ఐటీ, సైబర్ సెక్యూరిటీ, ఎలక్ట్రానిక్స్ తదితర విభాగాల అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొనవచ్చు. కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసిన వారికి ధ్రువపత్రాలు అందజేస్తారు. వివరాలు, రిజిస్ట్రేషన్ కోసం డాక్టర్ సహన డి.ఎస్.ను 9886957788 లేదా ssanthos@gitam.edu ద్వారా సంప్రదించవచ్చు..

రేవంత్ రెడ్డి రూ.10 లక్షల కోట్ల భూములు దోచుకున్నాడు

హైదరాబాద్ పరిధిలో ఉన్న రూ.10 లక్షల కోట్ల ప్రభుత్వ భూములను లిటిగేషన్ నుండి తొలగించి ప్రైవేట్ వ్యక్తుల సహకారంతో రేవంత్ రెడ్డి బ్రదర్స్ దోచుకుంటున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు.

హైదరాబాద్ భూములు - ఎవరి చేతిలోకి?

హైదరాబాద్ చుట్టుపక్కల వేల ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి. వాటిలో చాలా భూములపై ఏళ్ల తరబడి కోర్టుల్లో లిటిగేషన్లు ఉన్నాయి. ఆ లిటిగేషన్లే ఆ భూములకు రక్షణ కవచంగా ఉన్నాయి. కానీ ఇప్పుడు ఆ లిటిగేషన్లను ఒక్కొక్కటిగా తొలగిస్తూ, ఆ భూములను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి మారుస్తున్నారని కోమటిరెడ్డి ఆరోపించారు. టిగేషన్ తొలగించే పేరుతో జరుగుతున్న ఈ చీకటి వ్యవహారాల వెనుక రేవంత్ రెడ్డి బ్రదర్స్ హస్తం ఉందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యతలో ఉన్న వారే, వాటిని దోచుకుంటుంటే ప్రజలు ఎవరిని నమ్మాలని ఆయన ప్రశ్నించారు.

రేవంత్ భూ కబ్జాలు - కాంగ్రెస్‌కు అంతులేని నష్టం!

రేవంత్ రెడ్డి భూ కబ్జాలు, చీకటి వ్యవహారాల వల్ల కాంగ్రెస్ పార్టీకి అంతులేని నష్టం కలుగుతుందని కోమటిరెడ్డి హెచ్చరించారు. ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసింది ప్రజల భూములు కాపాడతారని, పేదలకు న్యాయం చేస్తారని. కానీ ఇప్పుడు జరుగుతున్న భూ దోపిడీ చూస్తే ప్రజల్లో పార్టీపై నమ్మకం పోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో అంతర్గతంగా ఎంతో మంది నాయకులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు ఇదే విషయంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, కానీ సీఎం కోపానికి భయపడి బయటకు చెప్పడానికి భయపడుతున్నారని కోమటిరెడ్డి అన్నారు.

కోమటిరెడ్డి ఎందుకు గళం విప్పారు?

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గతంలో కూడా పలుసార్లు సీఎం తీరుపై బహిరంగంగా విమర్శలు చేశారు. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని, ఒక్కరే నిర్ణయాలు తీసుకుంటున్నారని, సీనియర్ నాయకులను పట్టించుకోవడం లేదని ఆయన గతంలో ఆరోపించారు.

ఇప్పుడు భూముల వ్యవహారంలో ఆయన చేసిన ఆరోపణలు మరింత తీవ్రంగా ఉండటంతో కాంగ్రెస్ హైకమాండ్ కూడా ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుంటుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

రూ.10 లక్షల కోట్లు అంటే ఎంత?

రూ.10 లక్షల కోట్లు అంటే తెలంగాణ బడ్జెట్‌కు దాదాపు మూడున్నర రెట్లు. అంత పెద్ద మొత్తంలో భూములు చేతులు మారితే, అది రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద భూ కుంభకోణం అవుతుందని కోమటిరెడ్డి అన్నారు.

ఈ భూముల వివరాలు, లిటిగేషన్ నుంచి తొలగించిన భూముల జాబితా, వాటిని ఎవరికి కేటాయించారు, ఏ ధరకు ఇచ్చారు అన్న వివరాలను ప్రభుత్వం బహిరంగంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

విచారణ జరపాలని డిమాండ్!

ఈ వ్యవహారంపై స్వతంత్ర విచారణ జరపాలని, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా శిక్షించాలని, ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌లో కలకలం - రేవంత్ వర్గం స్పందన ఏంటి?

కోమటిరెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో మరోసారి కలకలం రేపాయి. ఇప్పటికే సీఎం తీరుపై అసంతృప్తితో ఉన్న నాయకులు, కోమటిరెడ్డి వ్యాఖ్యలను సమర్థిస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డి, ఆయన వర్గం ఎలా స్పందిస్తారోనని రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. కోమటిరెడ్డిపై చర్యలు తీసుకుంటారా? లేక విచారణకు ఆదేశిస్తారా? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

ఒకవైపు ప్రతిపక్షాలు ఈ ఆరోపణలను అందిపుచ్చుకుని ప్రభుత్వంపై దాడి చేస్తుంటే, మరోవైపు సొంత పార్టీలోనే వ్యతిరేకత రావడం రేవంత్ రెడ్డికి పెద్ద తలనొప్పిగా మారిందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

ప్రభుత్వ భూములు ప్రజల సొత్తు. వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఈ ఆరోపణల్లో నిజమెంత? అన్నది విచారణలోనే తేలాలని ప్రజలు కోరుతున్నారు.

జీతాలు లేని బోధన

ఎన్నాళ్లు?

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలనే గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ప్రతిష్ఠాత్మకంగా ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా 1,032 ప్రాథమిక పాఠశాలల్లో ఈ తరగతులు మొదలయ్యాయి. ప్రతి బడికి ఇద్దరు సిబ్బందిని నియమించుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. చిన్నారులకు బోధించేందుకు ఒక ఇన్‌స్ట్రక్టర్‌ను, చిన్నారుల ఆలనా పాలనా చూసేందుకు ఒక ఆయాను డీఈవోలు నియమించుకోవాలని సూచించింది. ఇన్‌స్ట్రక్టర్‌గా స్థానికంగా ఉన్నవారిని ఎంపిక చేయాలని, ఇంటర్మీడియట్‌లో గరిష్ఠ మార్కులు వచ్చినవారిని నియమించాలని పేర్కొంది. ఇన్‌స్ట్రక్టర్‌కు గౌరవ వేతనంగా నెలకు రూ.8 వేలు, ఆయాకు రూ.6 వేల చొప్పున చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ మేరకు అన్ని జిల్లాల్లో నియామకాలు పూర్తయ్యాయి. ప్రతి బడికి ఇద్దరి చొప్పున వీరిని కలెక్టర్లు నియమించారు.

నియామక పత్రం వచ్చింది - జీతం మాత్రం రాలేదు!

నియామకాలు జరిగి ఐదు నెలలు దాటిపోయింది. చేతిలో నియామక పత్రం ఉంది, కానీ బ్యాంకు ఖాతాలో ఒక్క రూపాయి కూడా పడలేదు. ప్రతి నెలా "ఈ నెల వస్తుంది, వచ్చే నెల వస్తుంది" అని అధికారులు చెబుతూనే ఉన్నారు. కానీ 5 నెలలు గడిచినా ఇప్పటివరకు ఒక్క నెల వేతనం కూడా రాలేదు.

ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు చిన్నారులతో కష్టపడి పనిచేస్తున్నా, చేతిలో చిల్లిగవ్వ లేక వారు కుటుంబాన్ని ఎలా పోషించాలో తెలియక నలిగిపోతున్నారు. చాలామంది మహిళా ఇన్‌స్ట్రక్టర్లు అప్పులు చేసి కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. కొందరు బంగారం తాకట్టు పెట్టారు, మరికొందరు వడ్డీకి అప్పు తెచ్చారు. "ఉద్యోగం వచ్చింది, ఇక కష్టాలు తీరాయి" అని సంబరపడిన కుటుంబాలు ఇప్పుడు "ఉద్యోగం ఉండి కూడా జీతం లేకపోవడం ఏమిటి?" అని కన్నీరు పెడుతున్నాయి

55 వేల మంది చిన్నారుల భవిష్యత్తు ఏమవుతుంది?

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రీ ప్రైమరీ స్కూళ్లలో కలిపి 55 వేలకు పైగా ప్రవేశాలు నమోదయ్యాయి. స్థానిక అంగన్‌వాడీల విద్యార్థులకు సైతం ఇక్కడే బోధన అందిస్తున్నారు. దీంతో సగానికి పైగా బడుల్లో ఈసారి విద్యార్థుల సంఖ్య సగటున 40కి పైగా ఉంది. ప్రభుత్వ బడులపై తల్లిదండ్రులకు నమ్మకం పెరిగింది. ప్రైవేటు బడులకు వేల రూపాయలు ఫీజులు కట్టలేక ఇబ్బంది పడుతున్న పేద తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ ప్రీ ప్రైమరీ బడుల్లో చేర్పించారు. పిల్లలు ఎంతో సంతోషంగా బడికి వస్తున్నారు. కానీ వారికి పాఠాలు చెప్పే గురువులకే జీతం లేకపోతే, ఆ పిల్లల చదువు ఎలా సాగుతుంది?

టీచర్ల జేబుల నుంచే జీతాలు - ఇదెక్కడి న్యాయం?

ఎప్పుడైనా జీతాలు వస్తాయి కదా అనే ఉద్దేశంతో.. అనేక చోట్ల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులే తమ వేతనం నుంచి ఈ ఇన్‌స్ట్రక్టర్లకు గౌరవ వేతనం ఇస్తున్నారు. తమ తోటి ఉద్యోగి ఆకలితో ఉండకూడదని, బడి నడవాలని వారు తమ జేబులోంచి డబ్బులు ఇస్తున్నారు. కానీ ఇది ఎన్ని రోజులు సాధ్యం? ఇవి కూడా అందని చోట ఇన్‌స్ట్రక్టర్లు బోధనకు ఆసక్తి చూపించడం లేదు. ప్రభుత్వం ఇస్తున్న వేతనమే చాలా తక్కువ కాగా, అది కూడా సకాలంలో ఇవ్వకపోవడంతో అనేక మంది విధులకు గైర్హాజరవుతున్నట్లు తెలిసింది. "రూ.8 వేలు అంటేనే చాలా తక్కువ. అందులోనూ 5 నెలలుగా ఇవ్వకపోతే ఎలా బతకాలి? మేము కూడా మనుషులమే కదా?" అని ఇన్‌స్ట్రక్టర్లు ప్రశ్నిస్తున్నారు.

మా బాధ ఎవరికి చెప్పుకోవాలి? - గుండె పగిలేలా ఆవేదన

"రోజూ పొద్దున లేచి బడికి వెళ్తున్నాం, పిల్లలకు పాఠాలు చెబుతున్నాం, వారి ఆలనా పాలనా చూస్తున్నాం. వారు ఏడిస్తే ఓదారుస్తున్నాం, వారికి అన్నం తినిపిస్తున్నాం, వారితో ఆడుతూ పాడుతూ చదువు నేర్పుతున్నాం. కానీ ఇంటికి వచ్చాక మా పిల్లలకు పాలు కొనడానికి కూడా డబ్బులు లేవు. ఇంట్లో పొయ్యి వెలగాలంటే డబ్బు కావాలి కదా? 5 నెలలుగా జీతం లేకుండా ఎలా బతకాలి? అప్పులు చేసి బతుకుతున్నాం" అంటూ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాలు కన్నీటితో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆయాల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నెలకు రూ.6 వేలకే చిన్నారుల మలమూత్రాలు ఎత్తడం నుంచి వారిని శుభ్రం చేయడం వరకు అన్ని పనులు చేస్తున్నారు. అయినా వారికి కూడా జీతం లేదు.

ప్రభుత్వం వెంటనే స్పందించాలి - విద్యావేత్తల హెచ్చరిక

5 నెలల జీతాలు వెంటనే చెల్లించాలని, ప్రతి నెలా నిధులు విడుదల చేయాలని ప్రీ ప్రైమరీ స్కూళ్ల ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. జీతాలు ఇవ్వకపోతే బడులు మూతపడే ప్రమాదం ఉందని, చిన్నారులు మళ్లీ బడి మానేసే పరిస్థితి వస్తుందని విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు.

పిల్లలకు బోధించే గురువులే ఆకలితో ఉంటే, ఆ బడుల్లో చదువు ఎలా సాగుతుంది? ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన పథకం జీతాల కోసమే ఆగిపోతే, అది ప్రభుత్వానికే తలవంపులు అవుతుంది.

ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలు చెల్లించకపోతే ప్రీ ప్రైమరీ విద్యా వ్యవస్థే కుప్పకూలే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, 2,064 మంది కుటుంబాల ఆకలి తీర్చాలని, 55 వేల మంది చిన్నారుల భవిష్యత్తును కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

సాగు బాగుంటేనే సుభిక్షమైన తెలంగాణ!

బాగుంటేనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుంది. ఈ మూడు మాటలనే తమ ప్రభుత్వ విధానంగా తీసుకున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేసి, ప్రతి ఎకరాకు సాగు నీరు అందించాలనేదే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రైతు కళ్లలో ఆనందం చూడాలనేదే తమ ప్రభుత్వ ఆశయమని ఆయన పేర్కొన్నారు. గురువారం ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన కార్యక్రమం వ్యవసాయ రంగానికి ఒక పెద్ద పండుగలా సాగింది. వ్యవసాయ రంగంలో బహుముఖ సేవలు అందించిన ప్రముఖులకు ఇందిరా గాంధీ కృషి రత్న పురస్కారాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన చేతుల మీదుగా అందజేశారు. అదే వేదికపై మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ హయాంలో వ్యవసాయాభివృద్ధిపై రూపొందించిన పుస్తకాన్ని కూడా ఆయన ఆవిష్కరించారు.

పురస్కారాలు అందుకున్నది వీరే!

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఎంపిక చేసిన ఐదుగురు ప్రముఖులకు ఈ సారి పురస్కారాలు దక్కాయి. వారిలో ఇద్దరు వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఒక పాత్రికేయుడు, ఒక గిరిజన రైతు, ఒక సేంద్రియ రైతు ఉన్నారు. ఇది వ్యవసాయ రంగంలోని అన్ని కోణాలను గుర్తించినట్టుగా ఉందని అందరూ కొనియాడారు. డాక్టర్ ఎం.సుగుణాకర్ రెడ్డి, డాక్టర్ ఎస్.డి.శిఖామణి వ్యవసాయ శాస్త్రవేత్తలుగా ఎన్నో ఏళ్లుగా పరిశోధనలు చేస్తూ రైతులకు నూతన వంగడాలు, నూతన సాగు పద్ధతులు అందిస్తున్నారు. వారి పరిశోధనల వల్ల ఎంతో మంది రైతులు అధిక దిగుబడులు సాధించారు. వారి సేవలను గుర్తించి కమిషన్ ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. పాత్రికేయుడు దిలీప్ రెడ్డి రైతు సమస్యలు, వ్యవసాయ అభివృద్ధి, సాగునీటి సమస్యలు, మద్దతు ధర, ఎరువులు, విత్తనాల సమస్యలపై నిరంతరం రచనలు చేస్తూ రైతు గొంతుకగా నిలిచారు. పత్రికా రంగంలో ఉంటూ రైతు పక్షాన నిలబడినందుకు ఆయనకు ఈ గౌరవం దక్కింది. గిరిజన రైతు లోనావత్ శాంతా బాయి కథ అందరినీ కదిలించింది. అడవి బిడ్డగా పుట్టి, చిన్నతనం నుంచి కష్టపడి, సేంద్రియ సాగులో ఆదర్శంగా నిలిచారు. తనతో పాటు తన గ్రామంలోని ఎంతో మంది గిరిజన మహిళలకు సాగులో శిక్షణ ఇచ్చి, వారిని స్వావలంబన దిశగా నడిపించారు. సేంద్రియ రైతు కె.లావణ్య విష రసాయనాలు లేని సాగుతో ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడంలో ముందున్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా, సహజ సిద్ధమైన పద్ధతుల్లో పంటలు పండించి, ఇతర రైతులకు ఆదర్శంగా నిలిచారు. నేటి యువతకు సేంద్రియ సాగుపై ఆసక్తి పెంచడంలో ఆమె కృషి ఎంతో ఉందని కమిషన్ పేర్కొంది. వీరందరినీ సీఎం శాలువాతో సత్కరించి, జ్ఞాపిక, పురస్కార పత్రం అందజేశారు. వారి సేవలను కొనియాడుతూ, వారు మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

ఇందిరా గాంధీ హయాం - వ్యవసాయానికి స్వర్ణయుగం!

ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ వ్యవసాయాభివృద్ధికి అందించిన చేయూత, ఆ కాలంలో సాగు రంగంలో చోటు చేసుకున్న అభివృద్ధిపై తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ రూపొందించిన పుస్తకాన్ని ఈ సందర్భంగా సీఎం ఆవిష్కరించారు. ఇందిరా గాంధీ హయాంలో హరిత విప్లవం వచ్చింది. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో దేశం స్వయం సమృద్ధి సాధించింది. ఒకప్పుడు ఆహారం కోసం విదేశాలపై ఆధారపడిన దేశం, ఇందిరా గాంధీ చొరవతో ఆహార ధాన్యాలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది. రైతులకు మద్దతు ధర, సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయ పరిశోధనా సంస్థలకు ఇచ్చిన ప్రాధాన్యత, బ్యాంకుల జాతీయీకరణ ద్వారా రైతులకు రుణ సౌకర్యం కల్పించడం వంటి చారిత్రక నిర్ణయాలు ఆ కాలంలోనే జరిగాయి. ఆ చరిత్రను నేటి తరానికి తెలియజేయడానికి ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని సీఎం అన్నారు. ఇందిరా గాంధీ చూపిన మార్గంలోనే తెలంగాణ వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ఏమన్నారంటే...

"వ్యవసాయ శాస్త్రవేత్తల పరిశోధన, పాత్రికేయుల రచన, రైతుల చెమట వల్లే ఈ రోజు తెలంగాణ వ్యవసాయ రంగం నిలబడింది. శాస్త్రవేత్తలు ల్యాబ్‌లో కనిపెట్టినదాన్ని రైతు పొలంలో పండిస్తాడు. పాత్రికేయుడు ఆ విషయాన్ని ప్రజలకు చేరుస్తాడు. ఈ ముగ్గురి కృషి వల్లే సాగు ముందుకు సాగుతోంది. మా ప్రభుత్వం రైతు సంక్షేమానికే మొదటి ప్రాధాన్యం ఇస్తోంది. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి, ప్రతి ఎకరాకు నీరు ఇస్తాం. సాగు బాగుంటేనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుంది. రైతు కళ్లలో ఆనందం చూడాలనేదే మా లక్ష్యం. రైతు నవ్వితేనే రాష్ట్రం నవ్వుతుంది" అని సీఎం అన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు!

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర రైతు కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండ రెడ్డి, కమిషన్ సభ్యులు కె.వి.ఎన్.రెడ్డి, ఎం.భవాని రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మొత్తంగా సాగు, రైతు, వ్యవసాయాభివృద్ధిపై సీఎం చేసిన ప్రసంగం, పురస్కారాల ప్రదానం, పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని సీఎం మరోసారి స్పష్టం చేశారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల నవంబర్ 19 (విజన్ ఆంధ్ర బ్యూరో) : ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను నూతన విధివిధానాల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుంచి సంబంధిత అధికారులతో నిర్వహించిన వెబెక్స్ సమావేశంలో పథకం అమలుపై సమీక్షించారు. ప్రభుత్వ నూతన నిబంధనల ప్రకారం లబ్ధిదారుల నమోదు ప్రక్రియను మూడు విడతల్లో చేపట్టడం జరుగుతుందన్నారు. శుక్రవారం నుంచి జిల్లాలో తొలి విడత నమోదు ప్రక్రియ ప్రారంభించాలని, మూడు విడతల్లో గ్రామాలు, మున్సిపల్ వార్డులలో ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. మొదటి విడతలో ఇంటర్నెట్ సదుపాయం, కంప్యూటర్లు అందుబాటులో ఉండి, చురుకైన సిబ్బంది ఉన్న గ్రామాలు, వార్డులను ఎంపిక చేయాలన్నారు. తొలి విడత గ్రామాలు, వార్డుల జాబితాను త్వరగా పూర్తి చేయాలని, మిగిలిన విడతల వివరాలను కూడా అందించాలని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.

దళిత నేతపై దాడి.. అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలి.. - దళిత, గిరిజన సంఘాల డిమాండ్



ఆసిఫాబాద్, నవంబర్ 19 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలం సాలెగూడ గ్రామంలో దళిత నాయకుడు చాపిడి సురేష్‌పై దాడి చేసిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని దళిత, గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంగళవారం గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద తన ఇంటి ముందు నిర్మించిన మురుగు కాలువ విషయమై సురేష్ సర్పంచ్‌తో మాట్లాడుతున్న సమయంలో బీసీ సంఘం నాయకుడు బామ్మే రాజారాం అక్కడికి వచ్చి 'సర్పంచ్‌నే అడిగేంత వాడివా' అంటూ కులం పేరుతో దూషించి అందరి సమక్షంలో దాడి చేశారని ఆరోపించారు. ఈ దాడిలో సురేష్ ఎడమ చెంప, చెవి తీవ్రంగా వాచిపోయాయని తెలిపారు. ప్రజా సమస్యను ప్రశ్నించినందుకు నిరుపేద దళిత నాయకుడిపై విచక్షణారహితంగా దాడి చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన టైగర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొట్నాక కిషన్, ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ.. సురేష్ ఏదైనా తప్పు చేసి ఉంటే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి తప్ప, చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని దాడి చేయడం సమంజసం కాదన్నారు. దళితులపై దాడులను సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై డీఎస్పీ అశోక్, సీఐ నీలం రవితో మాట్లాడి నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి బాధితుడికి న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి బాధితుడికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన మహిళా అధ్యక్షురాలు దరావత్ పుష్పలత, టైగర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెందూరు ధర్మ ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ చాపిడి సురేష్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. బాధితుడికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పరి నగేష్, గిరిజన సంఘం నాయకుడు వినోద్, మహిళా సంఘం నాయకులు రంటేంకి అక్షర, దుర్గం రేవతి తదితరులు పాల్గొన్నారు.

ముద్ర లోన్ పేరుతో సైబర్ మోసం: వ్యాపారికి రూ.4.67 లక్షలు టోకరా,

- హైదరాబాద్‌లో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసానికి తెరలేపారు,



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 19 (విజన్ ఆంధ్ర బ్యూరో): ముద్ర లోన్ ఇప్పిస్తామంటూ ఓ వ్యాపారిని నమ్మించి ఏకంగా రూ.4.67 లక్షలు కాజేశారు. మల్కాజ్‌గిరి పరిధిలో వెలుగుచూసిన ఈ ఘటనలో నలుగురు నిందితులను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉండటంతో వారి కోసం గాలిస్తున్నారు.పోలీసుల వివరాల ప్రకారం, బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన 46 ఏళ్ల వ్యాపారికి ఫేస్‌బుక్‌లో ముద్ర రుణానికి సంబంధించిన ప్రకటన కనిపించింది. దాన్ని నమ్మి సంప్రదించగా, తాము ముద్ర ఫైనాన్స్ ప్రతినిధులమని పరిచయం చేసుకున్న కేటుగాళ్లు రూ.11.5 లక్షల రుణం మంజూరు చేస్తామని ఆశ చూపారు.ప్రాసెసింగ్ ఛార్జీలు, టీడీఎస్, ఆర్బీఐ కంప్లయన్స్ ఫీజుల పేరుతో విడతల వారీగా రూ.4,67,800 వసూలు చేశారు. చివరకు రుణం రాకపోవడంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.

రేషన్ దుకాణంలో బియ్యం తక్కువ.. డీలర్‌పై 6-ఎ కేసు

పెంచికల్‌పేట్‌లో 4.72 క్వింటాళ్ల బియ్యం వ్యత్యాసం గుర్తింపు



పెంచికల్‌పేట్, నవంబర్ (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట్ మండలంలోని రేషన్ దుకాణంలో పీడీఎస్ బియ్యం నిల్వల్లో వ్యత్యాసం బయటపడింది. రేషన్ దుకాణం నంబర్ 2416007లో జిల్లా పౌర సరఫరాల అధికారి (డీసీఎస్ఓ) వాజిద్ అలీ, డిప్యూటీ తహసీల్దార్ (సివిల్ సప్లైస్) రాజ్‌కుమార్, గిర్దావర్ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణంలోని బియ్యం నిల్వలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల్లో ఉన్న బియ్యం నిల్వలను, వాస్తవంగా దుకాణంలో ఉన్న నిల్వలను సరిపోల్చి చూడగా 4.72 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో రేషన్ బియ్యం నిల్వల్లో వ్యత్యాసం ఉన్నట్లు నిర్ధారించిన అధికారులు సంబంధిత రేషన్ డీలర్ పాలకుర్తి శ్రీనివాస్‌పై 6-ఎ సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. రేషన్ దుకాణాల్లో అక్రమాలకు పాల్పడినా, ప్రభుత్వ బియ్యాన్ని దుర్వినియోగం చేసినా ఉపేక్షించేది లేదని అధికారులు హెచ్చరించారు. రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత పాటించాలని, అర్హులైన లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో సరుకులు అందించాలని స్పష్టం చేశారు. రేషన్ దుకాణాల్లో అక్రమాలు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

కాగజ్‌నగర్‌లో 160 కేవీఏ మొబైల్ డీటీఆర్ ట్రాలీ ప్రారంభం

ట్రాన్స్‌ఫార్మర్ విఫలమైతే తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరణ



కాగజ్‌నగర్, నవంబర్ 19 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు 160 కేవీఏ సామర్థ్యం గల మొబైల్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ (డీటీఆర్) ట్రాలీని ఏర్పాటు చేశారు. టీజీఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) టి. మధుసూధన్, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) మోహన్ రావుతో కలిసి గురువారం ఈ మొబైల్ డీటీఆర్ ట్రాలీని ప్రారంభించారు. పట్టణంలో ఎక్కడైనా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ అకస్మాత్తుగా విఫలమైనప్పుడు ఈ మొబైల్ ట్రాలీ ద్వారా తాత్కాలికంగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. సాధారణంగా ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిన్నప్పుడు మరమ్మతులు లేదా కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసే వరకు వినియోగదారులు విద్యుత్ అంతరాయంతో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ సమస్యను అధిగమించేందుకు మొబైల్ డీటీఆర్ ట్రాలీ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో ట్రాలీని అవసరమైన ప్రాంతానికి తరలించి విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా అందుబాటులోకి తీసుకురావచ్చని వివరించారు. దీనివల్ల విద్యుత్ వినియోగదారులకు కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంతో పాటు విద్యుత్ పునరుద్ధరణలో జాప్యం నివారించవచ్చని డైరెక్టర్ మధుసూధన్ తెలిపారు. పట్టణంలో నిరంతర విద్యుత్ సరఫరాకు ఈ ఏర్పాటు దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం (ప్రాజెక్ట్స్) ప్రభావతి, ఎస్ఈ (ఆపరేషన్స్) ఉత్తమ్ జాడే, డీఈలు సి. నాగరాజు (ఆపరేషన్స్), వీరేశ్ (ఎంఆర్‌టీ), ఈఈ (సివిల్) శ్రీనివాస్, ఏడీఈ ఇర్ఫాన్ అహ్మద్, ఏఈ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

వడ్లకొండలో చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం



వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్19(విజన్ ఆంధ్ర) ; వరంగల్ జిల్లా కేంద్రంలో పర్వతగిరి మండలంలోని వడ్లకొండలో గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దెక్క సునీత చౌటపల్లి పీఏసీఎస్ చైర్మన్ ఆత్తి కుమారస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు చేయూత పింఛన్ల పత్రాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వాళ్ళందాసు రాజు రావుల యాకాలక్ష్మి నరకుడు సాంబరాజు సింగారబోయిన సంధ్య పల్లె రజిత ఎం డి యాకుబ్ పాషా ఓరుగొండ సతీష్ కుమార్ పంచాయతీ కార్యదర్శి వి వాణి కారోబార్ సి హెచ్. రమేష్. ఎఫ్ఏ ఎన్ రజిత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కవచ్‌లో పట్టుబడిన ట్రాక్టర్ దొంగలకు ఏడాది జైలు శిక్ష

- ఆపరేషన్ కవచ్‌లో భాగంగా 01.03.2026న రూ.5 లక్షల విలువైన ట్రాక్టర్‌తో సహా ఇద్దరు నిందితులను పట్టుకున్న పోలీసులు.
- ట్రాక్టర్‌ను బాన్సువాడలో విక్రయించేందుకు తరలిస్తుండగా గాంధారి ఎక్స్ రోడ్డు వద్ద పట్టివేత.
- ఇద్దరు నిందితులకు ఒక్కొక్కరికి ఏడాది సాధారణ జైలు శిక్ష, రూ.100 జరిమానా విధింపు .
- నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,



కామారెడ్డి నవంబర్ 19(విదుదల ఆంధ్ర) ఆపరేషన్ కవచ్ లో భాగంగా కామారెడ్డి జిల్లాలో చేపట్టిన తనిఖీ లో పట్టుబడిన ట్రాక్టర్ విందులకు ఏడాది జెల్ శిక్ష న్యాయస్థానం విధించినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.01.03.2026 న తెల్లవారుజామున సుమారు 06:00 గంటలకు సదాశివనగర్ మండలం గాంధారి శ రోడ్డు వద్ద ఆపరేషన్ కవచ్‌లో బాగంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది అనుమానాస్పదంగా వస్తున్న మహీంద్రా 475 DI ఎరుపు రంగు ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ చేశారు. అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులను విచారించగా, వారు పోసానిపేట గ్రామ శివారులో ట్రాక్టర్‌ను దొంగిలించి బాన్సువాడలో విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు వెల్లడైంది. నిందితుల వద్ద నుంచి సుమారు రూ.5 లక్షల విలువైన ట్రాక్టర్‌తో పాటు రెండు సెల్‌ఫోన్లు, ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు ప్రారంభించడం జరిగినది విచారణలో నిందితులు గంద్ర స్వామి (35), పోసానిపేట గ్రామం, వడ్ల విజయ్ కుమార్ (28), జువ్వాడి గ్రామం, గాంధారి మండలానికి చెందిన వారిగా గుర్తించారు. వీరిద్దరూ 01.03.2026 తెల్లవారుజామున సుమారు 04:00 గంటలకు పోసానిపేట గ్రామ శివారులో బండి పెంటయ్యకు చెందిన వ్యవసాయ భూమిలోని షెడ్డుకు వేసిన తాళాన్ని పగలగొట్టి, అందులో నిలిపి ఉంచిన మహీంద్రా 475 DI ట్రాక్టర్ (నంబర్ AP-25-AR-0626)ను దొంగిలించినట్లు విచారణలో వెల్లడైంది. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు విచారణలో భాగంగా దర్యాప్తు అధికారి నిందితులపై నేరం రుజువు చేసేందుకు అవసరమైన సరైన సాక్ష్యాధారాలను సేకరించి, పకడ్బందీగా చార్జిషీట్ దాఖలు చేయడం జరిగింద నీ. దీంతో నిందితులు తాము చేసిన నేరాన్ని న్యాయస్థానం ఎదుట అంగీకరించడంతో కామారెడ్డి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బండారి శ్రీలత 19.11.2026న ఇద్దరు నిందితులు గంద్ర స్వామి, వడ్లవిజయ్ కుమార్ లకు ఒక్కొక్కరికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్షతో పాటు రూ.100 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. కేసులో ప్రభుత్వ తరపున సమర్థవంతంగా వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ మతి ఎం. రజనీ , అప్పటి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన హెడ్ కానిస్టేబుల్ పి. కృష్ణమూర్తి, అప్పటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రమన్ , ప్రస్తుత ఎస్‌హెచ్ఓ టి. మురళి , సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, కోర్టు లైజనింగ్ అధికారి ఏఎస్సై పండరి గౌడ్ , కోర్టు సీడీఓ ఆర్. సాయిలు లను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, అభినందించారు.ఆపరేషన్ కవచ్ ద్వారా నేర నియంత్రణకు నిరంతర వాహన తనిఖీలు నిర్వహిస్తూ నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

సిద్ధిపేట గడ్డపై రేవంత్ రెడ్డి సునామీ







ప్రసంగం మొదలుపెడుతూనే రేవంత్ రెడ్డి సిద్ధిపేట చరిత్రను గుర్తు చేశారు. "సిద్ధిపేట గడ్డపై గత వైభవాన్ని ఇవాళ గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన అనంతుల మదన్ మోహన్ గారిని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. 1983లో కేసీఆర్‌ను ఓడించి కాంగ్రెస్ జెండా ఎగరేసిన ఘనత మదన్ మోహన్ గారిదని, 1985 వరకు ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆయనే ఎగరేశారని గుర్తు చేశారు. అలాంటి మహనీయుడి పేరును చరిత్ర పుటల్లోంచి చెరిపేయాలని కేసీఆర్, హరీష్ కుట్రలు చేశారని తీవ్రంగా ఆరోపించారు. చరిత్రను చెరిపేస్తే ఊరుకునేది లేదని, నిజమైన త్యాగధనులను గౌరవించడం ప్రజా ప్రభుత్వ బాధ్యతని అన్నారు. ఆ వెంటనే సభ వేదికగానే కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. "అందుకే సిద్ధిపేట మెడికల్ కాలేజీకి మదన్ మోహన్ పేరు పెట్టాలని మంత్రి దామోదర రాజనర్సింహ గారిని ఆదేశిస్తున్నా" అని చెప్పగానే సభ మొత్తం చప్పట్లతో, నినాదాలతో మార్మోగింది. సిద్ధిపేట ప్రజలు ఎంతో కాలంగా కోరుకుంటున్న గౌరవం ఇదని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నాయి.

రాజకీయ భిక్ష పెట్టిన వ్యక్తికే ద్రోహం - ఇదే కేసీఆర్ నైజం!

"సిద్ధిపేట గడ్డపై కేసీఆర్‌కు మొట్టమొదటిసారిగా రాజకీయ భిక్ష పెట్టింది మదన్ మోహన్ గారు. అవకాశం ఇచ్చిన ఆయనపైనే పోటీకి దిగారంటే నమ్మకద్రోహం కేసీఆర్ రక్తంలోనే ఉందని తేటతెల్లమైంది" అని రేవంత్ ఘాటుగా విమర్శించారు. ఎమ్మెల్యేను చేసిన ఎన్టీఆర్‌కు, మంత్రిని చేసిన చంద్రబాబు పార్టీకి వెన్నుపోటు పొడిచి కొత్త దుకాణం పెట్టుకున్న చరిత్ర కేసీఆర్‌దని, ఎవరి అండతో ఎదిగారో వారికే ద్రోహం చేయడం కేసీఆర్‌కు అలవాటని అన్నారు. తనకు సహాయం చేసిన ప్రతి ఒక్కరినీ మోసం చేయడమే కేసీఆర్ రాజకీయమని ఎద్దేవా చేశారు.

హరీష్ రావు - రబ్బరు చెప్పుల నుంచి వేల కోట్లకు!

హరీష్ రావు ప్రస్తావన రాగానే రేవంత్ మరింత పదునెక్కారు. "రబ్బరు చెప్పుల హరీష్ రావు 2004లో వార్డు మెంబర్ కూడా కాదు. వైఎస్ భిక్షతో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, సిద్ధిపేట ఎమ్మెల్యేగా గెలిచాడు. ఆనాటి నుంచి హరీష్ రావు సిద్ధిపేట గడ్డపై కాంగ్రెస్‌పై కుట్రలు మొదలు పెట్టారు" అని అన్నారు. సిద్ధిపేటలో కాంగ్రెస్‌ను బలహీనపరచడానికి, కాంగ్రెస్ నాయకులను అణగదొక్కడానికి హరీష్ అనేక కుట్రలు చేశారని ఆరోపించారు. సిద్ధిపేటను తన సొంత జాగీరుగా భావించి, ప్రజలను బానిసలుగా చూశారని అన్నారు.

సిద్ధిపేట అనాథల రాజ్యమా? కాంగ్రెస్‌ను గెలిపించండి - మంత్రిని చేస్తాం!

"తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేస్తామని గజ్వేల్ గడ్డ సాక్షిగా చెప్పాం.. చేసి చూపించాం. ఇప్పుడు సిద్ధిపేట గడ్డ సాక్షిగా చెబుతున్నా... 2029లో రెండోసారి ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం" అని రేవంత్ హామీ ఇచ్చారు. "మామ పోతే అల్లుడు.. అల్లుడు పోతే బామ్మర్ది.. వాడు పోతే వీడు... వీడు పోతే వాడు ఏలడానికి సిద్ధిపేట అనాథల రాజ్యమా?" అని సభికులను సూటిగా ప్రశ్నించారు. సిద్ధిపేటలో కాంగ్రెస్ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించండి... మంత్రిని చేసే బాధ్యత మాది అని బహిరంగ హామీ ఇచ్చారు. ఈ మాటతో సభలో కాంగ్రెస్ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం వచ్చింది. సిద్ధిపేటలో కాంగ్రెస్ గెలిస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందని ప్రజలు ఆశిస్తున్నారు.

ఒకే తరం - రెండు బతుకులు - వేల కోట్లు ఎక్కడివి?

రేవంత్ ప్రసంగంలో అందరినీ అత్యంత ఆలోచింపజేసిన అంశం - సంపద ఎక్కడి నుంచి వచ్చింది? హరీష్‌కు ఆప్తుడిగా ఉన్న సోలిపేట రామలింగారెడ్డి పరిస్థితి ఏమిటి? వారి ఆర్థిక పరిస్థితి ఏమిటి? ఒకసారి ఆలోచించండి. సోలిపేట రామలింగారెడ్డి ప్రాణాలు కోల్పోయి ఆర్థికంగా చితికిపోతే.. హరీష్‌కు వేల కోట్లు ఎలా వచ్చాయి? అని ప్రశ్నించారు.

జగ్గారెడ్డి అప్పట్లో కూరుకుపోయారు.. హరీష్‌కు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి? అని నిలదీశారు.

చెరుకు ముత్యంరెడ్డి, కేసీఆర్ ఒకేసారి మొదలుపెట్టారు. తొలి తరంలో చెరుకు ముత్యంరెడ్డి, కేసీఆర్‌ను చూడండి. రెండో తరంలో సోలిపేట రామలింగారెడ్డి, హరీష్‌ను చూడండి. పక్కన సిరిసిల్లలో ఆనాడు తెలంగాణ ఉద్యమంలో పోరాడిన పాపారావు పరిస్థితి ఏంటి.. కేటీఆర్ పరిస్థితి ఏంటి? అని పోల్చి చూపించారు. కేసీఆర్ కుటుంబానికి ఫామ్ హౌసులు, వేల కోట్లు ఎలా వచ్చాయి? కేటీఆర్ మామకు, హరీష్ బామ్మర్ది సుమన్ రావుకు వేల కోట్లు ఎలా వచ్చాయి? ఇటీవల తెలంగాణ ఉద్యమకారుడు లక్ష్మణ్ అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్నాడు.. వీళ్లకు మాత్రం వేల కోట్లు ఎలా వచ్చాయి? అని ఆవేదనతో, ఆగ్రహంతో ప్రశ్నించారు. ఉద్యమం కోసం ప్రాణాలు అర్పించిన వారు పేదరికంలో మిగిలిపోతే, ఉద్యమాన్ని అడ్డుపెట్టుకుని అధికారం అనుభవించిన వారు వేల కోట్లకు ఎదిగారని అన్నారు. ఇది తెలంగాణ ప్రజలు ఆలోచించాల్సిన విషయమని అన్నారు.

శంకరమ్మకు అన్యాయం - న్యాయం చేసింది ప్రజా ప్రభుత్వమే!

"పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ కొడుకు, అల్లుడికి మంత్రి పదవి ఇచ్చావ్, బిడ్డను ఎంపీగా గెలిపించుకున్నావ్. పార్టీ ఫిరాయించిన ఎర్రబెల్లి, శ్రీనివాస్ యాదవ్‌కు పదవులు ఇచ్చావ్. కానీ శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు ఎందుకు ఇంత అన్యాయం చేశావ్?" అని రేవంత్ సూటిగా ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వంలో శంకరమ్మకు మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించాం.. భవిష్యత్‌లో ఇంకా ఇస్తాం. చాకలి ఐలమ్మ మనుమరాలికి మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించాం అని చెప్పారు. త్యాగం చేసిన కుటుంబాలను గౌరవించడం ప్రజా ప్రభుత్వ లక్షణమని అన్నారు.

కాళేశ్వరం కూలేశ్వరం అయింది ఎవరి కక్కుర్తితో?

"పాపాల భైరవుడు రావాలంట.. ప్రజా పాలన పోవాలట. మళ్లీ వచ్చి తెలంగాణను ఉన్నకాడికి ఊడ్చుకోవాలని చూస్తున్నారు. సాగునీటి ముసుగులో మీ మొసలి కన్నీళ్లు ప్రజలకు తెలుసు" అని అన్నారు. "నేను ఈ తెలంగాణ బిడ్డను... ఈ గడ్డపైనే పుట్టా.. ఈ మట్టిలోనే కలుస్తా. అలాంటింది తెలంగాణకు నేను అన్యాయం చేస్తానా? నన్ను ఆశీర్వదించిన తెలంగాణ తల్లికి నేను అన్యాయం చేస్తానా? ఈ దుర్మార్గులు.. నీచులు నన్ను శంకించేలా ఆటలాడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. "2014 ప్రభుత్వంలో సాగునీటి మంత్రి నువ్వే కదా హరీష్ రావు. మరి రెండోసారి అధికారంలోకి వచ్చాక మీ మామ నీకు ఎందుకు సాగునీటి మంత్రి పదవి ఇవ్వలేదు హరీష్? నీ దొంగ పనులు తెలిసి నీకు పదవి ఇవ్వని సంగతి నిజం కాదా? నీ కక్కుర్తితోనే కాళేశ్వరం కూలేశ్వరం అయింది. ఏ మొఖం పెట్టుకుని ఇవాళ బజారులో తిరుగుతున్నావ్ హరీష్?" అని నిలదీశారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణకు మరణ శాసనం రాసింది మామ అల్లుళ్లు కాదా? ప్రగతి భవన్‌లో జగన్‌కు స్వాగతం పలికి రాయలసీమ లిఫ్ట్ కట్టుకోమని చెప్పింది నువ్వు కాదా? పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేయకుండా అన్యాయం చేసింది మీరు కాదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. "ఆంధ్రోళ్ల మోచేతి నీళ్లు తాగి పాల కంపెనీ పెట్టిన నువ్వా నా గురించి మాట్లాడేది? మీ జాతకాల చిట్టా విప్పితా.. రండి అసెంబ్లీలో చర్చిద్దాం" అని సవాల్ విసిరారు. పంచ భూతాలను చెరబట్టిన దుష్ట చతుష్టయం కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, సంతోష్ రావు అని అన్నారు. బతుకమ్మ చీరలలోనూ కమిషన్లు వదలలేదని, మేం కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేశామని చెప్పారు. ఆస్తి కోసం సొంత చెల్లిని ఇంట్లోంచి గెంటేసిన ఒకాయన రాష్ట్రంలో ఆడబిడ్డలను చూస్తారట అని ఎద్దేవా చేశారు. మీరు ఎన్ని బహురూపు వేషాలు వేసినా ప్రజలు నమ్మరని, బీఆర్ఎస్‌కు గతమే.. భవిష్యత్ లేదని, 2034 వరకు ఇందిరమ్మ రాజ్యమే ఉంటుందని, మళ్లీ గెలిచేది కాంగ్రెస్ పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు.

గ్యారంటీలు ఏమయ్యాయంటున్న వారికి లెక్కలతో సమాధానం!

గ్యారంటీలపై విమర్శలకు రేవంత్ లెక్కలతో సమాధానం ఇచ్చారు.
"1983 నుంచి 2023 వరకు నాలుగు దశాబ్దాలు ఎన్టీఆర్, వైఎస్, కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు ఏవైనా నేను ఆపానా? ఉన్న పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలను అమలు చేస్తున్నాం" అన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ చేశాం, రాష్ట్రంలో పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేశాం, మూడేళ్లల్లో 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం.. 2 లక్షల ఇండ్లు పూర్తయ్యాయి, గుడిసె లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతున్నాం, పేదలకు సన్నబియ్యం అందిస్తున్నాం, 36 వేల కోట్లు రైతు భరోసా ఇచ్చింది మేము కాదా? 1 లక్షా 78 వేల కోట్లు వ్యవసాయ రంగానికి ఖర్చు చేసింది మేం, వరి వేస్తే ఉరి అని చెప్పింది మీరు.. సన్న వడ్లకు బోనస్ ఇచ్చింది మేము, 200 యూనిట్ల కరెంటు, ఆడబిడ్డలకు ఉచిత బస్సు, 75 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, కోటి మందికి కోటి చీరలు ఇచ్చింది ఎవరో ఆలోచన చేయండి అని అన్నారు.
చివరగా "తెలంగాణ ప్రజలు బానిసత్వం కావాలో.. మా ప్రజా పాలన కావాలో ఆలోచన చేయండి" అని సభికులను కోరడంతో సభ హర్షధ్వానాలతో, నినాదాలతో ముగిసింది.

సిద్ధిపేట జిల్లాలో రూ.544.11 కోట్ల అభివృద్ధి పనులు - ఇదే నిజమైన అభివృద్ధి!

సభకు ముందు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధిపేట జిల్లాలో రూ.544.11 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందిరమ్మ జయంతి సందర్భంగా ఇందిరమ్మ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, పాదయాత్రగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు.

శంకుస్థాపనలు:

- దుబ్బాక, సిద్ధిపేట నియోజకవర్గాల్లో ఒక్కోచోట రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి శంకుస్థాపన.
- జిల్లాలోని ఏడు ప్రభుత్వ పాఠశాలల్లో రూ.15.44 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన.
- రూ.13.50 కోట్లతో ఆరు తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన.
- చిన్నకోడూరు మండలంలో రూ.7.50 కోట్లతో, దౌల్తాబాద్ మండలంలో రూ.7.80 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణానికి శంకుస్థాపన.
- జనగామ నియోజకవర్గంలో రూ.6.89 కోట్లతో మూడు విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన.

ప్రారంభోత్సవాలు:

- సిద్ధిపేట జిల్లాలో రూ.54.67 కోట్లతో నిర్మించిన 14 విద్యుత్ సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవం.
- కొమురవెల్లి మల్లన్న ఆలయంలో రూ.14.35 కోట్లతో నిర్మించిన వసతి సత్రం, రూ.12 కోట్లతో నిర్మించిన క్యూ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం.
- రూ.6.50 కోట్లతో నిర్మించిన 53 గ్రామ మహిళా సంఘాల భవనాల ప్రారంభోత్సవం.
- రాయపోల్ మండలంలో రూ.3.87 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ భవనం ప్రారంభోత్సవం.
- గజ్వేల్‌లో రూ.1.59 కోట్లతో నిర్మించిన విద్యుత్ శాఖ డివిజనల్ కార్య

నర్సాపూర్ ఆశ్రమ పాఠశాల లో ఔట్ సోర్సింగ్ నియామకాలు

- జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.




మెదక్, నవంబర్ 19:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : నర్సాపూర్ మండలం మహమ్మాదాబాద్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల నందు 2026- 2027 సంవత్సరానికి (01) కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ పోస్టు (SGT Social) కాంట్రాక్ట్ సర్వీస్ పద్ధతి ద్వారా ణ.జుఎ మరియు T.E.T Papet - 1 మరియు (01) అకడమిక్ ఇన్స్ట్రక్టర్ (S.A. English) కోసం B.Ed మరియు Papet II ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయడానికి ఆసక్తి మరియు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధరఖాస్తుదారులు 18 నుండి 44 సం.ల మధ్య వయస్సు కలిగి పైన తెలిపిన సబ్జెక్ట్ లలో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ (CRT) గా ఎంపికైనవారికి నెలకు రూ. 21,255 /- కాంట్రాక్ట్ సర్వీస్ ద్వారా మరియు అకడమిక్ ఇన్స్ట్రక్టర్ గా ఎంపికైనవారికి నెలకు రూ. 12,000 /- ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా జీతం చెల్లించనున్నట్లు తెలిపారు. వీరిని డెమో కండక్ట్ చేసి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుంది. కావున ఆసక్తి మరియు అర్హత కలిగిన అభ్యర్థులు తమ ధరఖాస్తును అవసరమైన అన్నీ పత్రాలతో జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయం, కలెక్టర్ కాంప్లెక్స్, రెండవ అంతస్తు రూమ్ నెంబర్ ఎస్ 17 మెదక్ నందు 25-11-2026 వ తేది సాయంత్రం 5 గంటల వరకు ధరఖాస్తు చేసుకోగలరని తెలిపారు.

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

- బాసర--మాహుర్ జాతీయ రహదారి అనుసంధానానికి చర్యలు చేపట్టాలి

- నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతి



ముధోల్: నవంబర్ 19:విజన్ ఆంధ్ర : ముధోల్ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు, బాసరనుంచిమహారాష్ట్రలోని మాహూర్ వరకు జాతీయ రహదారి అనుసంధానానికి చర్యలు చేపట్టాలని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కోరారు. గురువారంహైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో నిర్వహించిన ఇండియన్ రోడ్స్ 85వ వార్షికోత్సవ సదస్సుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆయననుకలిసినియోజకవర్గంలోని రహదారుల సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వినతిపత్రం అందజేశారు. బాసర ట్రిపుల్ ఐటీ నుంచి బిద్రెల్లి వరకు, దేగాం నుంచి భైంసా వరకు నాలుగు వరుసల రహదారుల నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. భైంసా సమీపంలోని చారిత్రక సాత్‌పుల్ వంతెన విస్తీర్ణాన్ని పెంచాలని విజ్ఞప్తి చేశారు. వంతెన ఇరుకుగా ఉండటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని విస్తరణ పనులు చేపట్టాలని వివరించారు. అదేవిధంగా టెండర్ ప్రక్రియ పూర్తయిన బెల్తరోడా నుంచి నిర్మల్ వరకు జాతీయ రహదారి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. బాసర--మాహూర్ జాతీయ రహదారి అనుసంధానం పూర్తయితే ఈ ప్రాంతానికి రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు, వాణిజ్య, ఆర్థిక కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుందని ఎమ్మెల్యే వివరించారు. నియోజకవర్గంలోనిపలుగ్రామాలకుఅనుసంధానంగా ఉన్న రహదారుల దుస్థితిని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఇందిరా గాంధీ సేవలు, త్యాగాలు దేశ చరిత్రలో నిలిచిపోతాయి



జవహర్ నగర్, నవంబర్ 19, విజన్ ఆంధ్ర : మాజీ మేయర్, జవహర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను జవహర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి, మహిళా సాధికారతకు దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ మాట్లాడుతూ, ఇందిరా గాంధీ దేశం కోసం చేసిన సేవలు, తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు భారత చరిత్రలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు ఆమె జీవితం ఒక గొప్ప స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఆమె చూపిన ధైర్యం, ఆత్మవిశ్వాసం, ప్రజాసేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాసేవలో నిరంతరం ముందుండాలని తెలిపారు.డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా , మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, జిల్లా సెక్రటరీ కల్లేపల్లి సదానంద్, జిల్లా అధికార ప్రతినిధి అనంతలక్ష్మి, జవహర్ నగర్ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్ గుప్తా , ఉపాధ్యక్షులు మాట్ల వినయ్ , ప్రధాన కార్యదర్శి డి ఎస్ ఎస్ వెంకటేశ్వర్లు , గజ్వేల్ శంకర్,కోశాధికారి కిరణ్,ఎస్సీ బ్లాక్ అధ్యక్షులు మాట్ల శ్రీను, ఎస్సీ డివిజన్ అధ్యక్షులు సాయి కిరణ్, యూత్ అధ్యక్షులు, సోమేశ్వర చారి,వీర్ల భుజంగం, రాజు యాదవ్,గండి సునీత,చింత విజయ,పుష్ప,అజయ్, మధు,జూలేక, గౌతమీ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మోర్చాల నూతన అధ్యక్షులకు ఘన సన్మానం



కీసర, నవంబర్ 19, విజన్ ఆంధ్ర : భారతీయ జనతా పార్టీకి చెందిన వివిధ మోర్చాల అధ్యక్షులుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులకు నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ మోర్చా అధ్యక్షుడిగా నియమితులైన జూపల్లి నరేష్ , ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా నియమితులైన ఎర్ర వామన్ , బీజేవైఎం అధ్యక్షుడిగా నియమితులైన మధు గౌడ్ ను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్షులు పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బీజ్జ శ్రీనుగౌడ్ , నక్క కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ 2026--27 ధాన్యం కొనుగోళ్లలో పాల్గొనేందుకు రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించిన కలెక్టర్



కామారెడ్డి బ్యూరో 19 (విజన్ ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గారు ఖరీఫ్ 2026--27 ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పాల్గొనే రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పాల్గొనే ఆసక్తి గల రైస్ మిల్లర్లు అవసరమైన బ్యాంక్ గ్యారంటీ (BG) సమర్పించాలని, అలాగే ధాన్యం కేటాయింపునకు సంబంధించి అవసరమైన ఒప్పందాలను (సూస్తతీవవఎవత్ం) పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ గారు ఆదేశించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు, నిర్దేశించిన గడువులోపు సంబంధిత పత్రాలు మరియు ఇతర విధివిధానాలను పూర్తి చేయాలని రైస్ మిల్లర్లకు సూచించారు.ఖరీఫ్ 2026--27 ధాన్యం కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు రైస్ మిల్లర్లు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని అదనపు కలెక్టర్ గారు కోరారు.

కల్వకుర్తి డీఎస్పీ ఆఫీస్, ఊర్కొండ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ - సిబ్బందికి కీలక ఆదేశాలు!

- పరిశుభ్రత నుంచి పెండింగ్ కేసుల వరకు ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్...

- బాధితులకు ప్రశాంత వాతావరణం, ఫిర్యాదులపై తక్షణ స్పందన, రౌడీషీటర్లపై నిరంతర నిఘా...

- డయల్ 112కు వేగవంతమైన స్పందన...

- విలేజ్ పోలీస్ ఆఫీసర్ల బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం...

- స్టేషన్ నిర్వహణ, రికార్డుల భద్రత, క్రమశిక్షణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ సిబ్బందిని అభినందించిన ఎస్పీ!....





తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 19, విజన్ ఆంధ్ర : వార్షిక తనిఖీలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ (ఐపీఎస్) కల్వకుర్తి డీఎస్పీ ఆఫీస్ ఊర్కొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్పీ వస్తున్నారన్న సమాచారం ముందుగా లేకపోవడంతో స్టేషన్‌లో ఒక్కసారిగా హడావిడి నెలకొంది. అయితే ఎస్పీ ఎంతో ప్రశాంతంగా, ప్రతి విభాగాన్ని ఒక్కొక్కటిగా పరిశీలిస్తూ సిబ్బందితో మాట్లాడారు. రికార్డులు, రిజిస్టర్లు, స్టేషన్ పరిసరాలు, సిబ్బంది పనితీరు ఇలా అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

పోలీస్ స్టేషన్ అంటే భయం కాదు - భరోసా కలిగించాలి!

ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి, ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్ అంటే ప్రజలకు భయం కలిగించే ప్రదేశం కాకూడదని, భరోసా కలిగించే ప్రదేశంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. స్టేషన్‌కు వచ్చే బాధితులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని, వారు ఇచ్చే ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి, పారదర్శక విచారణ ద్వారా సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.

బాధితుడు స్టేషన్‌కు వస్తే గౌరవంగా మాట్లాడాలని, అతడి సమస్యను ఓపికగా వినాలని, ఫిర్యాదు తీసుకోవడంలో జాప్యం చేయవద్దని ఎస్పీ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఫిర్యాదుదారుడు ఎంత చిన్నవాడైనా, ఎంత పెద్దవాడైనా అందరినీ సమానంగా చూడాలని, కులం, మతం, పార్టీ, డబ్బు చూడకుండా న్యాయం చేయాలని ఆయన అన్నారు. పోలీసుల ప్రవర్తనే ప్రజలకు పోలీస్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచుతుందని ఆయన గుర్తు చేశారు.

డయల్ 112 - ఒక్క కాల్ కూడా మిస్ కావద్దు!

డయల్ 112 ద్వారా వచ్చే కాల్స్‌పై త్వరితగతిన స్పందిస్తూ, బాధితులకు సకాలంలో సహాయం అందించాలని బ్లూ కోల్ట్ సిబ్బందికి ఎస్పీ సూచించారు. అత్యవసర సమయంలో నిమిషాల వ్యవధిలోనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోవాలని, ఒక్క కాల్ కూడా మిస్ కాకూడదని ఆయన అన్నారు.

రోడ్డు ప్రమాదం జరిగినా, గొడవ జరిగినా, మహిళలపై వేధింపులు జరిగినా 112కు కాల్ చేసిన వెంటనే పోలీసులు అక్కడ ఉండాలని, అదే నిజమైన పోలీసింగ్ అని ఎస్పీ అన్నారు. 112 వ్యవస్థే ప్రజలకు పోలీసులపై నమ్మకాన్ని పెంచుతుందని, దానిని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బ్లూ కోల్ట్ వాహనాలు ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని, పెట్రోలింగ్ నిరంతరం జరగాలని ఆదేశించారు.

రౌడీషీటర్లపై నిరంతర నిఘా - ఉపేక్షించవద్దు!

అలాగే స్థానిక రౌడీషీటర్ల వివరాలను అడిగి తెలుసుకొని వారి కదలికలపై నిరంతర నిఘా మరియు పర్యవేక్షణ ఉండాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు. రౌడీషీటర్లు ఎక్కడ ఉన్నా, ఏం చేస్తున్నా, ఎవరితో తిరుగుతున్నా పోలీసులకు తెలియాలని, వారు ఏ చిన్న నేరానికి పాల్పడినా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

గ్రామాల్లో శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని ఉపేక్షించవద్దని, గంజాయి, మద్యం, అక్రమ ఇసుక, భూ కబ్జాలు వంటి వాటికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. రౌడీషీటర్లను నెలకొకసారి పిలిపించి కౌన్సెలింగ్ చేయాలని, వారి ప్రవర్తనలో మార్పు వచ్చేలా చూడాలని సూచించారు.

విలేజ్ పోలీస్ ఆఫీసర్లే గ్రామాలకు కళ్లు!

గ్రామ స్థాయిలో విధులు నిర్వర్తించే విలేజ్ పోలీస్ ఆఫీసర్లు తమ పరిధిలోని గ్రామాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా ముందు విలేజ్ పోలీస్ ఆఫీసర్‌కే తెలియాలని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని ఆయన అన్నారు. గ్రామాల్లో చిన్న చిన్న గొడవలు పెద్దవి కాకుండా ముందే పరిష్కరించాలని, కుల, భూ వివాదాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సర్పంచ్‌లు, పెద్దలతో సమన్వయంతో పని చేయాలని ఎస్పీ సూచించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ అంటే గ్రామానికి రక్షకుడిలా ఉండాలని ఆయన అన్నారు.

రిసెప్షన్, సైబర్, సీసీటీవీ - మూడు కీలక విభాగాలు!

పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్, సైబర్ క్రైమ్ వారియర్, సీసీటీవీ ఇంచార్జ్ మరియు ఇతర సిబ్బంది పనితీరును సమీక్షించి వారి విధులకు సంబంధించిన పలు సూచనలు చేశారు. రిసెప్షన్‌లో కూర్చున్న సిబ్బందే స్టేషన్‌కు ముఖమని, వారు నవ్వుతూ, మర్యాదగా మాట్లాడాలని ఎస్పీ అన్నారు.

సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆన్‌లైన్ మోసాలు, ఫోన్ మోసాల బారిన పడకుండా గ్రామాల్లో ప్రచారం చేయాలని ఆదేశించారు. సీసీటీవీలు ఎప్పుడూ పనిచేసేలా చూడాలని, ముఖ్య కూడళ్లు, దేవాలయాలు, పాఠశాలల వద్ద సీసీటీవీ నిఘా పెంచాలని సూచించారు.

పెండింగ్ కేసులు ఉండకూడదు!

స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకుంటూ, ఎలాంటి కేసులు పెండింగ్‌లో ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. పెండింగ్ కేసుల వల్ల బాధితులకు న్యాయం ఆలస్యం అవుతుందని, అందుకే ప్రతి కేసును వేగంగా, పారదర్శకంగా పరిష్కరించాలని ఆయన సూచించారు. పాత కేసులను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని, కోర్టుకు వెళ్లాల్సిన కేసుల్లో సాక్ష్యాలను సక్రమంగా సమర్పించాలని ఆదేశించారు.

సిబ్బందిని అభినందించిన ఎస్పీ!

ఈ తనిఖీలో పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల భద్రత, సిబ్బంది కనబరిచిన క్రమశిక్షణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసు వ్యవస్థ మరింత బలోపేతంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కల్వకుర్తి డిఎస్పి సాయి వెంకట్ రెడ్డి, కల్వకుర్తి సీఐ భీమ్ కుమార్, ఊర్కొండ ఎస్ఐ రమాదేవితో పాటు కల్వకుర్తి సబ్ డివిజన్ కింద ఉన్న ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరులో కర్నూలు కుర్రాళ్ల గురి దెబ్బ - గోవా నేషనల్స్‌కు దూసుకెళ్లిన తెలుగు షూటర్లు!

- 70వ రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్‌లో కర్నూలు హవా

- అండర్-17 ఓపెన్ సైట్‌లో రామ్ జిగ్నేష్‌కు స్వర్ణం, పల్లె అభిషయ్‌కు కాంస్యం

- ఆర్.కె. అకాడమీ శిక్షణకు దక్కిన ఘనత

- నవంబర్ 23 నుంచి 27 వరకు గోవాలో జాతీయ పోటీలు

- కలెక్టర్ సిరి చేతుల మీదుగా ఘన సత్కారం!

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 19, విజన్ ఆంధ్ర : రైఫిల్ చేతిలో పట్టుకుంటే చాలు - కర్నూలు కుర్రాళ్ల కళ్లలో కనిపించేది ఒక్కటే - లక్ష్యం! ఆ లక్ష్యాన్ని ఛేదించే వరకు వారి ఏకాగ్రత చెదరదు. అదే గురి ఇప్పుడు నెల్లూరులో రాష్ట్ర స్థాయిలో మోగింది. ఇక అదే గురితో వారు గోవా వేదికగా జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు సిద్ధమవుతున్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (SGFI) ఆధ్వర్యంలో నవంబర్ 14 నుండి 16, 2026 వరకు నెల్లూరులో జరిగిన 70వ రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలలో కర్నూలు జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన అత్యుత్తమ షూటర్లు పోటీపడిన ఈ పోటీలలో కర్నూలు జిల్లా పేరు మరోసారి మారుమోగింది.

ఆర్.కె. అకాడమీ నుంచి ఇద్దరు స్టార్లు!

కర్నూలుకు చెందిన ఆర్.కె. రైఫిల్ షూటింగ్ అకాడమీ (R.K. Rifle Shooting Academy) క్రీడాకారులు రామ్ జిగ్నేష్ మరియు పల్లె అభిషయ్ అండర్-17 (U/17) ఓపెన్ సైట్ విభాగంలో అద్భుత ప్రతిభ చూపి వరుసగా ప్రథమ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. రామ్ జిగ్నేష్ - ప్రథమ స్థానం. తన ప్రతి షాట్‌లోనూ ఖచ్చితత్వం, నిబ్బరం చూపించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఒత్తిడిలో కూడా చెదరని ఏకాగ్రతే అతడి బలం. పల్లె అభిషయ్ - తృతీయ స్థానం. అదే విభాగంలో తన గురితో కాంస్య పతకాన్ని సాధించి కర్నూలుకు మరో పతకాన్ని తెచ్చాడు. ఇద్దరూ ఒకే అకాడమీ నుంచి, ఒకే జిల్లా నుంచి టాప్-3లో నిలవడం అంటే ఆ అకాడమీ శిక్షణ ఎంత పకడ్బందీగా ఉందో చెప్పడానికి నిదర్శనం.

గురి వెనుక ఎంతో సాధన!

రైఫిల్ షూటింగ్ అంటే కేవలం ట్రిగ్గర్ నొక్కడం కాదు. శ్వాస మీద నియంత్రణ, చేతి స్థిరత్వం, కంటి ఏకాగ్రత, మనసు ప్రశాంతత - ఇవన్నీ కలిస్తేనే లక్ష్యం ఛేదించగలం. రామ్ జిగ్నేష్, అభిషయ్‌లు రోజూ గంటల తరబడి సాధన చేసి, కోచ్‌ల సూచనలను తు.చ. తప్పకుండా పాటించి ఈ స్థాయికి ఎదిగారని అకాడమీ నిర్వాహకులు తెలిపారు. పోటీ సమయంలో ఎదురైన ఒత్తిడిని కూడా వారు చాలా చాకచక్యంగా ఎదుర్కొన్నారని, చివరి షాట్ వరకు తమ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదని కోచ్‌లు ప్రశంసించారు.



ఇక లక్ష్యం గోవా - నేషనల్స్!

ఈ విజయంతో వీరిద్దరూ నవంబర్ 23 నుండి 27 వరకు గోవాలో జరగనున్న జాతీయ స్థాయి (Nationals) పోటీలకు ఎంపికయ్యారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే అత్యుత్తమ షూటర్లతో వీరు పోటీపడనున్నారు. ఇది వారికి మరో పెద్ద అవకాశం. గోవాలో కూడా ఇదే గురితో సత్తా చాటి కర్నూలుకు, ఆంధ్రప్రదేశ్‌కు పేరు తీసుకురావాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. నేషనల్స్‌లో రాణిస్తే వీరికి అంతర్జాతీయ పోటీలకు కూడా మార్గం సుగమం అవుతుంది. భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో కూడా తెలుగు షూటర్లు సత్తా చాటాలని క్రీడాభిమానులు కోరుకుంటున్నారు.



కలెక్టర్ సిరి ప్రత్యేక అభినందనలు - తల్లిదండ్రుల ఆనందం!

ఈ సందర్భంగా విజేతలను కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీమతి సిరి గారు ప్రత్యేకంగా అభినందించి, జాతీయ స్థాయి పోటీలలో కూడా రాణించాలని ఆశీర్వదించారు. చిన్న వయసులోనే ఇంత పెద్ద విజయం సాధించడం గొప్ప విషయమని, వారి కృషి ఇతర విద్యార్థులకు స్ఫూర్తి అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ శ్రీ లక్ష్మయ్య గారు, క్రీడాకారుల తల్లిదండ్రులు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. తమ పిల్లల విజయాన్ని చూసి తల్లిదండ్రుల కళ్లలో ఆనందం, గర్వం కనిపించాయి. కర్నూలు జిల్లా నుంచి మరింత మంది క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని అందరూ ఆకాంక్షించారు.

జిల్లాలో స్పెషల్ రైస్ కౌంటర్ ప్రారంభం

సామాన్యులకు తక్కువ ధరలకే నాణ్యమైన సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి బ్యూరో నవంబర్ 19 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ ఆదేశాల మేరకు బాన్సువాడ పట్టణంలోని తిరుమల రైస్ షాప్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక సన్న బియ్యం విక్రయ కేంద్రం (స్పెషల్ రైస్ కౌంటర్)ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్-నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా వర్షపాతం తగ్గడం, తద్వారా వ్యవసాయ ఉత్పత్తులపై ప్రభావం పడటం వంటి పరిణామాల నేపథ్యంలో సన్న బియ్యం ధరలు పెరుగుతున్నాయని తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలను నియంత్రించడంతో పాటు సామాన్య ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని అందుబాటు ధరల్లో అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ధరల పర్యవేక్షణ (ప్రైస్ మానిటరింగ్) చేపడుతూ ప్రత్యేక రైస్ కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కౌంటర్ ద్వారా బహిరంగ మార్కెట్ ధరల కంటే తక్కువ ధరలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని విక్రయిస్తున్నట్లు తెలిపారు. రేషన్ (ఖీూజ) కార్డులు కలిగిన వారితో పాటు, రేషన్ కార్డులు లేని అల్పాదాయ వర్గాల ప్రజలు కూడా ఈ ప్రత్యేక కౌంటర్ల ద్వారా బియ్యాన్ని కొనుగోలు చేయవచ్చని స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని సరసమైన ధరలకు అందించడం, మార్కెట్‌లో ధరల పెరుగుదలను నియంత్రించడం ఈ ప్రత్యేక కౌంటర్ల ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక రైస్ కౌంటర్‌లో బియ్యం రకాలు, విక్రయ ధరలు

బియ్యం రకం। కిలో ధర। 26 కిలోల బ్యాగ్ ధర

దీూ కొత్త బియ్యం। రూ. 53/-। రూ. 1,378/-

దీూ స్టీమ్ బియ్యం। రూ. 64/-। రూ. 1,664/-

=చీ= కొత్త బియ్యం (తెలంగాణ సోనా)। రూ. 64/-। రూ. 1,664/-

నమీ స్టీమ్ బియ్యం। రూ. 72/-। రూ. 1,872/-

జీూ= స్టీమ్ బియ్యం। రూ. 78/-। రూ. 2,028/-

ప్రభుత్వ ఆదేశాల మేరకు బాన్సువాడలో ప్రత్యేక రైస్ కౌంటర్ ఏర్పాటు చేయడానికి సహకరించిన తిరుమల రైస్ షాప్ నిర్వాహకులు వెంకన్నను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విక్టర్ అదనపు కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో రవీందర్ రెడ్డి, తాసిల్దార్ రాజా నరేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ గంగాధర్, అధికారులు తదితరులు ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలకు చేరువ చేయడంలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి బ్యూరో నవంబర్ 19 (విజన్ ఆంధ్ర) : జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక క్యాంపుల నిర్వహణ నవంబర్ 20 నుంచి డిసెంబర్ 18 వరకు అర్హులైన కుటుంబాల వివరాల నమోదు నవీకరించిన వెబ్ అప్లికేషన్ ద్వారా అర్హులైన కుటుంబాల వివరాల సేకరణ ప్రతి అర్హత కుటుంబానికి బీమా భద్రత కల్పించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి ప్రస్తుతం ప్రభుత్వంలో అమలులో ఉన్న ఇతర బీమా పథకాలు యథాతథంగా కొనసాగుతాయి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు సంబంధించి జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల పరిధిలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి, ఇంది

ధాన్యం సేకరణలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

ఓ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 19 విజన్ ఆంధ్ర : జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, జిల్లా మేనేజర్స్ శ్రీకళ, జిల్లా సహకార అధికారి కరుణాకర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్లతో కలిసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పి సి ఎస్ ఎ పి లో పొందుపరిచిన మొత్తం 16 ప్రశ్నలకు అనుగుణంగా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడంతో పాటు, కొనుగోలు కేంద్రాలు ఎల్-3 స్థాయి ధ్రువీకరణ సాధించేలా కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియతో పాటు రైతులకు చెల్లింపులు సైతం ఎలాంటి జాప్యం లేకుండా సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ఎఫ్ఏక్యూ నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని, ప్రతి స్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ జరపాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లు, గన్నీ సంచుల నిల్వలు, రవాణా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ధాన్యం సేకరణ నుంచి రవాణా, చెల్లింపుల వరకు ప్రతి అంశంలో పారదర్శకత పాటించాలని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన, ఏవైనా అక్రమాలు జరిగినట్లు గుర్తిస్తే సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవనాల నిర్మాణం వేగవంతం చేయాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 19 (విజన్ ఆంధ్ర) : వనపర్తి పట్టణంలో జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల నూతన భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న నూతన జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు నత్తనడకన సాగుతుండటంపై ఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ అధికారులపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దిష్ట సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాంట్రాక్టర్ కు వెంటనే సమాచారం అందించి పనుల వేగం పెంచేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం జూనియర్ కళాశాల మైదానాన్ని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులు సాయంత్రం వేళల్లో సైతం క్రీడా కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు అనువుగా ఉండేలా మైదానంలో ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని జిల్లా యువజన, క్రీడల అధికారిని ఆదేశించారు.తదుపరి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వద్ద నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదుల పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి డిసెంబర్ 1వ తేదీ నాటికి భవనాన్ని పాఠశాల యాజమాన్యానికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ కు సూచించారు. అదేవిధంగా పాఠశాల ముందు విద్యార్థుల భద్రత, సౌకర్యార్థం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించేందుకు చేపట్టిన నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.కలెక్టర్ వెంట జెడ్పీ సీఈవో యాదయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అవిలయ్య, డి వై ఎస్ ఓ సుధీర్ రెడ్డి, ఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు, ఇతర విద్యాశాఖ అధికారులు ఉన్నారు.

మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి. కృష్ణయ్య







వనపర్తి జిల్లా ప్రతినిధి,నవంబర్ 19 (విజన్ ఆంధ్ర) : మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించాలని డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి. కృష్ణయ్య అన్నారు.జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి కళార్చన ఆదేశాల మేరకు గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు మరియు బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవిత లక్ష్యాన్ని నిర్ణయించుకొని లక్ష్యాలను సాధించే వరకు పోరాడాలని సూచించారు.మోటార్ వెహికల్ చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు బాల బాలికలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలియజేశారు. ఈ చట్ట ప్రకారం ఎవరైనా వాహనాలు నడిపితే 25 వేల రూపాయల జరిమానా, మూడు సంవత్సరాల జైలు శిక్ష తల్లిదండ్రులకు విధించబడుతుందని తెలిపారు. అదేవిధంగా ఫోక్సో యాక్ట్ గురించి వివరించారు.ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నంబర్ ను సంప్రదించవచ్చని తెలియజేశారు.కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. రఘు, కళాశాల మరియు పాఠశాల బృందం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

దేశానికి ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

- ఉక్కు మహిళ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు





వనపర్తి జిల్లా ప్రతినిధి,నవంబర్ 19 (విజన్ ఆంధ్ర) : భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా పార్కులోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య పాల్గొని మాట్లాడారు. దేశ సమైక్యత, సమగ్రత, అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు భారత చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. ధైర్యం, దృఢ సంకల్పం, అసాధారణ నాయకత్వ పటిమతో దేశానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన గొప్ప నాయకురాలని కొనియాడారు. ఆమె ఆశయాలు, ప్రజాసేవ పట్ల అంకితభావం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.అనంతరం ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ జిల్లా జనరల్ ఆస్పత్రిలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో పాటు వారి సహాయకులు, సేవకులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ప్రజాసేవే లక్ష్యంగా సాగిన ఇందిరాగాంధీ జీవితాన్ని స్మరించుకుంటూ, సేవా కార్యక్రమాల ద్వారా ఆమెకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కదిరే రాములు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ధనలక్ష్మి, విజయలక్ష్మి, రమాదేవి, మహేశ్వరి, పీతంబర్, పరశురాం, క్రాంతి కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్దన్ సాగర్, బి. కృష్ణ, మైనార్టీ జిల్లా అధ్యక్షులు అయబ్ ఖాన్, ఎండి బాబా, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, జయమ్మ, ఆంజనేయులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవోపేతంగా ప్రారంభమైన "శ్రీమద్ భాగవత కథా ప్రవచనం"

భాగవత శ్రవణం, భక్తికి మార్గం, మానవ జీవితానికి పరమార్థం : స్వామి గోవింద్ దేవ్ గిరి జీ మహారాజ్



హైదరాబాద్ నవంబర్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని, ధార్మిక విలువలను ప్రజలలో పెంపొందించే మహోన్నత సంకల్పంతో శ్రీమద్ భాగవత కథా ప్రవచన సప్తాహ మహోత్సవం పరమపూజ్య స్వామి గోవింద్ దేవ్ గిరి జీ మహారాజ్ దివ్య ప్రవచనామృతం, మంత్రాలయం కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన "మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి" పవిత్ర సన్నిధిలోని మంత్రాలయం దేవస్థానం ప్రాంగణం (వేదవ్యాస ధామ్) వేదికగా ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవోపేతంగా ప్రారంభమైంది. 2026 నవంబర్ 18వ తేదీ నుంచి నవంబర్ 24వ తేదీ వరకు ఏడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించబడుతోన్న ఈ పవిత్ర భాగవత జ్ఞానయజ్ఞానికి పరమపూజ్యుడు, ప్రఖ్యాత ఆధ్యాత్మిక ప్రవచనకర్తలు స్వామి గోవింద్ దేవ్ గిరి జీ మహారాజ్ హాజరై ప్రారంభించారు. స్వామి గోవింద్ దేవ్ గిరి జీ మహారాజ్ తన అమృతవాణితో భక్తులకు శ్రీమద్ భాగవత మహాపురాణంలోని ఆధ్యాత్మిక తత్వాలను, భగవంతుని లీలావిశేషాలను, భక్తి మార్గంలోని విశిష్టతను భక్తులకు తన ప్రవచనాల ద్వారా జ్ఞానాన్ని, వెలుగును అందిస్తున్నారు. శ్రీమద్ భాగవతం భారతీయ సనాతన ధర్మ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మహాపురాణం అని, భగవంతునిపై అచంచలమైన భక్తి, ధర్మబద్ధమైన జీవనం, నిస్వార్థ సేవ, మానవతా విలువలు, ఆత్మజ్ఞానం వంటి ఉన్నతమైన జీవన సూత్రాలను భాగవతం అందరికీ బోధిస్తుందన్నారు. భగవాన్ శ్రీకృష్ణుని దివ్య చరిత్ర, భక్త ప్రహ్లాదుడు, ధ్రువుడు వంటి మహాభక్తుల ఆదర్శ జీవితం, భగవంతునిపై సంపూర్ణ శరణాగతి, భక్తి యొక్క మహిమ వంటి అంశాలు మానవ జీవితానికి ఆధ్యాత్మిక మార్గదర్శకత్వాన్ని అందిస్తాయని భక్తులకు స్వామి గోవింద్ దేవ్ గిరి జీ మహారాజ్ తెలియజేశారు. నేటి ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళనలు, కుటుంబ, సామాజిక సమస్యల మధ్య మానవుడు ప్రశాంతతను, మనోనిగ్రహాన్ని, జీవితానికి సరైన దిశను పొందడానికి ఆధ్యాత్మిక జ్ఞానం ఎంతో అవసరం అని తెలిపారు. ఈ నేపథ్యంలో శ్రీమద్ భాగవత ప్రవచనాలు వ్యక్తిగత జీవితంలో సద్గుణాలను పెంపొందించడంతో పాటు కుటుంబ వ్యవస్థలో ప్రేమ, ఐకమత్య, పెద్దల పట్ల గౌరవం, సమాజంలో ధర్మబద్ధమైన ఆలోచనలను పెంపొందించడానికి దోహదపడతాయని స్వామి గోవింద్ దేవ్ గిరి జీ మహారాజ్ భక్తులకు తెలియజేశారు. కార్యక్రమ నిర్వాహకుడు హరినారాయణ వ్యాస్ జీ ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, ఏడు రోజుల భాగవత జ్ఞానయజ్ఞం ద్వారా భక్తులలో భగవద్భక్తి, సనాతన ధర్మంపై అవగాహన, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవభావం మరింత పెంపొందించాలనే ప్రధాన ఉద్దేశ్యంతో ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు, ఆధ్యాత్మిక సాధకులు, యువత, మహిళలు, కుటుంబ సభ్యులు, సనాతన ధర్మాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరమపూజ్య స్వామీజీ వారి దివ్య ప్రవచనామృతాన్ని ఆలకించి, శ్రీమద్ భాగవత జ్ఞానామృతాన్ని ఆస్వాదించి భగవంతుని కృపకు పాత్రులు కావాలని తెలియజేసారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక రఘునాథ్ పై వ్యక్తిగత విమర్శలు....

భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 19 విజన్ ఆంధ్ర కేంద్ర ప్రభుత్వము మంచిర్యాల కేంద్రంగా నాలుగు వైపులా జాతీయ రహదారులు నిర్మించడాన్ని జీర్ణించుకోలేని కొందరు నాయకులు రఘునాథ్ వేరబెల్లి పై వ్యక్తిగత విమర్శలు చేస్తూ రైతులను రెచ్చగొడుతున్నారని భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. ఆయన చెన్నూరులో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము భవిష్యత్తులో పెరిగే ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనంత వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే లకు ప్రాధాన్యత ఇస్తూ త్వరితగతిన అభివృద్ధి పనులు చేపడుతుందని అందులో భాగంగానే అనేక సర్వేలు నిర్వహించిన అనంతరం జగిత్యాల నుంచి మంచిర్యాల వరకు నిర్మించే జాతీయ రహదారి 63ని గ్రీన్ ఫీల్డ్ హైవేగా పరిగణించాలని నిర్ణయించి పనులను ప్రారంభించిందని ఆయన అన్నారు ఒక నాయకుడు ప్రభావితం చేస్తే అలైన్మెంట్ మార్చే స్థాయిలో కేంద్ర ప్రభుత్వ జాతీయ రహదారుల శాఖ లేదని దానికి సంబంధించిన నియమ నిబంధనల ప్రకారం ఈ ప్రాంత ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూరే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఈ విషయాన్ని రైతులు గమనించాలని ఆయన అన్నారు... మంచిర్యాల కేంద్రంగా ఒకవైపు వరంగల్ నాగపూర్ నిజామాబాద్ జగదల్పూర్ జాతీయ రహదారులు నిర్మాణం జరుగుతుంటే గత ఎమ్మెల్యే ఎన్నికలలో ఎమ్మెల్యేగా రెండో స్థానంఉన్న రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు రఘునాథ్ వేరబెల్లి కి మంచి పేరు వస్తుందని కొందరు రాజకీయ నిరుద్యోగులు కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమ్మక్కై రైతులను రెచ్చగొట్టి భాజపా నాయకులు రఘునాథ్ వేరబెల్లి దిష్టిబొమ్మలు దగ్ధం చేయించడం వారికి వ్యతిరేకంగా ప్రైస్లో మీడియాలో కథనాలు వేయించడం లాంటివి చేస్తున్నారని ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు... కేంద్ర ప్రభుత్వం సాధ్యమైనంత వరకు లిమిటెడ్ యాక్సెస్ హైవేల నిర్మాణం చేసి ప్రయాణ సమయాన్ని తగ్గించి ప్రజలకు మేలు చేయాలని ప్రయత్నం చేస్తుందని... రైతులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం కూడా చెల్లించి ఆదుకుంటుందని ఆయన అన్నారు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సైతం అలైన్మెంట్ రద్దు చేయాలని చెప్పలేదనే విషయాన్ని రైతులు గుర్తించాలని ఆయన అన్నారు.

హెచ్ఐవీ నియంత్రణ లక్ష్యాల సాధనలో మంచిర్యాల జిల్లాకు 'సురక్షిత జిల్లా' గుర్తింపు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 19 విజన్ ఆంధ్ర : జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన హెచ్ఐవీ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా 95:95:95 లక్ష్యాలను విజయవంతంగా సాధించిన మంచిర్యాల జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని 20 సురక్షిత జిల్లాల జాబితాలో స్థానం సంపాదించిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అధికారుల బృందం కలెక్టర్ ను శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాల అమలులో జిల్లా యంత్రాంగం చూపిన అంకితభావం, సమర్థవంతమైన నాయకత్వం, వివిధ శాఖల మధ్య సమన్వయం, అందించిన సహకారంతో ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ, దిశ బృందం, వివిధ స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో జిల్లాలో హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు, చికిత్స సేవలు, ప్రజలలో అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమష్టిగా కృషితో నిర్దేశిత లక్ష్యాలను సాధించగలిగామని తెలిపారు. హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టడం, వ్యాధి నిర్ధారణ పరీక్షలను విస్తృతం చేయడం, బాధితులకు సకాలంలో చికిత్స అందించడం, ప్రజలలో అపోహలను తొలగించి అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ మంచిర్యాల జిల్లాను సురక్షిత జిల్లాగా కొనసాగించేందుకు సమష్టిగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి జి ఎ సి ఎ సి ఎస్ జాయింట్ డైరెక్టర్ (ప్రివెన్షన్) కె.ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, హెచ్ఐవి/ఎయిడ్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. సుధాకర్ నాయక్, దిశ సిపిఎం నీలిమ, మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, సిఎస్ఓ రాజేష్, డీఎండీఓ సంతోష్, అధికారులు, మంచిర్యాల సంపూర్ణ సురక్ష కేంద్రం బృందం సభ్యులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లో పలువురు మహిళా నేతల చేరిక జిల్లా అధ్యక్షుడి సమక్షంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానం



రెబ్బెన మండలంలో తెలంగాణ రక్షణ సేన ప్రచారం

ఆసిఫాబాద్, నవంబర్ 19 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షుడు కిర్మిల్ల వినోద్ చారి ఆధ్వర్యంలో గురువారం పలువురు మహిళా నాయకురాళ్లు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కాగజ్‌నగర్‌కు చెందిన దుర్గం రేవతి, కెరమెరికి చెందిన రంటేంకి అక్షరతో పాటు పలువురు మహిళా నాయకురాళ్లు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలకు ఆకర్షితులై మహిళా నాయకురాళ్లు పార్టీలో చేరడం సంతోషకరమని తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని రాజారాం, చిలుకమారిగూడ తదితర గ్రామాల్లో పర్యటించి పార్టీ లక్ష్యాలు, ఆశయాలను ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారం, తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందని ప్రజలకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షుడు కిర్మిల్ల వినోద్ చారి, రాష్ట్ర నాయకుడు కావేటి మనోహర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశోక్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఉప్పరి నగేష్, ఆదివాసీ జిల్లా అధ్యక్షుడు కొట్నాక కిషన్, టైగర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెందూరు ధర్మ, గిరిజన సంఘం నాయకులు వినోద్, తిరుపతి, మహిళా సంఘం నాయకులు రంటేంకి అక్షర, దుర్గం రేవతి తదితరులు పాల్గొన్నారు

ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (విజన్ ఆంధ్ర) : భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ ఇందిరా గాంధీ 109వ జయంతి సందర్భంగా హన్మకొండ జిల్లా జి డబ్ల్యూ ఎం సి 55వ డివిజన్ భీమారం మెయిన్ రోడ్డులోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం అరుణ్ పాల్గొని ఇందిరా గాంధీ సేవలను, దేశ అభివృద్ధికి ఆమె చేసిన కృషిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్క రాజు, సంగాల చిట్టిబాబు, తాళ్ళ రమేష్, నమిండ్ల సునీల్, అటికం రవి, రాయికంటి సుధాకర్, గడ్డం గోపీనాథ్, నాతి భాస్కర్, అటికం మహేందర్, అటికం ప్రదీప్, శాగంటి సదానందం, మానుపాటి విజేందర్, నమిండ్ల మొగిలి, కోటగిరి సారంగపాణి, గోపరబోయిన కొమురయ్య, బొక్క ప్రభాకర్, సంగాల సుదర్శన్, సంగాల శ్రీధర్, సంగాల సుమన్, భరత్, వంశీ, రాకేష్, పల్లపు రఘు, చోటు, నల్లతీగల హరీష్, మురళి, కార్యకర్తలు, తదితరులు పాల్గొని ఇందిరా గాంధీ కి ఘన నివాళులర్పించారు.

అల్వాల్ పీహెచ్ సీ ను సందర్శించిన దక్షిణ-తూర్పు ఆసియా డాక్టర్ల బృందం



అల్వాల్ , నవంబర్ 19, విజన్ ఆంధ్ర: దక్షిణ-తూర్పు ఆసియా డాక్టర్ల ప్రాంతీయ బృందం గురువారం అల్వాల్ పీహెచ్ సీ ను సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో అమలు చేస్తున్న అసంక్రమిత వ్యాధుల (ఎన్ సీ డీ) కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో యుఎస్ ఏ, బంగ్లాదేశ్, నేపాల్, మాల్దీవులు, తైవాన్ దేశాలకు చెందిన ప్రతినిధులు ఉన్నారు. పీహెచ్ సీ స్థాయిలో ఎన్ సీడీ కార్యక్రమం అమలు తీరు, దాని డిజిటలైజేషన్ గురించి వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో అధికారుల డబ్ల్యూ హెచ్ ఓ డా. అబ్దుల్ వస్సే,పీక్యూ, ఎన్ సీడీ డా. చంద్రకళ, మెడికల్ ఆఫీసర్ డా. శ్రీకాంత్, అల్వాల్ పీహెచ్ సీ , సూపర్‌వైజర్ అరుణ, ఫార్మసిస్ట్ సృజన, ఎన్ సీడీ స్టాఫ్ నర్స్ ప్రణయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ సీడీ కార్యక్రమానికి సంబంధించి క్రింది అంశాలను వివరించారు. ఔట్ పేషెంట్ (ఓపీ) సేవల నిర్వహణ విధానం, రోగుల రిజిస్ట్రేషన్, ఎన్ సీడీ కార్నర్‌లో నిర్వహించే వ్యాధుల స్క్రీనింగ్, తదుపరి పరీక్షలు, మందుల లభ్యత, మందుల సరఫరా వ్యవస్థ నిర్వహణ, ఎన్ సీడీ సేవల డిజిటలైజేషన్, రోగుల తదుపరి ఫాలో-అప్, ఈ కార్యక్రమం అమలులో ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లు, వాటి వివరాలు వెల్లడించారు. అల్వాల్ పీహెచ్ సీలో అమలు చేస్తున్న ఎన్ సీడీ కార్యక్రమం గురించి సందర్శించిన బృందానికి పూర్తి వివరాలను తెలియజేశారు.

ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం

కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి నియోజకవర్గ ఇన్చార్జి తోట లక్ష్మీకాంతరెడ్డి



అల్వాల్ , నవంబర్ 19, విజన్ ఆంధ్ర: భారతదేశపు తొలి మహిళ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీ యమని కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి నియోజకవర్గ ఇన్చార్జి తోట లక్ష్మీకాంత రెడ్డి అన్నారు. ఇందిరా గాంధీ 109 వ జయంతి సందర్భంగా ఓల్డ్ అల్వాల్ ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి ఆయన పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరాగాంధీ జయంతిని జాతీయ సమైక్యత దినోత్సవం మగా జరుపుకోవటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో ఆయనతో పాటు బొబ్బిలి సురేందర్ రెడ్డి కేబుల్ శేఖర్ అశోక్ రెడ్డి సంజీవ్ కుమార్ కృష్ణ గౌడ్ మల్లెల శివ, సూర్య కిరణ్ దేవేందర్ బలవంత రెడ్డి సాయి కుమార్ సాయిరాం గౌడ్ వేణు గౌడ్ శరత్ మధు అక్రమ పాషా సంజీవ్ మహిళా అధ్యక్షురాలు వీనస్ మేరీ పద్మ జ్యోతి యాదవ్ నిర్మల సుకన్య తదితరులు పాల్గొన్నారు

మానవత్వం చాటిన మహేందర్ రెడ్డి

- రోడ్డు ప్రమాద బాధితునికి అండగా నిలిచి ఆసుపత్రికి తరలించిన మహేందర్ రెడ్డి.

- మెరుగైన వైద్యం కోసం అధికారులకు ఆదేశం



మేడ్చల్, మల్కాజ

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాను విజయవంతంగా నిర్వహించాలి

- ప్రస్తుతానికి ఆహార భద్రత కార్డు ఉన్న వారికే అవకాశం అని వెల్లడి

- ఎక్కడి నుండి అయిన వివరాలు నమోదు చేసుకునే వెసులుబాటు - కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, నవంబర్ 19 :(విజన్ ఆంధ్ర) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం జిల్లాలో సాఫీగా అమలయ్యేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఈ పథకం అమలు కోసం చేపట్టాల్సిన ఏర్పాట్ల విషయమై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమావేశం నిర్వహించి కీలక సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని మున్సిపల్ కార్యాలయాలు, మండల కేంద్రాల్లోని గ్రామ పంచాయతీలలో జీవిత బీమా వివరాల నమోదు కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఈ నెల 20వ తేదీ నుండి వివరాల నమోదు చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ మొత్తం ఆన్ లైన్లో చేయాల్సి ఉన్నందున ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కుటుంబ సభ్యుల వివరాలు, నామినీలు, వయసు, బంధుత్వ వివరాలు సరిగ్గా నమోదు చేయాలని తెలిపారు. ప్రత్యేక శిబిరాలలో హెల్ప్ డెస్క్, కంప్యూటర్, ఆన్ లైన్ సదుపాయం తదితర వసతులు ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. వివరాలు నమోదు చేసే ఆపరేటర్లు క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, ఎంపీడీఓలు నిశిత పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఆహార భద్రత కార్డు నెంబర్ ఆధారంగా ఆన్ లైన్లో వివరాలు నమోదు చేసిన మీదట బీమా చేసుకున్న వ్యక్తి మొబైల్ ఫోన్ కు సమాచారం వస్తుందని అన్నారు. నామినీల వివరాలు తెలుపాల్సి ఉన్నందున బీమా చేసుకునే వ్యక్తి నమోదు శిబిరానికి తప్పనిసరి భౌతికంగా హాజరై వివరాలు అందించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే నామినీలు రావాల్సిన అవసరం లేదని అన్నారు. ఆహార భద్రత కార్డు కలిగి ఉన్న కుటుంబాల వారు ఎక్కడి నుండి అయినా సరే ఈ పథకం కింద తమకు అనుకూలమైన శిబిరానికి వెళ్లి వివరాల నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. కాగా, రిజిస్ట్రేషన్ వివరాలను ప్రత్యేకంగా రిజిస్టర్ లో పొందుపరుస్తూ, రోజువారీగా నివేదిక రూపంలో జిల్లా యంత్రాంగానికి వివరాలు పంపాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఈ పథకాన్ని అధికారులంతా సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, జెడ్పీ సీఈఓ సాయిగౌడ్, డీఆర్డీఓ సాయన్న, నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేదవాడి నడకకు 'కొత్త ఊపిరి'..!!

- కార్పొరేట్ వైద్యానికి 'సవాల్'

- 15 రోజుల్లోనే 5 కీళ్ల మార్పిడి

- జిజిహెచ్ వైద్య చరిత్రలో సరికొత్త మైలురాయి

- అరుదైన ఇలిజిరోవ్ శస్త్రచికిత్సలతో చరిత్ర

పెద్దపల్లి బ్యూరో చీఫ్, నవంబర్ 19 (విజన్ ఆంధ్ర): నడవలేని స్థితిలో మంచానికే పరిమితమైన ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతూ.. లక్షల రూపాయల ఖర్చుతో కూడుకున్న కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని సామాన్యుడి చెంతకు చేరుస్తూ సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం వైద్యులు అద్భుతం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి అంటే కేవలం సాధారణ చికిత్సలకే పరిమితం అనే అపోహను చెరిపేస్తూ, గత 15 రోజుల్లోనే ఏకంగా 5 ప్రధాన కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు మరియు అత్యంత క్లిష్టమైన 'ఇలిజరోవ్' సర్జరీని విజయవంతంగా పూర్తి చేసి సరికొత్త వైద్య మైలురాయిని నెలకొల్పారు.

కన్నీళ్లు తుడిచిన 'అభయహస్తం'!

మోకాలు, తుంటి నొప్పులతో నరకయాతన



అనుభవిస్తూ.. ప్రైవేట్ ఆసుపత్రుల బిల్లులు కట్టలేక ఆశలు వదులుకున్న పేద, మధ్యతరగతి రోగులకు రామగుండం జిజిహెచ్ ఆర్థోపెడిక్స్ విభాగం ఒక దేవాలయంగా మారింది.

కీళ్ల మార్పిడిలో రికార్డు

గత రెండు వారాల్లో పూర్తి మోకాలి మార్పిడి, పూర్తి తుంటి మార్పిడి శస్త్రచికిత్సలను వైద్య బృందం అత్యంత చాకచక్యంగా నిర్వహించింది.

అరుదైన ఇలిజరోవ్ విజయం

కాలి ఎముక విరిగి, తిరిగి అతుక్కోని అత్యంత సంక్లిష్టమైన కేసులో అధునాతన 'ఇలిజరోవ్' పద్ధతిలో శస్త్రచికిత్స చేసి ఒక నిరుపేద రోగికి



మళ్లీ సొంత కాళ్లపై నిలబడే భరోసానిచ్చారు.

ఆగని జైత్రయాత్ర

ఇదే ఉత్సాహంతో గురువారం మరో రెండు కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలను కూడా విజయవంతంగా పూర్తి చేసి తమ సేవా నిరతిని చాటుకున్నారు.

తెరవెనుక 'వైద్య సైన్యం'

ఈ అసాధారణ విజయాల వెనుక ఆర్థోపెడిక్స్ విభాగాధిపతి, ప్రొఫెసర్ డాక్టర్ సి. ప్రదీప్ చంద్ర అపార అనుభవం, సమర్థవంతమైన నాయకత్వం ఉన్నాయి. ఆయన మార్గదర్శకత్వంలో వైద్యులు డాక్టర్ యాకూబ్, డాక్టర్ హేమంత్, డాక్టర్ రాజేందర్తో పాటు ఇతర అధ్యాపక సభ్యులు, సీనియర్ రెసిడెంట్లు మరియు పీజీ విద్యార్థులు అహర్నిశలు శ్రమించి ఈ శస్త్రచికిత్సలను విజయవంతం చేశారు.

ప్రోత్సాహమే బలంగా..!

ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హిమబిందు సింగ్ అందించిన నిరంతర పరిపాలనా సహకారం, ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన ఈ ఘనతకు ప్రధాన బలంగా నిలిచాయి. కార్పొరేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోని విధంగా అత్యాధునిక టెర్నియరీ స్థాయి వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందిస్తున్న ఆర్థోపెడిక్స్ బృందాన్ని సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ కృపాబాయి, ఆసుపత్రి యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. "ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంతటి క్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతం కావడం మా ప్రాంత ప్రజల అదృష్టం. మళ్లీ నడవగలనన్న నమ్మకం కలిగించిన డాక్టర్లకు జీవితాంతం రుణపడి ఉంటాం." - శస్త్రచికిత్స చేయించుకున్న రోగుల కుటుంబ సభ్యుల ఆనందభాష్పాలు.

సేవ్ సింగరేణి... సమరానికి సిద్ధమైన ఏఐటీయూసీ!!

- సింగరేణి మనుగడకు 'బకాయిల' గండం

- 60 వేల కోట్ల బకాయిలు, కొత్త గనులతోనే సంస్థకు ఊపిరి

- సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె సైరన్ మోగిస్తాం

- ఏఐటీయూసీ నాయకుల హెచ్చరిక

- ఆర్జీ-1 జీఎం ఆఫీస్ ఎదుట రెండో రోజు హోరెత్తిన రిలే నిరాహార దీక్షలు

పెద్దపల్లి బ్యూరో చీఫ్, నవంబర్ 19 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రగతి రథానికి ఇంధనం నింపే నల్లబంగారు గర్వ నేడు ఆర్థిక సంక్షోభంతో అల్లాడుతోంది. చీకటి గుహల్లో చెమట చిందిస్తూ రాష్ట్రానికి వెలుగులు పంచే సింగరేణి కార్మికుడు నేడు తన హక్కుల కోసం, సంస్థ మనుగడ కోసం కదం తొక్కాడు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన ?60 వేల కోట్ల మొండి బకాయిలు విడుదల చేస్తేనే, కొత్త గనులు వస్తేనే సింగరేణికి భవిష్యత్తు ఉంటుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నేతలు గర్జించారు. గురువారం ఆర్జీ-1 జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి రంగు





శ్రీను దీక్షాపరులకు పూలదండలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యం, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై వారు నిప్పులు చెరిగారు.

యంత్రాలు మొరాయిస్తున్నాయి.. లక్ష్యాలు కరుగుతున్నాయి!

"బకాయిల పేరుతో ప్రభుత్వం సింగరేణి గొంతు నులుముతోంది. నిధుల లేమి కారణంగా ఓపెన్ కాస్ట్, అండర్ గ్రౌండ్ గనుల్లో కనీస సేఫ్టీ మెటీరియల్ కూడా కొనే పరిస్థితి లేదు. కాలం చెల్లిన షవల్స్, డంపర్లు, డోజర్లు తరచూ మరమ్మతులకు గురవుతుండటంతో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం గగనమవుతోంది. ఇది సంస్థ మనుగడకే గొడ్డలిపెట్టు" అని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.

రాజకీయ జోక్యం ఆపాలి.. సమ్మెకు సిద్ధం!

సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యాన్ని తక్షణమే అరికట్టాలని నేతలు డిమాండ్ చేశారు. కార్మికుల ఆకాంక్షలను నెరవేర్చకపోతే మరోసారి సమ్మె సైరన్ మోగించక తప్పదని స్పష్టం చేశారు.

ఏఐటీయూసీ ప్రధాన డిమాండ్లు!

బకాయిల విడుదలలి రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన ?60 వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలి.

మెడికల్ బోర్డులి అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు 100 శాతం ఇన్వాలిడేషన్ అమలు చేయాలి.

ఉద్యోగ భద్రత

వివిధ కారణాలతో డిస్మిస్ అయిన కార్మికులందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలి.

ఒప్పందాల అమలు

ఆర్.ఎల్.సీ. సమక్షంలో గుర్తింపు సంఘంతో చేసుకున్న 24 ఒప్పందాలను వెంటనే అమలు చేయాలి.

కదలివచ్చిన కార్మిక లోకం.. వెల్లువెత్తిన సంఘీభావం!

రెండో రోజు దీక్షలో గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, దొంత సాయన్న, ఎం.చక్రపాణి, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, బలుసు రవి, దాసరి అనిల్, గొడిశల నరేశ్, చెప్యాల భాస్కర్, చంద తిరుపతి, భక్తి శ్రీనివాస్, బి.శ్రీరాములు, ఊరడి అంజన్నలతో పాటు 70 మందికి పైగా కార్మికులు కూర్చున్నారు. వీరికి ఆర్జీ-1 బ్రాంచి సహాయ కార్యదర్శి మాదన మహేష్, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం.ఏ. గౌస్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ పూలదండలు వేసి మద్దతు తెలిపారు. శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన వారిలో ఏఐటీయూసీ, సీపీఐ నేతలు తాళ్ళపెల్లి మల్లయ్య, పడాల కనకరాజు, ఎర్రగొల్ల చేరాలు, బూడిద మల్లేష్, పర్లపెల్లి రామస్వామి, ఈశ్వర్, చాంద్ పాషా తదితరులు ఉన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి..: డీఐజీ నారాయణ నాయక్?



నిజామాబాద్ నవంబర్19:(విజన్ ఆంధ్ర) : నిజామాబాద్? పోలీస్? కమిషనరేట్? పరిధిలో ప్రజలకు పోలీసుశాఖ తరపున మెరుగైన సేవలందించాలని డీఐజీ నారాయణ నాయక్? (బాసర జోన్?--2) అన్నారు. గురువారం నగరంలోని 1వ టౌన్? పోలీస్?స్టేషన్?ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీపీ సాయిచైతన్య ఆయకు స్వాగతం పలికారు. స్టేషన్?లో రికార్డుల పరిశీలన.. ఈ సందర్భంగా స్టేషన్?లోని రికార్డులను నారాయణ నాయక్? క్షుణ్ణంగా పరిశీలించారు. నమోదైన కేసులు వాటి పరిష్కారాలను తెలుసుకున్నారు. సైబర్? క్రైం కేసులపై త్వరితగతిన స్పందించాలని.. స్టేషన్? పరిధిలో సున్నితమైన ప్రాంతాలు ఉన్నందున 24గంటలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్ట, గౌరవం మరింత పెరిగే విధంగా అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. కేసుల దర్యాప్తును నిర్ణీత సమయంలో పూర్తి చేసి, న్యాయస్థానాల్లో త్వరితగతిన ఛార్జిషీట్?లు దాఖలు చేయాలన్నారు. ప్రతి పోలీస్ సిబ్బంది చట్టాలు, నూతన నేర న్యాయ చట్టాలు, పోలీస్ విధివిధానాలు, సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అలాగే స్టేషన్?కు వచ్చే బాధితుల పట్ల ఫ్రెండ్లీ పోలీసింగ్? అమలు చేయాలని సూచించారు. 112పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని..సిబ్బంది క్రమశిక్షణలో ఉండాలని పేర్కొన్నారు.

పింఛన్ల పంపిణీలో అక్రమాలు.. అర్హులకు అన్యాయం!

- అనర్హులకు లంచాలు తీసుకొని పింఛన్లు మంజూరు చేస్తున్నారంటూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపణ



నిర్మల్ జిల్లా ప్రతినిధి , నవంబర్ 19 (విజన్ ఆంధ్ర) : నిర్మల్ జిల్లా వ్యాప్తంగా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీలో తీవ్ర అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అర్హులైన వృద్ధులు, వితంతువులకు పింఛన్లు అందక కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే, మరోవైపు ఆర్థికంగా స్థితిమంతులైన అనర్హులకు అక్రమ మార్గాల్లో పింఛన్లు మంజూరు చేస్తున్నారని విమర్శించారు. జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో నిజమైన లబ్ధిదారులు నెలల తరబడి తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలతో పాటు కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నా పింఛన్లు మంజూరు కావడం లేదన్నారు. క్షేత్రస్థాయిలో కొందరు అధికారులు, మధ్యవర్తులు వేల నుంచి లక్షల రూపాయల వరకు లంచాలు తీసుకుంటూ అనర్హులకు పింఛన్లు మంజూరు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. పింఛన్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత లోపించడమే ఈ అక్రమాలకు కారణమని, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కొత్తగా మంజూరైన, పెండింగ్‌లో ఉన్న పింఛన్ల జాబితాలపై జిల్లా వ్యాప్తంగా సామాజిక తనిఖీ నిర్వహించాలని, అక్రమాలకు పాల్పడిన అధికారులు, మధ్యవర్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి వృద్ధుడికి, వితంతువుకు ఎలాంటి పైరవీలు, లంచాలు లేకుండా పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పేదల సంక్షేమానికి కేటాయించిన నిధులు పక్కదారి పట్టడాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ సహించబోదని హెచ్చరించారు. జిల్లా యంత్రాంగం, ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ స్పష్టం చేశారు.

ఇందిరా కుటుంబ జీవిత బీమాకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 19 (విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరా కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఇందిరా కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, సన్నద్ధతపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్ తో కలిసి సంబంధిత జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీల పరిధిలో ఇందిరా కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి



అర్హులైన లబ్ధిదారుల వివరాలను నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. శిబిరాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, ప్రతి గ్రామం, వార్డులో శిబిరాల నిర్వహణకు సంబంధించి ప్రజలకు ముందస్తుగా సమాచారం అందించాలని సూచించారు.పథకం అమలుకు మొబైల్ యాప్ తో పాటు వెబ్ పోర్టల్ సౌకర్యం కూడా అందుబాటులో ఉన్నందున శిబిరాల్లో అవసరమైన కంప్యూటర్ వ్యవస్థలు, ఇంటర్నెట్ కనెక్టివిటీ, ఇతర సాంకేతిక సదుపాయాలను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని



సూచించారు. శిబిరాలకు వచ్చే లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కూర్చునేందుకు కుర్చీలు, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.ఈ పథకానికి సంబంధించి ఎలాంటి భౌతిక దరఖాస్తు పత్రాలు అవసరం లేదని, లబ్ధిదారుల రేషన్ కార్డు వివరాల ఆధారంగా మొబైల్ యాప్ లేదా వెబ్ పోర్టల్ లో నేరుగా ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసి సమర్పించడం ద్వారా దరఖాస్తు ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. దరఖాస్తు నమోదు సమయంలో బీమా పొందే వ్యక్తి పేరు, నామినీ వివరాలు సహా అన్ని వివరాలను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన అనంతరం సంబంధిత లబ్ధిదారుల అప్లికేషన్ నంబర్, బీమా పొందే వ్యక్తి వివరాలు, ఇతర అవసరమైన సమాచారాన్ని రిజిస్టర్ లో నమోదు చేసి లబ్ధిదారుల సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా శిబిరాలకు సమీపంలోని మీ సేవ కేంద్రాల సేవలను కూడా వినియోగించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, దరఖాస్తుల నమోదులో ఎలాంటి తప్పులు దొర్లకుండా పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, సిపిఓ హరికృష్ణ, డిఆర్డివో ఉమాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్క పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్, నవంబర్ 19 :(విజన్ ఆంధ్ర) రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క శుక్రవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో మంత్రి పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన చేయూత పెన్షన్ల పంపిణీ, లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల అందజేత కార్యక్రమాలలో ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఇంచార్జి మంత్రి పాల్గొననుండగా, కలెక్టర్ ఆడిటోరియంను సందర్శించారు. ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, డీఆర్డీఏ సాయన్న, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



రంగారెడ్డిలోని జిసి (సి ఆర్ పి ఎఫ్) లో సోమవారం నాడు "27వ అఖిల భారత పోలీస్ బ్యాండ్ పోటీల" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ డీజీపీ సి. వి. ఆనంద్ ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ప్రారంభించారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి మిలటరీ బ్యాండ్స్ ఈ పోటీలలో పాల్గొని క్రమశిక్షణతో నిబద్ధతతో సుమధురంగా వాయిద్య పరికరాలతో అద్భుతంగా గానాలను సుమధురంగా వాయించి అందరిని అలరించారు.

ఉక్కు మహిళ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులు

శేరిలింగంపల్లి. నవంబర్ 19:(విజన్ ఆంధ్ర ప్రతినిధి ఎస్ విజయ్ కుమార్ : ఈ సందర్భంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని శిల్పారామం ఎదురుగా ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి స్మారక కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ తో కలిసి మియాపూర్ కాంగ్రెస్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని ఇందిరా గాంధీ కి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ప్రజాసంక్షేమం పట్ల అచంచలమైన నిబద్ధతతో భారత రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహానేత ఇందిరా గాంధీ ని కొనియాడారు. ఆమె ధైర్యసాహసాలు, దూరదృష్టితో కూడిన నాయకత్వం, దేశం పట్ల అంకితభావం, ప్రజాసేవ పట్ల నిబద్ధత నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భారత ప్రధానమంత్రిగా ఆమె అందించిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. 1971లో బంగ్లాదేశ్ విమోచన సమయంలో ఆమె ప్రదర్శించిన దృఢమైన నాయకత్వం, బ్యాంకుల జాతీయీకరణ, వ్యవసాయ రంగ అభివృద్ధికి



ప్రోత్సాహం, పేదల సంక్షేమం కోసం చేపట్టిన పలు కీలక కార్యక్రమాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. దేశ ప్రయోజనాలను అత్యున్నతంగా భావించి, అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ఇందిరా గాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు. 1972లో భారతరత్న పురస్కారం అందుకున్న ఇందిరా గాంధీ భారత రాజకీయ చరిత్రలో తనదైన ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. మహిళా సాధికారత, పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె అందించిన ప్రాధాన్యతను నాయకులు ప్రత్యేకంగా గుర్తుచేశారు. దేశ అత్యున్నత పదవిని అధిరోహించిన తొలి మహిళా ప్రధానమంత్రిగా, ప్రపంచ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఇందిరా గాంధీ జీవితం మహిళలకు, యువతకు నేటికీ గొప్ప స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణలో



పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తోందని నాయకులు తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాసంక్షేమం, సామాజిక న్యాయం, పేదల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, నియోజకవర్గ నాయకులు సయ్యద్ గౌస్, వీరేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, కనకమామిడి నరేందర్ గౌడ్, సేవాదళ్ అధ్యక్షులు నర్సింగ్ రావు, గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్, భాషక యాదగిరి, కావూరి ప్రసాద్, కట్ల శేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శివ కుమార్, రాజేష్, ప్రసాద్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీహరి, శంకర్ గౌడ్, వెంకటేష్, జగన్, బ్రహ్మానంద రెడ్డి, స్వామి, చెన్నై సాగర్, సురేష్ సాగర్, సందీప్ రెడ్డి, గోపాల్ నాయక్, సామ్రాట్, సంతోష్, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్పన ఏకాంత్ గౌడ్, శ్రీజ రెడ్డి,శశిరేఖ, అనిత్ గౌడ్, జయ, శాంత, నాజియా, రిజ్వాన్, రమేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీను నాయక్, సంజయ్, చీఖ× నాయకులు చంద్రమౌళి, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు

పాత ఆస్తుల రికార్డులతో పేదలకు సంక్షేమ పథకాలు దూరం చేయవద్దు!

- 360 డిగ్రీల వెరిఫికేషన్ విధానంపై సమీక్ష జరపాలి...
- ముఖ్యమంత్రికి బాదెపల్లి రాజు గౌడ్ విజ్ఞప్తి...
- గతంలో ఉన్న ఆస్తిని ఇప్పటికీ ఉన్నట్లు భావించడం సరికాదు...
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాతే అర్హత నిర్ణయించాలి...
- తిరస్కరించిన దరఖాస్తులను పునఃపరిశీలించాలి!..



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 19, విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు, వృద్ధాప్య పింఛన్లు, వితంతు పింఛన్లు, దివ్యాంగుల పింఛన్ల తదితర సంక్షేమ పథకాల అమలులో జరుగుతున్న వెరిఫికేషన్ ప్రక్రియపై సమగ్ర సమీక్ష జరపాల్సిన అవసరం ఉందని టీడీపీ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ హోదాహోక్ కమిటీ మెంబర్ బాదెపల్లి రాజు గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆధార్ ఆధారంగా నిర్వహిస్తున్న 360 డిగ్రీల వెరిఫికేషన్‌లో గతంలో వ్యక్తుల పేర్ల మీద ఉన్న వాహనాలు, ఆస్తులకు సంబంధించిన పాత రికార్డులను ప్రస్తుత ఆస్తులుగా పరిగణించడం వల్ల ప్రస్తుతం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలు సైతం సంక్షేమ పథకాలకు దూరమవుతున్నాయనే ఆందోళన వ్యక్తం చేశారు.

గతంలో ఆస్తి ఉంటే ఇప్పుడు కూడా ఉందని ఎలా అంటారు?

ఒక వ్యక్తికి గతంలో ఆస్తి ఉన్నంత మాత్రాన ప్రస్తుతం కూడా ఆ ఆస్తి ఉన్నట్లు భావించడం సరికాదని బాదెపల్లి రాజు గౌడ్ అన్నారు. ఒకప్పుడు ఒక బైక్ ఉండొచ్చు, ఒక చిన్న ఇల్లు ఉండొచ్చు, ఒక భూమి ఉండొచ్చు. కానీ కాలక్రమంలో అమ్మేసి ఉండొచ్చు, అప్పుల కోసం తాకట్టు పెట్టి ఉండొచ్చు, కుటుంబంలో పంచుకుని ఉండొచ్చు. అలాంటి వారిని ఇప్పటికీ ధనవంతులుగా చూపించి పథకాలకు దూరం చేయడం అన్యాయమని ఆయన అన్నారు.

ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు, ఆస్తుల వాస్తవ యాజమాన్యం, కుటుంబ జీవన పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాతే అర్హతపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కంప్యూటర్‌లో కనిపించే పాత రికార్డు మాత్రమే ప్రామాణికం కాదని, గ్రామంలోకి వెళ్లి వాస్తవ పరిస్థితి చూడాలని ఆయన కోరారు.

సీఎం, మంత్రులు సమీక్ష చేయాలి!

ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులు ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు. 360 డిగ్రీల వెరిఫికేషన్ పేరుతో పేదలను ఇబ్బంది పెట్టవద్దని, వెరిఫికేషన్ అంటే అర్హులను గుర్తించడానికే తప్ప అర్హులను తొలగించడానికి కాదని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న వేలాది పేద కుటుంబాలు, పింఛన్ కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఈ వెరిఫికేషన్ వల్ల నష్టపోతున్నారని, వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు.

ప్రభుత్వాలు మారినా బాధ్యత అధికారులదే!

ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు మారినా ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపైనే ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఐఏఎస్ స్థాయి నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ జవాబుదారీతనంతో వ్యవహరించాలని, ప్రజలు తమ సమస్యలను ప్రశ్నించినప్పుడు నిర్లక్ష్య సమాధానాలు ఇవ్వడం సరికాదని అన్నారు. అధికారులు ప్రజలకు సేవ చేయడానికే ఉన్నారని, ప్రజలను భయపెట్టడానికి కాదని ఆయన గుర్తు చేశారు. ఒక అధికారి నిర్లక్ష్యం వల్ల ఒక పేద కుటుంబం ఇల్లు, పింఛన్ కోల్పోతే అది ఆ కుటుంబానికే కాదు, మొత్తం వ్యవస్థకే తలవంపులు అని ఆయన అన్నారు.

ప్రశ్నిస్తే దరఖాస్తుకు ఆటంకం కలిగించవద్దు!

ప్రజలు తమ హక్కుల గురించి ప్రశ్నించినంత మాత్రాన వారి సంక్షేమ పథకాల దరఖాస్తులకు ఆటంకాలు కలగకూడదని, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిశీలించాలని కోరారు. అన్యాయంగా తిరస్కరించబడిన దరఖాస్తులను పునఃపరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బాదెపల్లి రాజు గౌడ్ విజ్ఞప్తి చేశారు.

అర్హులకు అందించడమే నిజమైన ప్రజాపాలన!

ప్రజాపాలన అంటే కేవలం ప్రభుత్వ పథకాలను ప్రకటించడం కాదు.. అర్హులైన ప్రతి పేదవాడికి ఎలాంటి వివక్ష, నిర్లక్ష్యం లేకుండా వాటిని అందించడమే నిజమైన ప్రజాపాలన అని ఆయన పేర్కొన్నారు.

ప్రేమ పేరుతో మోసం.. యువతిపై లైంగిక దాడి

- నిందితుడికి 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష!

- పెళ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు శారీరక సంబంధం...
- పెళ్లికి నిరాకరించడంతో బయటపడిన మోసం...
- మహబూబ్‌నగర్ మహిళా కోర్టు సంచలన తీర్పు...
- పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ జానకి!..



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 19,విజన్ ఆంధ్ర : ప్రేమ పేరుతో యువతిని మోసం చేసి లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష పడింది. మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో గౌరవనీయ న్యాయస్థానం బుధవారం 19 వ తేదీన తీర్పు వెలువరించింది. నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.6,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది.

పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం!

మహబూబ్‌నగర్ పట్టణంలోని ఏనుగొండ మహారాజా కాలనీకి చెందిన మల్లెపోగు యాదగిరి (26), వృత్తిరీత్యా కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తూ, జడ్చర్లలో ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా కూడా పనిచేస్తున్న సమయంలో, తనకు పరిచయమైన యువతిని ప్రేమిస్తున్నానని నమ్మించి మాయమాటలతో ఆమెకు దగ్గరయ్యాడు. సుమారు ఏడాదిన్నర కాలంగా యువతితో పరిచయం పెంచుకొని, పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి, ఆమెను లాంగ్ డ్రైవ్‌లు, సినిమాలకు తీసుకెళ్తూ పలుమార్లు శారీరకంగా కలిశాడు. పెళ్లి మాటతో యువతిని పూర్తిగా నమ్మించాడు. ఆమె తన భవిష్యత్తు అతడితోనే అనుకుని అతడిని నమ్మింది. అయితే యువతి తనను వివాహం చేసుకోవాలని పట్టుబట్టగా, తనకు మరో యువతితో ప్రేమ సంబంధం ఉందని, ఆమెను వివాహం చేసుకోనని చెప్పి నిరాకరించాడు. దీంతో యువతికి తాను మోసపోయానని అర్థమైంది.

బాధిత యువతి ఫిర్యాదుతో కేసు నమోదు!

దీంతో బాధిత యువతి 17.02.2024న మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువతి చెప్పిన వివరాల ఆధారంగా పోలీసులు నిందితుడిపై అత్యాచారం, మోసం సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ కేసులో నిందితుడు మల్లెపోగు యాదగిరిపై అభియోగాలు నమోదు కాగా, మహబూబ్‌నగర్‌లోని గౌరవ నాలుగో అదనపు సెషన్స్ కమ్ మహిళా న్యాయస్థానం గౌరవ న్యాయమూర్తి శ్రీ అఫ్రోజ్ అక్తర్ అలీ నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.6,000 జరిమానా విధించారు.

సమర్థవంతమైన దర్యాప్తుతో శిక్ష!

ఈ కేసులో దర్యాప్తు అధికారిగా వ్యవహరించిన మహబూబ్‌నగర్ రూరల్ సీఐ బి.గాంధీనాయక్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి కె.మేనూ శ్రీ, కోర్టు లైజన్ హెడ్ కానిస్టేబుల్ ఎం.విజయ్ కుమార్, అసిస్టెంట్ లైజన్ రమేష్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ అశోక్ రెడ్డి సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేశారు. ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి, అవసరమైన సాక్ష్యాధారాలను న్యాయస్థానంలో సమర్పించి, నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు లైజన్ సిబ్బంది మరియు సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు.

మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత - ఎస్పీ జానకి!

మహిళలు, యువతుల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి మోసాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రేమ పేరుతో మోసం చేసే వారికి ఈ తీర్పు గుణపాఠంగా ఉంటుందని, బాధితులకు న్యాయం జరిగేలా పోలీసులు పని చేస్తారని ఎస్పీ అన్నారు. యువతులు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు.

!!.'విజన్ ఆంధ్ర' కథనానికి విశేష స్పందన.!!

రంగంలోకి దిగిన ట్రాఫిక్ యంత్రాంగం

- బాలికల ఉన్నత పాఠశాల వద్ద అక్రమ పార్కింగ్, ఆక్రమణల తొలగింపు,
- ట్రాఫిక్ ఏఎస్ఐ నందగోపాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్..
- వాహనదారులకు జరిమానాలు..
- పోలీసుల తక్షణ చర్యలపై విద్యార్థినులు, తల్లిదండ్రుల హర్షం.



మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 19, విజన్ ఆంధ్ర : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వద్ద విద్యార్థినులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలపై గురువారం నాడు 'విజన్ ఆంధ్ర' ప్రచురించిన "బాలికల పాఠశాలకు.. ట్రాఫిక్ అడ్డంకులు "అను ప్రత్యేక కథనానికి విశేష స్పందన లభించింది. కథనంతో కదిలిన ట్రాఫిక్ పోలీస్ యంత్రాంగం తక్షణమే రంగంలోకి దిగి పాఠశాల పరిసరాలను చక్కదిద్దింది.



విజన్ ఆంధ్ర

బాలికల పాఠశాలకు ట్రాఫిక్ అడ్డంకులు.....

అసలేం జరిగింది?

జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ఎదుట వాణిజ్య సముదాయాల ఆక్రమణలు, వాహనదారుల అనధికార పార్కింగ్ వల్ల నిత్యం తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుండేది. బడికి వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు విద్యార్థినులు నరకయాతన అనుభవించేవారు. ఇటీవల ఇదే రద్దీలో ముగ్గురు బాలికలను వాహనదారులు ఢీకొట్టి, వారు తేరుకునేలోపే రద్దీలో కలిసిపోయి పరారయ్యారు. ఈ ఘటనను ఇతివృత్తంగా తీసుకుని, క్షేత్రస్థాయి పరిస్థితులపై ఈ నెల 19న 'విజన్ ఆంధ్ర' ఒక ప్రత్యేక గ్రౌండ్ రిపోర్ట్‌ను ప్రచురించింది. ఈ కథనం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో జిల్లా వ్యాప్తంగా సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

రంగంలోకి దిగిన ట్రాఫిక్ పోలీసులు:

ఈ కథనంపై స్పందించిన ట్రాఫిక్ ఏఎస్ఐ నందగోపాల్ తన బృందంతో కలిసి బుధవారం సాయంత్రం పాఠశాల విడిచిపెట్టే సమయానికి ముందే అక్కడికి చేరుకున్నారు. పాఠశాల గేటు ఎదుట అస్తవ్యస్తంగా ఉన్న తోపుడు బండ్లు, వాణిజ్య సముదాయాల అడ్డంకులను అక్కడి నుండి తొలగించారు. నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా పార్కింగ్ చేసిన వాహనాలకు జరిమానాలు విధించడంతో పాటు వాహనదారులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

ఆశ్చర్యపోయిన విద్యార్థినులు తల్లిదండ్రుల హర్షం:

సాయంత్రం బడిగంట మోగేలోపే ట్రాఫిక్ పోలీసులు రహదారిని పూర్తిగా క్లియర్ చేశారు. బడి ముగిశాక పాఠశాల గేటు నుండి బయటకు వచ్చిన బాలికలు, ఎప్పుడూ రద్దీగా ఉండే రోడ్డు ఒక్కసారిగా ఖాళీగా, ప్రశాంతంగా మారడం చూసి ఆశ్చర్యపోయారు. తమ పిల్లలను ఇంటికి తీసుకెళ్లడానికి వచ్చిన తల్లిదండ్రులు ఈ మార్పును చూసి ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థినుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సమస్యను వెలుగులోకి తెచ్చిన 'విజన్ ఆంధ్ర'కు, తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించిన పోలీస్ శాఖకు తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల.. ఫిబ్రవరి 24 నుంచి ఫస్టియర్ పరీక్షలు

హైదరాబాద్ నవంబర్ 19, విజన్ ఆంధ్ర : తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించిన కీలక ప్రక్రియ ప్రారంభమైంది. రాబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల తాత్కాలిక షెడ్యూల్‌ను తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి (TGBIE) అధికారికంగా ప్రకటించింది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు చెందిన జనరల్, ఒకేషనల్ విభాగాల పరీక్షల తేదీలను బోర్డు కార్యదర్శి కె.ఆర్. అభిలాష్ అభినవ్ వెల్లడించారు.ఈఈ షెడ్యూల్ ప్రకారం థియరీ పరీక్షలు ఫిబ్రవరి 24 నుంచి ప్రారంభమై మార్చి 20 వరకు కొనసాగనున్నాయి. ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. థియరీ కంటే ముందే ప్రాక్టికల్ పరీక్షల ప్రక్రియ పూర్తవుతుంది.

పరీక్షల పూర్తి షెడ్యూల్ జాబితా:

అసెస్‌మెంట్ మరియు ప్రాక్టికల్ పరీక్షల వివరాలు:

20-01-2027 నుంచి 25-01-2027 వరకు:
ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఇంటర్నల్ అసెస్‌మెంట్ పరీక్షలు
27-01-2027 (బుధవారం): ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష
(ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు)
29-01-2027 (శుక్రవారం): ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష
(ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు)
29-01-2027 (శుక్రవారం): ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్స్
30-01-2027 (శనివారం): సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్స్

01-02-2027 నుంచి 10-02-2027 వరకు:

ఇంటర్ సెకండ్ ఇయర్ సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ (ఆదివారాలతో సహా రోజూ రెండు సెషన్లలో - ఉదయం 9.00 నుంచి 12.00 వరకు, మధ్యాహ్నం 2.00 నుంచి 5.00 వరకు)

11-02-2027 నుంచి 18-02-2027 వరకు:

ఇంటర్ ఫస్ట్ ఇయర్ సైన్స్ విద్యార్థులకు నూతన విధానంలో ప్రాక్టికల్స్ (మూడు సెషన్లలో - ఉదయం 9.00 నుంచి 11.00 వరకు, మధ్యాహ్నం 12.00 నుంచి 2.00 వరకు, మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5.30 వరకు)

ఇంటర్ ఫస్ట్ ఇయర్ థియరీ పరీక్షల జాబితా (సమయం: ఉదయం 9.00 నుంచి 12.00 వరకు)

24-02-2027 (బుధవారం): సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1
26-02-2027 (శుక్రవారం): ఇంగ్లీష్ పేపర్-1
02-03-2027 (మంగళవారం): మ్యాథమెటిక్స్ పేపర్-1A / బోటనీ పేపర్-1 / పొలిటికల్ సైన్స్ పేపర్-1 / అకౌంటెన్సీ పేపర్-1 (ACE గ్రూప్)
05-03-2027 (శుక్రవారం): మ్యాథమెటిక్స్ పేపర్-1B / జువాలజీ పేపర్-1 / హిస్టరీ పేపర్-1 / కామర్స్ పేపర్-1 (ACE గ్రూప్)
09-03-2027 (మంగళవారం): ఫిజిక్స్ పేపర్-1 / ఎకనామిక్స్ పేపర్-1
15-03-2027 (సోమవారం): కెమిస్ట్రీ పేపర్-1 / కామర్స్ & అకౌంటెన్సీ పేపర్-1
17-03-2027 (బుధవారం): పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1 / మ్యాథమెటిక్స్ పేపర్-1 (MEC గ్రూప్ కోసం సింగిల్ పేపర్) / మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-1 / జియోగ్రఫీ పేపర్-1
19-03-2027 (శుక్రవారం): బ్రిడ్జ్ కోర్స్ మ్యాథమెటిక్స్ పేపర్-1 (BiPC విద్యార్థుల కోసం)

ఇంటర్ సెకండ్ ఇయర్ థియరీ పరీక్షల జాబితా (సమయం: ఉదయం 9.00 నుంచి 12.00 వరకు)

25-02-2027 (గురువారం): సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2
27-02-2027 (శనివారం): ఇంగ్లీష్ పేపర్-2
03-03-2027 (బుధవారం): మ్యాథమెటిక్స్ పేపర్-2A / బోటనీ పేపర్-2 / పొలిటికల్ సైన్స్ పేపర్-2
08-03-2027 (సోమవారం): మ్యాథమెటిక్స్ పేపర్-2B / జువాలజీ పేపర్-2 / హిస్టరీ పేపర్-2
12-03-2027 (శుక్రవారం): ఫిజిక్స్ పేపర్-2 / ఎకనామిక్స్ పేపర్-2
16-03-2027 (మంగళవారం): కెమిస్ట్రీ పేపర్-2 / కామర్స్ & అకౌంటెన్సీ పేపర్-2
18-03-2027 (గురువారం): పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-2 / మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-2 / జియోగ్రఫీ పేపర్-2
20-03-2027 (శనివారం): బ్రిడ్జ్ కోర్స్ మ్యాథమెటిక్స్ పేపర్-2 (BiPC విద్యార్థుల కోసం)

ఒకేషనల్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ పరీక్షలు పైన పేర్కొన్న తేదీల్లోనే జరుగుతాయని బోర్డు స్పష్టం చేసింది. అయితే, ఒకేషనల్ కోర్సుల థియరీ పరీక్షల సబ్జెక్టుల వారీ కాలపట్టికను త్వరలోనే ప్రత్యేకంగా విడుదల చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రకటించిన షెడ్యూల్ తాత్కాలికమైనదని, పూర్తి వివరాలతో కూడిన సబ్జెక్టుల వారీ సమగ్ర టైమ్‌టేబుల్ బోర్డు అధికారిక పోర్టల్‌లో అందుబాటులో ఉంటుందని బోర్డు కార్యదర్శి తెలిపారు.

కొండగట్టులో అంగరంగ వైభవంగా చందనోత్సవ మహోత్సవాలు

- ఆగమ శాస్త్రబద్ధంగా రాజగోపురంపై పవిత్ర కలశాల ప్రతిష్ఠాపన.. యాగశాలలో విశేష పూజలు
- ఈ నెల 20 నుంచి డిసెంబర్ 29 వరకు పటిష్ట పోలీసు బందోబస్తు: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- క్షేత్రస్థాయిలో భద్రత, ట్రాఫిక్ ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్పీ.. అధికారులకు కీలక ఆదేశాలు



రాజగోపురంపై పవిత్ర కలశాల ప్రతిష్ఠాపన

మల్యాల, నవంబర్ 19 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో చందనోత్సవ మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా గురువారం ఆలయంలో పలు విశేష ఆధ్యాత్మిక, వైదిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరగగా, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసు శాఖ చేపట్టిన భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.





చందనోత్సవ మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయ ప్రధాన రాజగోపురంపై పవిత్ర కలశాలను అత్యంత వైభవంగా ఏర్పాటు చేశారు. ఆలయ ఆగమ శాస్త్ర సంప్రదాయాలకు అనుగుణంగా వేద మంత్రోచ్ఛారణల మధ్య చేపట్టిన ఈ కార్యక్రమం ఉత్సవాలకు మరింత శోభను చేకూర్చింది. పవిత్ర కలశాల ప్రతిష్ఠాపనతో కొండగట్టు ఆలయ రాజగోపురం నూతన శోభను సంతరించుకుని భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

యాగశాలలో శాస్త్రోక్తంగా వైదిక పూజలు

మహోత్సవాల్లో భాగంగా దేవస్థానంలోని యాగశాలలో వేద పండితులు, అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక వైదిక పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాగశాలలో విశేష పూజలు, హోమాది క్రతువులతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సంప్రదాయబద్ధంగా, కనులపండువగా చందనోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

డిసెంబర్ 29 వరకు పటిష్ట పోలీసు బందోబస్తు

మరోవైపు, చందనోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్న నేపథ్యంలో, ఈ నెల 20వ తేదీ నుంచి డిసెంబర్ 29వ తేదీ వరకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి అంజనారెడ్డి, పోలీస్ మరియు ఇతర శాఖల అధికారులతో కలిసి ఆలయ పరిసరాలను సందర్శించిన ఎస్పీ.. భద్రతా చర్యలు, క్యూలైన్లు, వాహనాల పార్కింగ్ స్థలాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.

భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై ఎస్పీ కీలక ఆదేశాలు

భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో స్వామివారిని దర్శించుకుని సురక్షితంగా తిరిగి వెళ్లేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు కీలక దిశానిర్దేశాలు చేశారు:

భక్తుల భద్రతకు ప్రాధాన్యత: ఆలయ పరిసరాల్లో నిరంతర నిఘా ఉంచాలని, రద్దీ ప్రాంతాల్లో అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, భక్తులు సైతం తమ విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి: వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రధాన రహదారులు, ఆలయ మార్గాల్లో ప్రత్యేక సిబ్బందిని నియమించాలని, వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సమన్వయంతో విధులు: బందోబస్తులో పాల్గొనే ప్రతి అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలని, ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే తక్షణమే స్పందించేలా సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, మల్యాల సీఐ రాజ్ కుమార్, ఎస్సైలు సందీప్, నరేష్, ఆలయ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.